ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక



ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/



www.aksharamtelugudaily.com

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

గురువారం 5 సెప్టెంబర్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 169 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## కాంగ్రెస్‌లోకి రెజ్లర్లు వినేశ్ ఫోగట్, బజరంగ్ పునియా

రాహుల్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక



# కేసీఆర్ మాదిరిగా ఫామ్‌హౌజ్‌లో కూర్చోలేదు

వరదల్లో ప్రజలను ఆదుకునేందుకు వెళ్లాం

బిఆర్ఎస్ విమర్శలపై మంత్రి పొంగులేటి ఎద్దేవా

మృతి చెందిన తండ్రీ కూతుళ్లకు నివాళి..చెక్ అందచేత





**ఖమ్మం,సెప్టెంబర్4(అక్షరం న్యూస్):**

కెసిఆర్ మాదిరిగా విదేశీ కుట్ర అంటూ ఫాంహౌస్‌లో కూర్చోలేదని, చినుకు పడిన క్షణం నుంచి ప్రజల్లోనే ఉన్నామని, మా ముందస్తు చర్యల వల్ల వీలైనంత ప్రాణ నష్టం తగ్గించ గలిగామని, గత ప్రభుత్వం పదేళ్లలో డిజాస్టర్ మేనేజ్‌మెంట్ పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. బిఆర్ఎస్ నాయకులు విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని, ప్రజల రక్షణెలి తమకు ముఖ్యమన్నారు. వరదలపై ఖమ్మం జిల్లాలో బిఆర్ఎస్ నేత మాజీ మంత్రి హరీష్ రావు చేసిన వ్యాఖ్యలను

# మేడారం అడవుల్లో సుడిగాలి బీభత్సం..

## ఒకే ఏరియాలో 50వేలకు పైగా చెట్లు నేలమట్టం

మేడారం అడవుల్లో సుడిగాలి బీభత్సం సృష్టించింది. ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం అడవుల్లో భారీ వృక్షాలు నేలమట్టమయ్యాయి. 200 హెక్టార్లలో విస్తరించి ఉన్న ఈ అడవుల్లో పెద్ద ఎత్తున గాలిదుమారం, సుడిగాలులు బీభత్సం సృష్టించడంతో మహావృక్షాలు కిందకూలాయి. ఒకే చోట మూడు కిలోమీటర్ల విస్తీర్ణంలో 50 వేలకు పైగా చెట్లు నేలమట్టమయ్యాయి ఈ నెల 1వ తేదీన పరిశీలనకు వెళ్లిన అధికారులు సుడిగాలి బీభత్సానికి చెట్లు కూలడం చూసి స్థానికులు ఉలిక్కిపడ్డారు. టోర్నడోల కారణంగానే ఈ చెట్లు కూలి ఉంటాయని అధికారులు అంచనా వేస్తున్నారు. భారీ వృక్షాలు కూడా నేలకు ఒరగడాన్ని బట్టి కనీసం గంటలకు 120 కిలోమీటర్ల వేగంతో గాలులు వచ్చి ఉంటాయని తెలిపారు. అయితే 50 వేలకు పైగా చెట్లు కూలిపోవడంపై సమగ్ర విచారణ జరుపుతున్నామని అటవీ శాఖ అధికారులు వెల్లడించారు.




# హైడ్రా పేరుతో బెదిరింపులపై కఠిన చర్యలు

వసూళ్లకు పాల్పడితే నేరుగా జైలుకే పంపిస్తాం

హైడ్రా కమిషనర్ రంగనాథ్ తీవ్రంగా హెచ్చరిక

అమీన్‌పూర్‌లో బెదిరింపులకు పాల్పడ్డ వ్యక్తి అరెస్ట్

**హైదరాబాద్,సెప్టెంబర్4(అక్షరం న్యూస్):**

హైడ్రా పేరుతో బెదిరింపులు, వసూళ్లకు పాల్పడితే జైలుకు పంపిస్తామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరించారు. సామాజిక కార్యకర్తల ముసుగులో బిల్డర్లను బెదిరిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. హైడ్రాలో ఉన్నతాధికారులతో పరిచయాలు ఉన్నట్లు బెదిరిస్తున్నారని చెప్పారు. తమ విభాగాన్ని నీరుగార్చే ప్రయత్నాలు, తప్పుదోవ పట్టించేలా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. హైడ్రా పేరుతో డబ్బు కావాలని ఒత్తిడి చేస్తే స్థానిక పోలీస్‌స్టేషన్, ఏసీబీకి ఫిర్యాదు చేయాలని రంగనాథ్ సూచించారు. సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్‌లో డబ్బు వసూళ్లకు పాల్పడిన విప్లవ్‌ను



## సాధారణ స్థితికి వరద ప్రభావిత ప్రాంతాలు

ముమ్మరంగా సహాయక చర్యల కొనసాగింపు

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడి



అమెరికా రోడ్డు ప్రమాదంలో

## నలుగురు మృతి

మృతుల్లో ముగ్గురు తెలంగాణ వారు



భద్రాచలం వద్ద గోదావరి

## ఉగ్రరూపం..

మొదటి ప్రమాద హెచ్చరిక జారీ



# నిమిషం కూడా కరెంట్ పోవద్దు!

- -రాష్ట్రం బిజినెస్ హబ్ కాబోతోంది
- -భవిష్యత్ అవసరాలకనుగుణంగా
- -విద్యుత్తు అందుబాటులో ఉండాలి
- -ఖాళీ భూముల్లో సోలార్ ప్లాంట్లు
- -రైతులకు ఫ్రీగా సౌర పంపులివ్వాలి
- -విద్యుత్తుపై సమీక్షలో ముఖ్యమంత్రి

**హైదరాబాద్, సెప్టెంబరు 4 (అక్షరం న్యూస్):**


రాష్ట్రంలో ఒక్క నిమిషం కూడా కరెంటు పోకుండా చూడాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. విద్యుత్తు సరఫరాలో అంతరాయాలు ఉండకూడదన్నారు. తెలంగాణ ఒక బిజినెస్ హబ్‌గా మారనుందని.. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా విద్యుత్తు అందుబాటులో ఉండేలా చూడాలని స్పష్టం చేశారు. ఇందుకోసం ఐటీ, పరిశ్రమల శాఖలతో సమన్వయం చేసుకొని, కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని నిర్దేశించారు. బుధవారం ఆయన తన నివాసంలో విద్యుత్తు శాఖపై సమీక్ష నిర్వహించారు.



వరదబాధితులకు సాయంగా

# టాలీవుడ్

ఇరు రాష్ట్రాలకు కోటి సాయం ప్రకటించిన మెగాస్టార్



# సాధారణ స్థితికి వరద ప్రభావిత ప్రాంతాలు

**ఖమ్మం,సెప్టెంబర్4(అక్షరం న్యూస్):**
ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మున్నేరు విలయం నుంచి బాధితులు తేరుకుంటున్నారని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రహదారులపై బురదను శుభ్రం చేసే కార్యక్రమం చురుగ్గా సాగుతుందన్నారు. బుధవారం ఖమ్మంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఇప్పటికే విద్యుత్ పునరుద్ధరణ జరిగిందని చెప్పారు. కేవలం మూడు రోజుల్లోనే వరద ప్రభావిత ప్రాంతాల్లో పరిస్థితులు సాధారణ స్థితికి తీసుకు వచ్చినట్లు ఆయన వివరించారు. వరద బాధితులకు ఆహారం, నిత్యవసర సరుకులను చేతన ఫౌండేషన్‌తోపాటు పలు స్వచ్ఛంద సంస్థలు పంపిణి చేశాయని పేర్కొన్నారు. పొరుగునున్న వరంగల్, నల్గొండ జిల్లాల నుంచి పారిశుద్ధ్య సిబ్బందిని రప్పించామన్నారు. ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా మున్నేరు గండం గడిచిందన్నారు. ఇక గురువారం నుంచి వరద ప్రభావిత ప్రాంతాల్లో ఇంటింటి సర్వే నిర్వహిస్తామన్నారు. ద్వారా నష్టం వివరాలను సేకరిస్తామని తెలిపారు. అలాగే వరద బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీ కొనసాగుతుందని చెప్పారు. వరద నీటి ముంపు ప్రాంతాల్లో వంట చేసుకునే అవకాశం లేని వారికి టిఫిన్‌తోపాటు భోజనాలు సైతం అందిస్తున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వివరించారు.మరోవైపు అంటు రోగాలు ప్రబలకుండా శానిటేషన్‌తోపాటు హెల్త్ క్యాంపులు సైతం నిర్వహిస్తున్నామని తెలిపారు. వరద బాధితులకు రగ్గులు, దుప్పట్లతోపాటు ఆయిల్ ప్యాకెట్లు సైతం పంపిణి చేస్తున్నామన్నారు. భద్రాచలం వద్ద గోదావరి వరదలపై ఇప్పటికే అధికారులను అప్రమత్తం చేశామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

## హైడ్రా పేరుతో బెదిరింపులపై
# కఠిన చర్యలు

పోలీసులు అరెస్ట్ చేసినట్లు చెప్పారు. సోషల్ వర్కర్ ముసుగులో హైడ్రా పేరు చెప్పి రూ. 20 లక్షలు ఇవ్వాలని బిల్డర్లను డిమాండ్ చేసిన వ్యక్తిపై అమీన్‌పూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలో సాయివిల్లాస్ రోడ్డులో ఎంసీఆర్ఓ ప్రాజెక్ట్ పేరుతో జూబ్లీహిల్స్ కు చెందిన బిల్డర్లు వాడల రాజేంద్రనాథ్, మంజునాథ్‌రెడ్డి అపార్ట్‌మెంట్ నిర్మిస్తున్నారు. అన్ని రకాల అనుమతులు ఉన్నప్పటికీ, అపార్ట్‌మెంట్ పెద్దచెరువు నాలా బఫర్‌జోన్ పరిధిలోకి వస్తుందని, అదే కాలనీలో అద్దెకు ఉండే ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ బండ్ల విప్లవ్‌సిన్హా కొంతకాలంగా వేధింపులకు గురిచేస్తున్నాడు. ప్లాట్లు చూసేందుకు వచ్చే కస్టమర్లకు తప్పుడు సమాచారం ఇస్తున్నాడు. సామాజిక కార్యకర్తగా చెప్పుకునే ఆయన పలు ప్రభుత్వ శాఖలకు పదేపదే ఫిర్యాదులు చేస్తున్నాడు. ఇటీవల ప్రభుత్వం ఏర్పాటు చేసిన హైడ్రాను అడ్డం పెట్టుకుని పెద్ద ఎత్తున ఫిర్యాదులు చేయడం ప్రారంభించాడు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ పలుమార్లు అమీన్‌పూర్‌లో పర్యటించిన సందర్భంలో ఠంచన్‌గా ప్రత్యక్షమై ఆయనతో ఫొటోలు తీయించుకున్నాడు. గత నెలలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ వచ్చిన మరుసటి రోజు బిల్డర్లు రాజేంద్రనాథ్‌రెడ్డి, మంజునాథ్‌రెడ్డి లను అశోక్‌నగర్ పిస్తాహౌజ్ వద్దకు పిలిపించి, తనకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ చాలా దగ్గర అని ఫొటోలు చూపించి బెదిరించాడు. అపార్ట్‌మెంట్ కూల్చకుండా ఉండాలంటే తనకు రూ.20 లక్షలు ముట్టచెప్పాలని లేదంటే, పత్రికల్లో వార్తలు రాయించి కూల్చివేయిస్తానన్నాడు. మరోమారు గచ్చిబౌలి ఆఫ్రికన్ కాఫీ హౌజ్ వద్దకు పిలిపించి తక్షణం ఎంతోకొంత డబ్బు ఇవ్వాలని, లేదంటే కూల్చడం ఖాయమని తీవ్రంగా బెదిరించాడు. హైడ్రా కమిషనర్‌తో పాటు గతంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దామోదర రాజనర్సింహతో దిగిన ఫొటోలను చూపించి బ్లాక్‌మెయిల్ చేయడంతో బిల్డర్లు కంగుతిన్నారు. ఇతడి వేధింపులు భరించలేక బాధితులు అమీన్‌పూర్ పోలీసస్టేషన్‌లో మంగళవారం ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని అమీన్‌పూర్ ఎస్ఐ టి.విజయరావు తెలిపారు.

## అమెరికా రోడ్డు ప్రమాదంలో
# నలుగురు మృతి

వాషింగ్టన్: అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు భారతీయులు మరణించారు. మృతుల్లో ముగ్గురు తెలంగాణకు చెందిన వారు. టెక్సాస్‌లోని అన్నాలో ఈ సంఘటన జరిగింది. బెంటన్‌విల్లేకు వెళ్లేందుకు శుక్రవారం కార్‌పూలింగ్ యాప్ ద్వారా రైడ్ బుక్ చేసుకున్న నలుగురు భారతీయులు ఒకే క్యాబ్‌లో ప్రయాణించారు. ఒక లారీ వేగాన్ని కంట్రోల్ చేసుకోలేక ముందున్న వారి ఎస్‌యూవీని ఢీకొట్టింది. ముందున్న వాహనాలను ఆ కారు ఢీకొనడంతో మంటలు చెలరేగాయి. నలుగురు భారతీయులు ఆ కారులో చిక్కుకుని కాలి మరణించారు. మృతదేహాలను గుర్తించలేనంతగా కాలిపోయారు. డీఎన్ఏ పరీక్ష ద్వారా మృతదేహాలను గుర్తించేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. కాగా, కార్‌పూలింగ్ యాప్ సమాచారం ద్వారా ప్రమాదంలో చనిపోయినవారిని అమెరికా పోలీసులు గుర్తించారు. మృతులను హైదరాబాద్‌కు చెందిన ఆర్యన్ రఘునాథ్ ఓరంపాటి, అతడి స్నేహితుడు ఫరూక్ షేక్, తెలంగాణకు చెందిన లోకేష్ పాలచర్ల, తమిళనాడుకు చెందిన దర్శిని వాసుదేవన్‌గా గుర్తించారు.

బెంటన్‌విల్లేలో నివసిస్తున్న ఆర్యన్, స్నేహితుడు ఫరూక్ షేక్‌తో కలిసి డల్లాస్‌లోని బంధువు ఇంటికి వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదంలో వారిద్దరూ మరణించాడు. ఆర్యన్ తండ్రి సుభాష్ చంద్రారెడ్డికి హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో మ్యాక్స్ అగ్రి జెనెటిక్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థ ఉంది. రాయచోటికి చెందిన ఈ కుటుంబం హైదరాబాద్‌లోని నిజాంపేటలో స్థిరపడింది.

మరోవైపు భార్యను కలిసేందుకు బెంటన్‌విల్లేకు వెళ్తున్న లోకేష్ ఈ ప్రమాదంలో చనిపోయాడు. అలాగే ఆర్లింగ్టన్‌లోని టెక్సాస్ విశ్వవిద్యాలయంలో మాస్టర్స్ గ్రాడ్యుయేట్ అయిన తమిళనాడుకు చెందిన దర్శిని తన బంధువును కలిసేందుకు బెంటన్‌విల్లేకు వెళ్తూ ఈ ప్రమాదంలో మరణించింది. వీరి మరణ వార్త తెలియడంతో ఆయా కుటుంబాల్లో విషాదం నెలకొన్నది. తమ వారి మృతదేహాలను భారత్‌కు రప్పించేందుకు చొరవ చూపాలని బాధిత కుటుంబాలు కేంద్ర ప్రభుత్వాన్ని కోరాయి.

## వరదబాధితులకు సాయంగా
# టాలీవుడ్

**హైదరాబాద్,సెప్టెంబర్4(అక్షరం న్యూస్):**
దేశంలో ఎప్పుడు, ఎలాంటి కష్టం వచ్చినా టాలీవుడ్ పరిశ్రమ కూడా తనవంతుగా సాయం అందిస్తోంది. గత నెలలో కేరళ వాయనాడ్ వరదల నేపథ్యంలో మొదటగా స్పందించి సాయం అందించింది టాలీవుడ్ మాత్రమే. ఇప్పుడు మన రెండు ఉభయ తెలుగు రాష్ట్రాలు వరదల వల్ల తీవ్రంగా నష్టపోయిన నేపథ్యంలో బాధితులను ఆదుకునేందుకు టాలీవుడ్ సెలబ్రిటీలు చాలామంది ముందుకొచ్చి విరాళాలు ప్రకటిస్తున్నారు. ఇప్పటికే జూనియర్ ఎన్టీఆర్, సూపర్ స్టార్ మహేష్ బాబు, పవన్ కల్యాణ్, బాలకృష్ణ, విశ్వక్ సేన్, సిద్దు జొన్నలగడ్డ, కథానాయిక అనన్య నాగళ్ల, యాంకర్ స్రవంతి, దర్శకుడు త్రివిక్రమ్, నిర్మాతలు రాధాకృష్ణ, వంశీ, ఆయ్ మూవీ టీం తమవంతు సాయంగా ప్రకటించగా తాజాగా మెగాస్టార్ చిరంజీవి రూ. 50 లక్షల చొప్పున రెండు తెలుగు రాష్ట్రాలకు రూ. కోటి విరాళం ప్రకటించారు. గత నెలలో వయనాడ్ వరదల నేపథ్యంలోనూ చిరంజీవి ఆ రాష్ట్ర సీఎం సహాయ నిధికి రూ. కోటి ఇవ్వడం విశేషం. ఈ సందర్భంగా చిరంజీవి తన సోషల్ మీడియా ద్వారా స్పందిస్తూ.. వరద ప్రభావం వల్ల ప్రజలకు కలిగిన, కలుగుతున్న కష్టాలు నన్ను కలిచివేస్తున్నాయి. పదుల సంఖ్యలో అమాయక ప్రాణాలు కోల్పోవడం ఎంతో విషాదకరం. తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల నిర్దేశకరలో రెండు ప్రభుత్వాలు శాయాశక్తులా పరిస్థితిని మెరుగు పరచడానికి కృషి చేస్తున్నాయి. మనందరం ఏదో విధంగా సహాయక చర్యల్లో పాలుపంచుకోవాల్సిన అవసరం ఉంది. ఈ ప్రక్రియలో భాగంగా రెండు రాష్ట్రాల్లో ప్రజల ఉపశమనానికి తోడ్పాటుగా నా వంతు కోటి రూపాయలు సీఎంల రిలీఫ్ ఫండ్‌కు చెరో 50 లక్షలు విరాళంగా ప్రకటిస్తున్నాను. ఈ విపత్కర పరిస్థితులు తొందరగా తొలగిపోవాలని, ప్రజలంతా సురక్షితంగా ఉండాలని భగవంతుని ప్రార్థిస్తున్నానని అంటూ తన సానుభూతిని తెలియజేశారు.

# నిమిషం కూడా కరెంట్ పోవద్దు!

ఈ సమీక్షలో ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, ఇంధన శాఖ కార్యదర్శి రోనాల్డ్‌రాస్, డిస్కంల సీఎండీలు ముషారఫ్ అలీ ఫారూఖీ, కర్నాటి వరుణ్‌రెడ్డి, సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్, ట్రాన్స్‌కో జేఎండీ సి.శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో సౌర విద్యుత్తు వినియోగం పెరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. డిమాండ్‌కు అనుగుణంగా విద్యుదుత్పత్తి చేయడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వివిధ శాఖల పరిధిలో వినియోగంలో లేని భూముల్లో సోలార్ ప్లాంట్‌లు ఏర్పాటు చేయాలన్నారు. అటవీ భూముల్లో కూడా సోలార్ యూనిట్లు పెట్టాలని సూచించారు.

రైతులకు ఉచితంగా పంపులు

సౌర విద్యుత్తు వినియోగాన్ని గణనీయంగా పెంచాలని సీఎం రేవంత్ చెప్పారు. అందుకోసం రైతులకు సోలార్ పంపు సెట్లను ఉచితంగా అందించాలన్నారు. నాగర్‌కర్నూలుజిల్లా వంగూరు మండలం కొండారెడ్డిపల్లెను పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి, ఈ పథకాన్ని అమలు చేయాలని తెలిపారు. ఉచిత పంపు సెట్ల కార్యక్రమం అమలు కోసం 'పీఎం కుసుమ్' పథకాన్ని వినియోగించుకోవాలన్నారు. రైతులు కూడా తమ భూముల్లో సోలార్ యూనిట్లు ఏర్పాటు చేసుకొనేలా ప్రోత్సహించాలని సూచించారు. అక్కడ ఉత్పత్తయిన విద్యుత్తును పంపుసెట్లకు వాడుకున్న తర్వాత మిగిలిన దాన్ని డిస్కమ్‌లు కొనుగోలు చేసి, రైతులకు అదనంగా ఆదాయం వచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారు. వంటగ్యాస్ బదులుగా సౌర విద్యుత్తును వాడుకునేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. వీటిపై మహిళా సంఘాలకు శిక్షణ అందించి, వారు సౌర విద్యుత్తు వ్యాపారంలోకి అడుగుపెట్టేలా చూడాలని సూచించారు.

40 వేల మెగావాట్ల సామర్థ్యం సాధించాలి

రాష్ట్రంలో విద్యుత్తు స్థాపిత సామర్థ్యం 40 వేల మెగావాట్లకు చేరుకునేలా చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్ ఆదేశించారు. సబ్‌స్టేషన్లు, ట్రాన్స్‌ఫార్మర్లపై అధిక లోడ్‌ను తగ్గించుకోవడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. వినియోగదారులకు 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేయాలని స్పష్టం చేశారు.

# వరదల నుంచి కొంత ఉపశమనం

## పొంచివున్న మరో అల్పపీడనం
## తెలంగాణలో పలుచోట్ల వర్షాలు కురిసే అవకాశం

హైదరాబాద్,సెప్టెంబర్4: ప్రస్తుతానికి తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు తెరిపినిచ్చాయి. దీంతో కాస్త ఉపశమనం కలిగినా.. మళ్లీ మరో అల్పపీడన గండం పొంచి ఉందని వాతావరణ శాఖ అప్రమత్తం చేసింది. మరి రెండు తెలుగు రాష్ట్రాల్లో పలు జిల్లాలకు హెచ్చరికలు పంపింది. గురువారం బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. దీని ప్రభావం వల్ల ఏపీలో బుధవారం తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముంది. మధ్యాహ్నం 3 గంటల తర్వాత కోస్తాంధ్ర, ఉత్తరాంధ్రలో ఓ గంటపాటూ భారీ వర్షాలు కురుస్తాయి. ఆ తర్వాత కూడా మోస్తరుగా కురుస్తాయి. ఇవాళ రాయలసీమలో మాత్రం వర్షాలు లేవు. అరేబియా సముద్రంలో గాలి వేగం గంటకు 30 కిలోమీటర్లుగా ఉంది. అయితే ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం గంటకు 15 నుంచి 25 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తున్నాయి.
భారీ వర్షాలతో అల్లాడుతున్న రాష్ట్ర ప్రజలకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం మరో హెచ్చరిక జారీ చేసింది. రాష్ట్రంలో బుధవారం పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో అక్కడక్కడ ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. గురు, శుక్రవారాల్లో రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కొన్నిచోట్ల కురుస్తాయని తెలిపింది. మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా పది మండలాల్లో 6–10 సెంటీమీటర్ల మధ్య, 103 మండలాల్లో 1.5?6 సెంటీమీటర్ల మధ్య వర్షపాతం నమోదైనట్లు వాతావరణ శాఖ పేర్కొంది. సెప్టెంబరు 3 నాటికి 148 మండలాల్లో అత్యధిక వర్షపాతం, 293 మండలాల్లో
అధిక వర్షపాతం రికార్డు అయినట్లు వెల్లడించింది. 170 మండలాల్లో సాధారణ వర్షపాతం నమోదు కాగా, ఒక్క మండలంలో ఇప్పటికి లోటు వర్షపాతం నమోదైనట్లు తెలిపింది. మెదక్ జిల్లా శంకరంపేటలో అత్యధికంగా 8.8 సెంటీమీటర్ల వర్షపాతం, అదే జిల్లా కుల్చారంలో 8.7, సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్‌లో 8.6, మెదక్ జిల్లా టేక్మాల్‌లో 8.1, పాపన్నపేటలో 8 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు అయినట్లు పేర్కొంది. మరోవైపు సెప్టెంబరు నెలవారీ వర్షపాత అంచనాను భారత వాతావరణ శాఖ విడుదల చేసింది. నెలలో రాష్ట్రంలోని పశ్చిమ, తూర్పు తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో సాధారణం కంటే తక్కువగా, మిగతా జిల్లాల్లో సాధారణం, అంతకంటే ఎక్కువగా వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది. ఇవాళ ఉదయం నుంచే హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. పలు చోట్ల తేలికపాటి జల్లులు కురుస్తుండగా.. మరికొన్ని చోట్ల ఓ మోస్తరు వర్షం పడుతోంది. ఆఫీసు వేళలు కావడంతో ప్రయాణికులు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. తెలంగాణ అంతటా వర్షాలు తేలికపాటి నుంచి మోస్తరుగా కురుస్తాయి. ఉత్తర తెలంగాణలో కొన్ని చోట్ల మాత్రం భారీగా వర్షాలు కురిసే అవకాశముంది. ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, నల్గొండ, సిద్దిపేట, హనుమకొండ, యాదాద్రి జిల్లాలకు భారీ వర్ష సూచన చేసిన అధికారులు.. పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. ఆర్రెడీ మంగళవారం రాత్రి నుంచి తెలంగాణలో వాన పడుతోంది. ఇక హైదరాబాద్‌లోనూ ఇవాళ మోస్తరు వర్షాలు పడతాయని వాతావరణ కేంద్రం చెప్పింది.



# కేసీఆర్ మాదిరిగా ఫామ్‌హౌజ్‌లో కూర్చోలేదు

బుధవారం మంత్రి పొంగులేటి తప్పుబట్టారు. దీనికి సంబంధించి మంత్రి పొంగులేటి ఓ ప్రకటన విడుదల చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వచ్చిన భారీ వర్షాలు, వరదలు నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి వారి వైఫల్యాలను కప్పి పుచ్చుకోవడానికి క్లౌడ్–బరస్ట్, విదేశీ కుట్ర అంటూ మతిలేని ప్రకటనలు చేసిన బిఆర్ఎస్ నాయకులకు ఇప్పుడు తమ ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక అర్హత ఎక్కడిదని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి ఆ ప్రకటనలో ప్రశ్నించారు. విదేశీ కుట్ర అని ఫాంహౌస్ దాటని బిఆర్ఎస్ పార్టీ పెద్దలు ఈరోజు వరదల గురించి మాట్లాడడం సిగ్గుచేటన్నారు. ఆనాడు ప్రకృతిపరంగా కురిసిన వర్షాలను కూడా కుట్రకోణంలో చూసిన ఆ పెద్దమనిషి, ఆయన అల్లుడు హరీష్ రావు కూడా ఇప్పుడు వచ్చిన వర్షాలను కుట్ర కోణంలోనే చూస్తున్నారా అని మంత్రి వ్యాఖ్యానించారు.ఇదిలావుంటే నేలకొండపల్లి ప్రాంతంలో మంత్రి పర్యటించి పునరావాస చర్యలను పరిశీలించారు. అలాగే వరదల్లో కొట్టుకు పోయిన తండ్రీకూతుళ్ల ఇంటికి వెళ్లి నివాళి అర్పించారు. ఆ కుటుంబానికి 5 లక్షల చెక్కును అందచేశారు.

## భద్రాచలం వద్ద గోదావరి
# ఉగ్రరూపం..

భద్రాచలం : ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో' భద్రాచలంలో గోదావరికి వరద పోటెత్తుతున్నది. గంట గంటకు వరధ ఉధృతి పెరుగుతున్నది. నీటి మట్టం 43.1 అడుగులు చేరడంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ఈ క్రమలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచించారు. వాగులు, చెరువులు వద్దకు ఎవరు సందర్శకులు వెళ్ల కూడదని, మత్స్యకారులు గోదావరి వద్దకు వెళ్లవద్దని అధికారులు హెచ్చరించారు.భారీ వర్షాలు కురుస్తున్నందున గోదావరి నీటిమట్టం పెరిగే అవకాశం ఉన్నది. కాగా, 48 అడుగులకు చేరితే రెండో ప్రమాద హెచ్చరిక, 53 అడుగులకు నీటి మట్టం చేరితే మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేస్తారు. ప్రస్తు తం వర్షాలు మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్‌తో పాటు గోదావరి పరీవాహక ప్రాంతంలో వర్షాలు దంచికొడుతున్నాయి. దాంతో వరద పెరిగే అవకాశం కనిపిస్తున్నది.

# కాంగ్రెస్‌లోకి రెజ్లర్లు వినేశ్ ఫోగట్, బజరంగ్ పునియా

## హర్యానా ఎన్నికల్లో పోటీకి రాహుల్ ఆఫర్

న్యూఢిల్లీ,సెప్టెంబర్4: రెజ్లర్లు వినేష్ ఫోగట్, బజరంగ్ పునియా కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాబోయే హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయనున్నారు. బుధవారం మధ్యా హ్నం ఢిల్లీలో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీని కలిశారు. హర్యానా ఎన్నికల సమయంలో వినేష్, పునియా కాంగ్రెస్‌లో చేరడం కీలక పరిణామం అని రాహుల్ గాంధీ అన్నారు . అక్టోబర్‌లో హర్యానా అసెంబ్లీ ఎన్నికల జరుగనున్న క్రమంలో కాంగ్రెస్ బుధవారం కాంగ్రెస్ ఎన్నికల సంఘం సమావేశమయ్యింది. ఈ సమావేవంలో వినేష్ ఫోగట్‌ను కాంగ్రెస్ తరపున హర్యానాలోని మూడు అసెంబ్లీ స్థానాల్లో దేనికైనా పోటీ చేయడానికి కాంగ్రెస్ ఆఫర్ చేరసింది. చర్కీదాద్రి, బద్దా, జులనా నియోజ కవర్గాల నుంచి దేనికైనా పోటీ చేసేందుకు వినేష్ ఫోగట్ కు ఆఫర్ ఇచ్చారు. చర్కీ దాద్రీ వినేష్ ఫోగట్ సొంత జిల్లా.., ఆమె సొంత గ్రామం బలాలీ.. బద్దాడా అసెంబ్లీ నియోజకవర్గంలో ఉంది. ఇక ఆమె అత్తమామల ఇల్లు జులనాలో ఉంది.. దీంతో కాంగ్రెస్ ఈ మూడు నియోజకవర్గాలనుంచి వినేష్ ఫోగట్ కు పోటీ చేయాలని కోరారు. మరోవైపు బజరంగ్ పునియా కూడా కాంగ్రెస్ ఆఫర్ ఇచ్చింది. బహదూర్ ఘర్ లేదా భివానీ నుంచి రాబోయే హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయాలని కాంగ్రెస్ ఆఫర్ ఇచ్చినట్లు తెలుస్తోంది.ఈ రెండు స్థానాలు జాట్ ల ప్రాబల్యం ప్రాంతాలు. అయితే బద్లీ , ఝజ్జర్ లోని సోనిపట్ నుంచి ఎన్నికల్లో పోటీ చేస్తానని బజరంగ్ పునియా చెప్పినట్లు తెలుస్తోంది. అయితే ఈ రెండు స్థానాల్లో కాంగ్రెస్ సిట్టింగ్ ఎమ్మెల్యేలు బలంగా ఉన్నారు. బద్లీ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే కులదీప్ వత్స్.. హర్యానా కాంగ్రెస్ ప్రముఖులలో ఒకరు.. దీంతో ఆయన టికెట్ రద్దు చేయడం కాంగ్రెస్ కు ఇష్టం లేదు. సోనిపల్ లోని ప్రస్తుత కాంగ్రెస్ ఎమ్మెల్యే సురేంద్ర పర్వాన్ ఓ కేసులో జైలులో ఉన్నారు. ఆ స్థానం నుంచి అతని కుటుంబ సభ్యులలో ఒకరికి టికెట్ ఇవ్వాలని భావిస్తున్నట్టు తెలుస్తోంది. అయితే ఇప్పటివరకు బజరంగ్ పునియా ఎలాంటి క్లారిటీ ఇవ్వలేదని తెలుస్తోంది.

# ఎపిలో భారీ వర్షాలపై కేంద్రం స్పందన

## నష్టం అంచనాకు నిపుణుల బృందాన్ని పంపుతాం
## ఎక్స్ వేదికగా కేంద్రమంత్రి అమిత్ షా వెల్లడి

న్యూఢిల్లీ,సెప్టెంబర్: భారీ వర్షాలు, వరదలతో ఏపీలో నెలకొన్న పరిస్థితిపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా స్పందించారు. రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న వరద పరిస్థితిని కేంద్రం నిశితంగా పరిశీలిస్తోందన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో జరిగిన నష్టాన్ని అంచనా వేసి, తక్షణ సాయం కోసం సిఫారసులు చేసేందుకు నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేసినట్లు 'ఎక్స్' వేదికగా తెలిపారు. కేంద్ర విపత్తు నిర్వహణ శాఖ అదనపు కార్యదర్శి సారథ్యంలో ఈరోజు నిపుణులతో కూడిన బృందాన్ని కేంద్ర హోంశాఖ ఏర్పాటు చేయగా.. ఈ టీం వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించి వరద నిర్వహణ, రిజర్వాయర్ నిర్వహణ, డ్యామ్ భద్రత తదితర అంశాలపై సిఫార్సులు చేస్తుందని పేర్కొన్నారు. భారీ వరదలతో
విజయవాడ సహా పలు ప్రాంతాల ప్రజలకు అంతులేని కష్టం వాటిల్లింది. ఈ విపత్తునుంచి కోలుకొని సాధారణ పరిస్థితులు తీసుకొచ్చేందుకు ప్రభుత్వం సర్వశక్తులు ఒడ్డుతోంది. వరద ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యలను యుద్ధప్రాతిపదికన కొనసాగిస్తోంది. ప్రజలకు పెద్ద ఎత్తున ఆహారం, నిత్యావసరాలను అందిస్తున్నారు. వరద బాధితుల సంఖ్య 6.44లక్షలకు చేరగా.. వీరిలో 42,707 మందిని 193 సహాయక శిబిరాలకు తరలించారు. ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, కృష్ణా, ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో 63వేల కుటుంబాలకు నిత్యావసరాలను పంపిణీ చేసేందుకు అధికారులు గుర్తించారు.మరోవైపు, భారీ వర్షాలతో ఏపీ, తెలంగాణలో భారీగా నష్టం వాటిల్లిన నేపథ్యంలో వెంటనే ఏరియల్ సర్వే నిర్వహించాలని కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్‌రెడ్డి.. కేంద్ర హోం మంత్రి అమిత్ షా దృష్టికి తెచ్చారు. దీనిపై అమిత్ షా సానుకూలంగా స్పందించారు. కేంద్రమంత్రి ఆధ్వర్యంలో ఉన్నతాధికారుల బృందం తెలుగు రాష్ట్రాల్లోని దెబ్బతిన్న ప్రాంతాల్లో ఏరియల్ సర్వే చేయనున్నట్లు సమాచారం.

# శ్రీశైలం జలవిద్యుత్ కేంద్రంలో భారీ పేలుడు

## పేలు శబ్దాలతో పరుగులు తీసిన సిబ్బంది
## తరవాత సరిచేసి..విద్యుత్ ఉత్పత్తి ప్రారంభం

నంద్యాల,సెప్టెంబర్4: శ్రీశైలం కుడిగట్టు జలవిద్యుత్ కేంద్రంలో భారీ పేలుడు సంభవించింది. ఏడో నంబర్ యూనిట్‌లో కండెన్సర్ కాలిపోయి భారీ శబ్దాలతో పేలుడు జరిగింది. పవర్ హౌస్‌లో వచ్చిన శబ్దాలకు సిబ్బంది పరుగులు పెట్టారు. కాసేపు ఏం జరిగింతో అర్థంకాక ఉద్యోగులు అయోమయానికి గురయ్యారు. అసలే జలశయానికి వరద ఉధృతి అధికంగా ఉండడంతో ఏం జరిగిందో అని భయాందోళన కు గురయ్యారు. ప్రమాదం జరిగిన వెంటనే అధికారులు ఏడో నంబర్ యూనిట్‌లో విద్యుత్ ఉత్పత్తిని నిలిపివేశారు. అనంతరం సమస్యను గుర్తించిన అధికారులు సాంకేతిక లోపం తలెత్తి శబ్దాలు వచ్చినట్లు తెలిపారు. కండెన్సర్ కాలిపోయి పేలుడు సంభవించినట్లు గుర్తించి మరమ్మతులు చేపట్టారు. సమస్యను పరిష్కరించిన విద్యుత్ ఉత్పత్రి ప్రారంభించేందుకు చర్యలు చేపట్టారు. మరోవైపు శ్రీశైలం జలాశయానికి వరద ఉధృతి కాస్త తగ్గింది. ప్రాజెక్టు ఇన్ ఫ్లో 99,615క్యూసెక్కులు కాగా.. ఔట్ ఫ్లో 1,81,235 క్యూసెక్కులు గా ఉంది. దీంతో జలాశయం 6గేట్లు 10అడుగుల మేర ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 885అడుగులు కాగా.. ప్రస్తుతం 883.50అడుగులకు చేరుకుంది. ఈ క్రమంలో శ్రీశైలం జల విద్యుత్ కేంద్రంలోని పవర్ హౌస్‌లో బుధవారం భారీ పేలుడు శబ్దం వినిపించింది. దీంతో వెంటనే అప్రమత్తమైన అధికారులు విద్యుత్ ఉత్పత్తిని నిలిపివేశారు. సాంకేతిక లోపం తలెత్తడంతో ఏడో నంబర్ యూనిట్‌లో విద్యుత్ ఉత్పత్తిని నిలిపివేసినట్లు అధికారులు ప్రకటించారు. శ్రీశైలం విద్యుత్ కేంద్రంలో భారీ పేలుడు శబ్దం వినిపించడంతో విధుల్లో ఉన్న ఉద్యోగులు భయాందోళనకు గురయ్యారు. కాగా, సాంకేతిక లోపంతో నిలిచిపోయిన విద్యుత్ ఉత్పత్తి యూనిట్‌లో అధికారులు మరమ్మతు పనులు చేపట్టారు. ఈ పేలుడుకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

**సెల్ఫీల కోసం వాగులు,వంకలు,నదులు వద్దకు వెళ్లి ప్రమాదాలకు గురి కావొద్దు.**

**వరద నీటితో నిండిపోయిన రోడ్లను దాటడానికి ప్రయత్నించవద్దు.**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 4సెప్టెంబర్/ అక్షరం న్యూస్:**
రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో వర్షాల కారణంగా రోడ్లు బురదమయంగా మారాయి వాహనాల టైర్లు జారి ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉన్నందున కావున వాహనదారులు నెమ్మదిగా తమ వాహనాలతో ప్రయాణించాలా భద్రాచలం వద్ద గోదావరి నది పెరుగుతున్నది కావున పరిసర ప్రాంత ప్రజలు అధికారుల సూచనలను పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలి వరద ఎక్కువ వస్తే సురక్షిత ప్రాంతాలకు గ్రామస్తులు వెళ్లాలని జిల్లా అధికార యంత్రాంగం సూచించిన సూచనలు మేరకు ఎప్పటికప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉంటూ అధికారులకు సహకరించాలి. ఏదైనా ప్రమాదం ఎదురైతే వెంటనే డయల్ 100 కు ఫోన్ చేసి పోలీసు వారి సహాయ సహకారాలు వినియోగించుకోవాలి.జిల్లా పోలీస్ శాఖ 24/7 ప్రజలకు అందుబాటులో ఉంటుంది. ప్రజల రక్షణ కొరకు తప్పనిసరి పరిస్థితుల్లో పోలీసు వారు విధించిన ఆంక్షలును ఎవరైనా అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

# మండలంలో ప్రమాదకర స్థాయిలో పొంగి పొర్లుతున్న చెరువులు, వాగులు...

**వాగులు, చెరువులు చూసేందుకు ప్రజలేవరు వెళ్లవద్దు... ఎస్సై రవికుమార్**



**మహబూబాబాద్ జిల్లా/ గంగారం /సెప్టెంబర్ 4 (అక్షరంన్యూస్)**
మండల వ్యాప్తంగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు వాగులు, వంకలు, చెరువులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయని, వాటిని చూసేందుకుప్రజలేవరు బయటకు రావద్దని పోలీస్ ఎస్సై రవికుమార్ విజ్ఞప్తి చేశారు. గత ఐదు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు గ్రామ పంచాయతీలతో పాటు గ్రామాల్లో చిన్న, పెద్ద చెరువులు,వాగులు ప్రమాదకర స్థాయిలో నిండి పొంగి పొర్లుతున్నాయని చెరువులు, వాగులు, వంకలు చూసేందుకు ప్రజలు అధిక సంఖ్యలో వెళ్తున్నారని, సెల్ఫీ ఫోటోల మోజులో నీటి ప్రవాహంలో పడే ప్రమాదాలు వున్నాయని అన్నారు. గంగారం మండల వ్యాప్తంగా భారీ వర్షం కురిసే అవకాశం వున్న నేపథ్యంలో చెరువులు, వాగులు, మున్నేరు ప్రాంతాలకు ప్రజలు వెళ్లవద్దని సూచించారు. అదేవిధంగా లోతట్టు ప్రాంతాలు ప్రజలు మరింత అప్రమత్తంగా వుండాలని అన్నారు. వర్షాలకు వాగులు ఉగ్రరూపం దాల్చడంతో పలు గ్రామాలలో చెరువులు నిండి ప్రమాదకర స్దాయిలో వున్నాయనే విషయాన్ని గ్రామీణ,పట్టణ ప్రజలు గ్రహించి అటువైపు వెళ్లకుండా వుండాలని సూచించారు.

# కోమట్లగూడెంలో ఘనంగా పోలాల అమావాస్య



**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ సెప్టెంబర్ 4(అక్షరం న్యూస్)**
గంగారం మండలం లోని కోమట్లగూడెం నేత కాని కులస్తులు అత్యంత వైభవంగా సాంస్కృతిక సాంప్రదాయాలను అనుసరిస్తున్న పాటించే పండగ పోలాల అమావాస్య ను సోమవారం ఉదయం మండలం లోని వివిధ గ్రామాల్లో ఉన్న నేత కాని కులస్తులు ఘనంగా నిర్వహించారు పూర్వీకులు తాతలు ముత్తాతల పేరు మీద ఉపవాస దీక్షలు చేపట్టి సాయంత్రం బసవన్నలకు నైవేద్యం సమర్పించి దీక్ష ను వివ వాంచారు బసవన్నలను అందంగా ముస్తాబు చేసి ప్రత్యేక పూజలు చేశారు నేత కాని కులస్తుల కుల గురువులకు వారి పెద్దలను తలుచుకోని బియ్యం పప్పు ఇతర దినుసులను ఇస్తు కానుకలు ముట్ట చేప్తారు అలాగే డబ్బులతో అయ్యా వార్ల కు పాదాభివందనాలు ఛేస్తు రాత్రి వేళల్లో ఇంటి తడకలను కట్టెలతో కోడుతూ కేడేమకోడే మారుణ్ జే గో మారుతి అంట్టూ ఇంట్లో ఉన్న దోమలను ఇతర బేకుకీటకాలను తరిమ్తేస్తారు ఈకార్యక్రమానికి జిల్లా నాయకులు దుర్గం వేణు మండల నాయకులు దుర్గం సాంబయ్య సురేష్ గ్రామ అధ్యక్షులు జనగాం శోబాన్ బాబు రవి మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు

# సీఈఐఆర్ ద్వారా చోరీకి గురైన స్మార్ట్ ఫోన్ల రికవరీ

**భద్రాద్రికొత్తగూడెం, పినపాక, సెప్టెంబర్ 04(అక్షరంన్యూస్):**
చోరీ కి గురైన స్మార్ట్ ఫోన్లను పినపాక మండలం ఏడూళ్ళ బయ్యారం ఎస్సై రాజ్ కుమార్ బాధితులకు బుధవారం అప్పగించారు. పోలీసులు మొబైల్ ఫోన్ లను ట్రేసింగ్ ద్వారా చోరీకి గురైన ఫోన్ లను పట్టుకున్నారు. ఈ విషయంపై బాధితులు పినపాక మండల పరిధిలోని ఏడూళ్ళ బయ్యారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు కొత్తగా వచ్చిన సీఈఐఆర్ అప్లికేషన్ (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ అప్లికేషన్) ద్వారా ట్రేసింగ్ చేసి పట్టుకున్నారు. బాధితులు పంచాయతీ కార్యదర్శి ఆదినారాయణ, మరో వ్యక్తికి ఎస్ఐ రాజ్ కుమార్ మొబైల్ ఫోన్ లను అందజేశారు. కేంద్ర టెలికాం మంత్రుత్వ శాఖ ప్రవేశపెట్టిన కొత్త సిఈఐఆర్ అప్లికేషన్ ద్వారా పోయిన సెల్ ఫోన్ లను ట్రేసింగ్ చేసి గుర్తించవచ్చని తెలిపారు. సిఈఐఆర్ లో రిజిస్ట్రేషన్ చేస్తే పోయిన సెల్ ఫోన్ లు తప్పకుండా దొరుకుతాయని ఈ సందర్భంగా ఎస్ఐ రాజకుమార్ తెలియజేశారు.



# కలెక్టరేట్ ఎదుట సాంఘిక సంక్షేమ గురుకుల సిబ్బంది ధర్నా.

**విధుల్లో కొనసాగించాలని కలెక్టర్ కు వినతిపత్రం అందజేత.**



**పెద్దపల్లి రూరల్, సెప్టెంబర్ 4 అక్షరం న్యూస్**
తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు, కళాశాలలో గత కొన్ని సంవత్సరాలుగా పార్ట్ టైం, ఔట్ సోర్సింగ్ సిబ్బందిగా సేవలందిస్తున్న వారిని ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా విధుల నుండి తప్పించడం పట్ల బుధవారం జిల్లా కేంద్రంలో ఆందోళనలు చేపట్టారు. పెద్దపల్లి కలక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఔట్ సోర్సింగ్ సిబ్బంది తొలగింపు నిర్ణయాన్ని విరమించుకుని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని నినాదాలు చేశారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్శకు వినతిపత్రం అందజేశారు. అధికారుల మనసు మార్చి తాము విధుల్లో కొనసాగేలా చేయాలని పార్ట్ టైం, అవుట్ సోర్సింగ్ సిబ్బంది పెద్దపల్లి బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. కొన్ని సంవత్సరాలుగా రెగ్యులర్ ఉద్యోగుల వలె విద్యార్థులకు సేవలందిస్తూ కష్టపడుతున్నామని, విద్యా సంవత్సరం మధ్యలో తమని విధులు నుండి తీసివేయడం బాధాకరమని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం నిర్ణయంతో మా జీవితాలు రోడ్డు పాలయ్యాయని, మానవతా దృక్పథంతో వెంటనే విధుల్లోకి తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది అరవింద్, సురేష్, రమేష్, శ్రీనివాస్, రవీందర్, ఆనంద్, లింగయ్య, రామకృష్ణారెడ్డి, ఏ. శ్రీనివాస్, రాజమౌళి, సంతోష్, ధర్మాచారి, ఏం.శ్రీనివాస్, దేవదాసు, రాజేష్, అనిల్, లింగయ్య, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మద్యం పట్టివేత

**సూర్యాపేట/నేరేడుచర్ల/సెప్టెంబర్04 అక్షరంన్యూస్**
నేరేడుచర్ల లో జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి లక్ష్మీ నాయక్ ఆధ్వర్యంలో అక్రమ మద్యం తనిఖీలు మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...24 ఎక్సైజ్ యాక్ట్ కేసులో పట్టుబడ్డ ఐడి మద్యం 18 లీటర్లు,ఐ ఎం ఎఫ్ ఎల్ 27 లీటర్లు,బీర్లు 87 లీటర్లు మొత్తం 71,700/- వేల రూపాయల విలువగల 132 లీటర్ల మద్యాన్ని సీట్ చేసి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.అక్రమ మద్యం తరలించే వారిపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు.అనంతరం నేరేడుచర్ల పోలీస్ స్టేషన్ లో మద్యం సీసాలను పోలీసుల ఆధ్వర్యంలో ధ్వంసం చేశారు.ఈ కార్యక్రమంలో జి.నాగార్జున రెడ్డి,నేరేడుచర్ల ఎస్ఐ ఎ.రవీందర్ నాయక్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు


# బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే పాయం



**భద్రాద్రికొత్తగూడెం, పినపాక, సెప్టెంబర్ 04(అక్షరంన్యూస్):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం జానంపేట కు చెందిన కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు కట్టం సాయి 30వ తారీకు నాడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందినారు విషయం తెలుసుకున్న పినపాక శాసనసభ సభ్యులు పాయం వెంకటేశ్వర్లు. వారి స్వగృహానికి వెళ్లి కట్టం సాయి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సహాయం అందించారు. అనంతరం పాండురంగాపురం గ్రామానికి చెందిన కొమరం సర్వేశ్ భార్య కొమరం సమ్మక్క కొన్ని రోజుల క్రితం విద్యుత్ ప్రమాదానికి గురై మృతి చెందినారు. వారి స్వగృహానికి వెళ్లి కొమరం సమ్మక్క చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# అవసరార్థుల తక్షణ సాయానికి నెలవు గా టీడీఫ్

**బాధిత కుటుంబం కు రూ,10000 వేల రూపాయల ఆర్థిక సాయం అందచేత**



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /సెప్టెంబర్ -04(అక్షరం న్యూస్ )**
తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం (టీడీఫ్ )- అవసరం ఎక్కడ ఉంటే అక్కడ ఉంటుంది, ప్రస్థుతం వర్షాలతో ఇబ్బందుల్లో ఉన్న వారికి తనవంతు సాయం అందించేందుకు టీడీఫ్ కదిలివెల్లింది, గత కొంత కాలంగా ఆక్సిజన్ పైన జీవనం కొనసాగిస్తున్న తల్లితో ఇబ్బందులు పడుతున్న రాజన్న సిరిసిల్ల జిల్లా, ముస్తాబాద్ మండలం ఆవునూర్ గ్రామానికి చెందిన పేద రైతు బత్తుల మల్లేశం (యాదవ్) పై అనుకోని పిడుగు పడింది. కుటుంభ ఆరోగ్య, ఆర్థిక ఇబ్బందులకు అదనంగా వర్షాల వల్ల విధ్యుధ్ఘాతంతో జీవనోపాధికోసం పెంచుతున్న 13 గొర్లు చనిపోవడం అతన్ని నిస్సహాయున్ని చేసింది. ఈ విషయం తెలుసుకున్న టీడీఫ్ బృందం సమాచారాన్ని సభ్యులందరికీ చేరవేసింది, ఈ క్రమంలో టీడీఫ్ సా యూ ఎస్ ఏ మాజీ అద్యక్షులు డా. దివేశ్ అనిరెడ్డి సహకారంతో తక్షణ సాయంగా రూ 10వేల రూపాయలను బాధితుడైన బత్తుల మల్లేశంకు అందజేసింది. టీడీఫ్ నిర్వహిస్తున్న జైకిసాన్ కార్యక్రమం కింద 5వేలు, ఆరోగ్యసేవ కార్యక్రమం కింద 5వేల చొప్పున ఈ రోజు అతని స్వగృహానికి వెల్లి అందజేసింది. ఈ కార్యక్రమంలో టీడీఫ్ ఇండియా అద్యక్షుడు మట్టా రాజేశ్వర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ గుండం నర్సయ్య, రైతులు బొమ్మెల ఎల్లారెడ్డి, చాకలి రవి, దాసరి విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబం కు ఆర్థిక సాయం అందచేసిన మండల ముదిరాజ్ సంఘము



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /సెప్టెంబర్ -04(అక్షరం న్యూస్ )**
ముస్తాబాద్ మండలము నామాపూర్ గ్రామ నిరుపేద కుటుంబానికి చెందిన దేవునిపల్లి నారాయణ అనే వ్యక్తి ఇటీవల అనారోగ్య సమస్యతో బాధపడుతూ మృతి చెందాడు .వారి కుటుంబాన్నీ ముస్తాబాద్ మండల ముదిరాజ్ సంఘం సభ్యులు పరామర్శించారు సంఘం ఆధ్వర్యంలో రూ. 5000 రూపాయల ఆర్థిక సాయం ను అందచేసారు ఈ కార్యక్రమం లో మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పిట్ల రాంగోపాల్ , జిల్లా ముదిరాజ్ సంఘ యూత్ అధ్యక్షులు, ముస్తాబాద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజ్జల రాజు, మండల ఉపాధ్యక్షులు గొడుగు శంకర్, గీస శంకర్, రంజాన్ రమేష్ ,సంఘ సభ్యులు, పెంటం చంద్రం మందుల రాజు, చిట్టవేణి ప్రవీణ్ ,గొడుగు శేఖర్, పిల్లి ధర్మపురి, చిట్టవేణి ఎల్లయ్య, చిట్టవేణి దేవేందర్, తదితరులు పాల్గొన్నారు...

# విద్యుత్ షాక్ తో 13 గొర్రెలు మృతి

**రూ రెండు లక్షల నష్టం**

**ఆదుకోవాలని బాధితుడు వేడుకోలు**



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /సెప్టెంబర్ -04(అక్షరం న్యూస్ )**
ఇంటికి వెళ్లే సర్వీస్ విద్యుత్ వైరు గొర్రెల కోసం వేసిన రేకులషెడ్ పై నుండి వేశారు. వేసిన సర్వీస్ వైరు షార్ట్ సర్క్యూట్ షెడ్ కు వచ్చి 13 గొర్రెలు మృత్యు వాత పడిన సంఘటన రాజన్న సిరిసిల్ల ముస్తాబాద్ మండలం అవునూర్ గ్రామములో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. అవునూర్ గ్రామానికి చెందిన గొర్రెల కాపరి బత్తుల మల్లేశం తనకున్న గొర్రెలను రోజువారిగా మేపుకొని వచ్చి ఇంటి వెనుకాల ఉన్న దొడ్డిలో తోలి దొడ్డి ముందు కాపల పడుకుంటాడు. ఈ క్రమంలో సోమవారం రాత్రి మబ్బులు పట్టి ఉరుములు, మెరుపులతో కూడిన ఈదురు గాలులు వీచడంతో గొర్రెల కాపరి ఇంట్లోకి వెళ్లి పడుకున్నాడు.ఇదే క్రమంలో దొడ్డి పై నుండి ఇంటిలోకి వెళ్లే విద్యుత్ వైరు షార్ట్ సర్క్యూట్ తో గొర్రె జీవాలు ఒక్కసారి బెదిరి దొడ్డి గోడ దూకేందుకు ప్రయత్నించే క్రమంలో విద్యుత్ షాక్కు గురైన 13గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందాయి.మల్లేశం కు నాలుగురు కుమార్తె లు ఉన్నారు ఒక అమ్మయి వివాహం చేసి ఆర్థికంగా నిలదొక్కు కున్న మల్లేశం ఇటీవల వల్ల అమ్మ లక్ష్మీ అనారోగ్యం కు గురై ఇంట్లో ఆక్సీజన్ పెట్టుకొని మృత్యువు తో పోరాడుతుంది .జీవనోపాధి చూపే గొర్రెలు మృతి చెందడం తో కుటుంబ సభ్యులు బోరున విలపిస్తున్నారువిద్యుత్ షాక్ వల్ల సుమారు రూ 2 లక్షల నష్టం వాటిల్లినట్లు బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని మల్లేశం గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరారుసంఘటన స్థలాన్ని ముస్తాబాద్ మండల సెస్ డైరెక్టర్ సందు పట్ల అంజిరెడ్డి సందర్శించారు జరిగిన విద్యుత్ సర్క్యూట్ సంఘటనను అడిగి తెలుసుకున్నారు.బాధితున్నీ ఓదార్చారు

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన కేకే



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /సెప్టెంబర్ -04(అక్షరం న్యూస్ )**
ముస్తాబాద్ మండలం నామపూర్ గ్రామంలో ఇటీవల అనారోగ్యము తో బిట్ల నర్సింలు గ భార్య బాల్ నరసవ్వ మృతి చెందడంతో వారి కుటుంబానికి ఆర్థిక సహాయం ను రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి పంపియడం తో స్థానిక కాంగ్రెస్ నాయకులు మృతురాలి కుటుంబం కు అందచేసారు. మృతుని కుటుంబ సభ్యులు కేకే మహేందర్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ నాయకుల కు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొండం రాజిరెడ్డి,వెలుముల రాంరెడ్డి నామాపూర్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు గన్నే భాను రెడ్డి, మాదాస్ అనిల్, దీకొండ దశరథం, నామాపూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మెరుగు శివ,చిట్టబోయిన దేవయ్య,లక్ష్మణ్,మహేందర్, పోతారం నవీన్,వంశీ,నవీన్, కుమార్.తదితరులు పాల్గొన్నారు

# మత్తడి దూకుతున్న ముస్తాబాద్ పెద్ద చెరువు

**ప్రత్యేక పూజలు చేసిన కాంగ్రెస్ నాయకులు**

రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /సెప్టెంబర్ -04(అక్షరం న్యూస్ )
ముస్తాబాద్ మండల కేంద్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ముస్తాబాద్ పెద్ద చెరువు నిండుకుండలా నిండి మత్తడి దూకుతుండడంతో ముస్తాబాద్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు సందర్శించారు .అనంతరం చెరువు అలుగుల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం చెరువు అలుగుల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు చెరువు నిండడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారుఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కాలం కాదన్నా వారికీ వరుణ దేవుడు కరుణించి రాష్ట్రంలో ప్రాజెక్టులు చెరువులు కుంటలు నింపిందని అన్నారు. గతము లో ఉమ్మడి రాష్ట్రములో అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఒకే రోజు వర్షం తో చెరువులు,, కుంటలు నిండి అలుగులు పారాయని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అధికారం చేపట్టినా తరుణం లో సమృద్ధిగా వర్షాలు కురిసి చెరువు లు నిండాయని హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారం చేపట్టిన తొమ్మిది నెలలకే రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వంఅన్నారు. ఎడతెరిపి లేని .వర్షాలకు నష్టపోయిన ప్రాంతాలను పర్యటిస్తూ ప్రజల బాగోగులు తెలుసుకుంటూ సీఎం రేవంత్ రెడ్డి ముందుకు పోతున్నారని అన్నారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు, మాజీ సర్పంచ్ ఓరుగంటి తిరుపతి,అగుల్ల రాజేశం, ప్రతాప్ రెడ్డి తోట ధర్మేందర్, జంగా భూమారాజం, కావేటి మహిపాల్, నవీన్ శ్రీనివాస్, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గురుకులాల్లో పనిచేస్తున్న బోధన బోధనేతర సిబ్బందిని తొలగిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలి:

## టి జి పి ఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర నిజ నిర్ధారణ కమిటి కన్వీనర్ దార మధు

**జ్యోతి నగర్ సెప్టెంబర్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

గురుకులాల కార్యదర్శి డా. వి ఎస్ అలుగు వర్షిణి గురుకులాల్లో పనిచేస్తున్న పార్ట్ టైం బోధన బోధనేతర సిబ్బందిని తొలగిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ పెద్దపల్లి జిల్లా కేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టి జి పి ఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర నిజ నిర్ధారణ కమిటి కన్వీనర్ దార మధు మాట్లాడుతూ....,తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులాల్లో గత కొన్ని సంవత్సరాల నుండి నీతి నిజాయితీగా పనిచేస్తూ పిల్లల విద్యాభివృద్ధికి తోడ్పాటును అందిస్తూ రెగ్యులర్ టీచర్స్ తో సమానంగా పనిచేస్తూన్న రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 6000 మందిని మూడు నెలల నుండి కనీసం జీతాలు కూడా ఇవ్వకుండా అర్ధాంతరంగా వారిని విధుల నుండి తొలగించడం ఎస్సీ ఎస్టీ , బీసీ బహుజనుల పిల్లల విద్యాభివృద్ధిని కాల వ్రాసే మీ కుట్రల ప్రణాళిక పుస్తకంలోని ఒక పాఠ్యాంశంగా పెట్టుకొని మొన్నటి వరకు ట్రాన్స్ ఫర్ లని ప్రమోషన్స్ అని విద్యా సంవత్సరం మొదలైన నాటి నుండి క్లాసులు జరగకుండా చేసి ఇప్పుడు తాత్కాలిక ప్రాతి పదికన పనిచేసే వారిని తొలగించడం దారుణమని, విద్యాసంవత్సరం మొదలైన నాటి నుండి అట్టడుగు వర్గాల అభివృద్ధి విద్యతోనే సాధ్యం కనుక విద్యా రంగాన్ని అన్ని విధాలుగా ఆగం చేస్తూ మీ కుట్రల కబంధ హస్తాలతో మా పిల్లల జీవితాలను చిదిమేస్తూ పైశాచిక ఆనందాన్ని పొందుతూ వున్నారనీ,ఇప్పటికే మా పిల్లలు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గురుకులాల్లో ఆరకొర సౌకర్యాలతో ఆకలి కేకలతో అలమటిస్తూ నాన్యత పరిశుభ్రత లేని ఆహారం తిని ఫుడ్ పాయిజన్ పాము కాట్లతో విష జ్వరాలతో సమీదల్లా రాలిపోతున్నా స్పందించని ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిసి విధుల నుండి తొలగించిన వారందరిని కాంట్రాక్టు పద్దతిలో విధుల్లోకి తీసుకొని వారందరికి ఉద్యోగ భద్రత కల్పిస్తూ గురుకులాల్లో 2017 వ సంవత్సరంలో మెను ప్రకారం ఇప్పుడు పెరిగిన ధరల కనుగుణంగా కాస్మోటిక్స్,మెస్ ఛార్జీలు పెంచి పిల్లలకు నాణ్యమైన



విద్య వైద్యం పౌష్టికాహారం పరిశుభ్రమైన మౌలిక వసతులు కల్పిస్తూ గురుకులాల్లో చదువుతున్న పిల్లలకు న్యాయం చేయాలని, వెంటనే సెకండ్ హిందీ పోస్ట్ లు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే బ్రహ్మ కుమారిస్ సంస్థను వెంటనే తొలగించాలని ఆయన పేర్కొన్నారు. ప్రైవేటు సంస్థల వల్ల గురుకులాలో నష్టం ఎదురవుతుందని ఆయన ప్రభుత్వానికి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టి జి పి ఏ జిల్లా ప్రధానకార్యదర్శి కె ఎల్ మూర్తి,జిల్లా ఉపాధ్యక్షులు ఉత్తర్ల మహేష్,జిల్లా కోశాధికారి దుర్గం కుమార్,జిల్లా మీడియా ఇంచార్జీ మరియు పెద్దపల్లి ఎట్ సుల్తానాబాద్ బాలుర గురుకుల పాఠశాల కళాశాల వైస్ చైర్మన్ దేవి రాజేందర్,టి జి పి ఏ జిల్లా కార్యవర్గ సభ్యులు కాల్వ కుమార్,పేరెంట్స్ కమిటి మీడియా ఇంచార్జీ లంక దాసరి భాస్కర్,కార్యవర్గ సభ్యులు గుండెటి శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# కోర్ట్ డ్యూటీ ఆఫీసర్స్ మరియు కోర్టు లైసెన్ ఆఫీసర్స్‌తో సమీక్షా సమావేశం ఏర్పాటు చేసిన సిపి

**నిందితులకు శిక్ష పడటం లో కోర్టు కానిస్టేబుల్ బాధ్యత చాలా కీలకమైనదిలి కోర్ట్ లలో వీసీ ద్వారా అండర్ ట్రయల్ ఖైదీలను ప్రవేశపెట్టాలి: పోలీస్ కమీషనర్ శ్రీ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్.,**

**జ్యోతి నగర్ సెప్టెంబర్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

కోర్టు డ్యూటీ ఆఫీసర్ లు నేరస్థులు శిక్షల నుండి తప్పించుకోకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించి నేరస్తులకు శిక్షలు పడుటకు కృషి చేయాలని రామగుండము పోలీస్ కమీషనర్ శ్రీ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్.,(ఐజి) అన్నారు. రామగుండము పోలీస్ కమీషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిదిలోని పోలీస్ స్టేషన్ లలో పనిచేస్తున్న కోర్ట్ డ్యూటీ ఆఫీసర్స్ మరియు కోర్టు లైసెన్ ఆఫీసర్స్ తో కమీషనరేట్ లో సిపి బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ ... గౌరవ డిజిపి గారి ఆధ్వర్యంలో జరిగిన హై లెవెల్ కమిటీ మీటింగ్ తరువాత డిజిపి యొక్క ఆదేశాల మేరకు గౌరవ కోర్ట్ లలో అండర్ ట్రయల్ ఖైదీలని నేరుగా జైలు నుండి పోలీసు ఎస్కార్ట్ ద్వారా కాకుండా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రవేశపెట్టాలని కోర్ట్ కానిస్టేబుల్ లకు సూచించడం జరిగింది. దీనివలన పోలీసుల యొక్క పని భారం తగ్గుతుందని దాని ద్వారా సమయం ఆదా అవుతుందని నేరస్తులు జైలు నుండి గౌరవ కోర్టుకు తీసుకువెళ్లే సమయంలో పారిపోయే అవకాశం కూడా ఉండదని అన్ని గౌరవ కోర్టులలో వీసీ ద్వారానే అండర్ ట్రయల్ ఖైదులను ప్రవేశపెట్టాలని, అదేవిధంగా నేరస్థులకు శిక్ష పడే విధంగా సాక్షలను ప్రవేశపెట్టి ట్రయల్ సజావుగా జరిగే విధంగా చూడాలని సిపి గారు కోర్టు లైజన్ మరియు కోర్టు డ్యూటీ అధికారులకు సూచించడం జరిగింది. నిందితులకు శిక్షలు పడేటట్లు సాక్షులను మోటివేషన్ చేయాలన్నారు. ప్రతీ కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని, షెడ్యూల్ ప్రకారం సాక్షులను కోర్టులో హాజరుపర్చాలని సూచించారు. పెండింగ్, పెట్టి కేసులు వెంటనే డిస్పోజల్ చేయాలని, నేరస్తులకు శిక్షలు పడితే నేరాలు తగ్గుముఖం పడతాయన్నారు. నేరస్తులకు శిక్షలు పడేవిధంగా కృషిచేయాలని, కన్విక్షన్ రేటును పెంచాలని అన్నారు. కోర్టు నందు ఎఫ్ఐఆర్ లను సరైన సమయంలో అందించాలని కేసుల్లో ఉన్నటువంటి ప్రాపర్టీని సరైన సమయంలో కోర్టు నందు డిపాజిట్ చేయాలి. కోర్టులో బాధితులకు న్యాయం జరిగే విధంగా నేరస్తులకు శిక్ష పడే విధంగా కృషిచేయాలని, నేరస్తులకు వారంట్స్, సమన్స్, సత్వరమే ఎగ్జిక్యూటివ్ అయ్యే విధముగా చర్యలు తీసుకోవాలని, కోర్టు ప్రాసిక్యూషన్ కు సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు సంబంధిత స్టేషన్ హౌస్ ఆఫీసర్ కు తెలియజేయాలని, కేసు ట్రయల్స్ సమయములో పబ్లిక్ ప్రాసిక్యూటర్ యొక్క సలహాలు సూచనలు పాటించాలని, కోర్టు పెండింగ్ ట్రయల్ కేసులు, వారెంట్స్,





సమన్స్, సి.సి.టి.యన్.యస్ లో ( కోర్ట్ మానిటరింగ్ సిస్టమ్) లో డాటా ఎంటర్ చేయాలని సూచించారు. కోర్టు నందు ట్రయల్ జరిగిన కేసులు ఎంటర్ చేసినచో పెండింగ్ లేకుండా వుంటుందని తెలిపారు. భాదితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని, భాదితులకు మరింత నమ్మకం పెరిగేలా ప్రతి ఒక్క అధికారి పనిచేయాలని సూచించారు.అదనపు డిసిపి అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రాఘవేంద్ర రావు , ఎసిపి ప్రతాప్, సురేంద్ర సిసి ఆర్ బి ఇన్స్పెక్టర్ బుద్దే స్వామి ,ఆర్ ఐ లు దామోదర్, వామన మూర్తి,సంపత్ పెద్దపల్లి,మంచిర్యాల జోన్ ల కోర్ట్ డ్యూటీ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

# అమరుల ఆశయాలతో ముందుకు సాగుదాం

**విప్లవోద్యమ నిర్మాణానికి కృషి చేద్దాంలి.**
**పెద్దంపేట లో జరిగిన కామ్రేడ్ బండి మైసయ్య వర్ధంతి సభలో ప్రజాపంథా నేత నంది రామయ్య పిలుపు**

**జ్యోతి నగర్ సెప్టెంబర్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

అంతర్గాం మండలం పెద్దంపేట గ్రామంలో బుధవారం ప్రజాపంథా సీనియర్ నాయకులు బండి మైసయ్య ప్రథమ వర్ధంతి సభ జరిగింది. ఈ సభలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా రాష్ట్ర నాయకులు నంది రామయ్య, కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూలి భారత దేశ విప్లవోద్యమ చరిత్రలో ఎంతోమంది అమరులు పేద ప్రజల కోసం తమ ప్రాణాలను సైతం అర్పించారు. భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం అలుపెరుగని పోరు కొనసాగించారు. కామ్రేడ్ బండి మైసయ్య విప్లవోద్యమ గడ్డగా పెద్దంపేట గ్రామాన్ని నిలబెట్టేందుకు తన వంతు పాత్రను పోషించాడు. పెద్దంపేట లో జరిగిన అనేక పోరాటాలకు నాయకత్వం వహించాడు. అరుణోదయ కళాకారుడిగా, పార్టీ నాయకుడిగా పార్టీ కర్తవ్యాలను తూచా తప్పకుండా పాటించాడు. తన ఊపిరి ఉన్నంతకాలం ఎర్రజెండాను చేతబట్టి విప్లవోద్యమ నిర్మాణానికి కృషి చేశాడు. కామ్రేడ్ బండి మైసయ్య లేని లోటు తీర్చలేనిది. అమరుల ఆశయాల కోసం ప్రతి ఒక్కరూ విషయాలని విప్లవోద్యమ నిర్మాణానికి విప్లవ కార్యకర్తలంతా బాధ్యతతో పని చేయాలని పిలుపునిచ్చారు. లిఇంకా ఈ వర్ధంతి సభలో గ్రామ కార్యదర్శి గొల్లపల్లి చంద్రయ్య అధ్యక్షత వహించగా జిల్లా సహాయ



కార్యదర్శి గుజ్జుల సత్యనారాయణ రెడ్డి, పెద్దపల్లి డివిజన్ కార్యదర్శి తోకల రమేష్, అంతర్గాం మండల కార్యదర్శి గుమ్మడి వెంకన్న, పిఓడబ్ల్యు రాష్ట్ర నాయకురాలు కోడిపుంజుల లక్ష్మి, పీవైఎల్ రాష్ట్ర నాయకులు పెండ్యాల రమేష్, పార్టీ జిల్లా నాయకులు అడేపు శంకర్, మార్త రాములు, కట్ట తేజేశ్వర్, ప్రగతిశీల యువజన సంఘం జిల్లా నాయకులు బండి అశోక్ లతోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు

# వెదురుగట్ట అంగన్వాడీ కేంద్రము లో పోషణ్ అభియాన్



**చొప్పదండి /కరీంనగర్, సెప్టెంబర్04 (అక్షరం న్యూస్ )**

కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం లోని వెదురుగట్ట లోని అంగన్వాడీ కేంద్రం లో పోషణ్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు.పిల్లలకు వయసుకు తగిన బరువు, వయసుకు దగ్గ ఎత్తు ఎత్తుకు తగ్గ బరువువుండాలని తల్లిదండ్రులకు తెలియపరచారు.ఈ కార్యక్రమం లో పాఠశాల హెడ్ మాస్టార్ గడ్డం జ్యోతి, ఏఎన్ఎం, ఆశా కార్యకర్త భాగ్య , మంజుల సీఏ లు లావణ్య, కార్తీక, అంగన్వాడీ టీచర్ జీ. రమా లు పోషణ్ అభియాన్ ప్రతిజ్ఞ కు హాజరు అయినారు.

# భారత్ బయోటెక్ సంస్థ రూ.కోటి విరాళం

అమరావతి,సెప్టెంబర్4: ఏపీలో వరద బాధితుల సహాయార్థం భారత్ బయోటెక్ సంస్థ రూ.కోటి విరాళం ప్రకటించింది. ఈ మొత్తాన్ని ముఖ్యమంత్రి సహాయ నిధి ఖాతాకు జమచేసినట్టు భారత్ బయోటెక్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ డాక్టర్ కృష్ణ ఎల్ల, ఎండీ సుచిత్ర ఎల్ల ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సాయం వరద బాధితులను ఆదుకునేందుకు ఉపయోగపడుతుందని ఆశిస్తున్నట్టు పేర్కొన్నారు. త్వరలోనే పరిస్థితులు సాధారణ స్థితికి రావాలని కోరుకుంటున్నట్టు తెలిపారు.

# వరద బాధిత విద్యార్థికి యస్.బి.ఐ.టి. ఆపన్న హస్తం..

**ఖమ్మం/తల్లాడ సెప్టెంబర్ 4 (అక్షరంన్యూస్)**



ఇటీవల ఖమ్మం ను ముంచెత్తిన వరదలలో నాయకన్ గూడెం దగ్గర ప్రవాహంలో చిక్కుకొని తల్లి దండ్రులను కోల్పోయిన తమ కళాశాల సెకెండ్ ఇయర్ సి.యస్.సి. విద్యార్థి షేక్ షరీఫ్ కు అండగా ఉంటామని కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. యస్.బి.ఐ.టి. కళాశాలలో చదివే విద్యార్థుల తండ్రి ఒకవేళ ఆకస్మిక మరణం చెందినట్లయితే వారు తమ విద్యను అర్ధాంతరంగా ఆపివేయకుండా కొనసాగించటానికి నేషనల్ ఇన్సూరెన్స్ వారి సహకారంతో 2 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందచేస్తారని, దీనిలో భాగంగా విద్యార్థి షరీఫ్కు ఆర్థిక సహాయం కలుగుతుందని కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ప్రకృతి విపత్తులో తండ్రి షేక్ యాకూబ్, తల్లి సైదాభి ని కోల్పోవటం పట్ల షరీఫ్ మరియు వారి కుటుంబ సభ్యులకు వారు సానుభూతిని తెలియచేసారు.తమ కళాశాలలో తండ్రి లేదా తల్లి దండ్రులు ఇద్దరూ లేని విద్యార్థులను గుర్తించి వారి ఫీజులలో కొంత మాఫీ చేయటానికి యాజమాన్యం తీర్మానించిందని ఈ విద్యా సంవత్సరం నుంచే ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా" జి. ధాత్రి తెలిపారు. యాజమాన్యం తీసుకున్న ఈ నిర్ణయం తండ్రి లేని విద్యార్థులకు ఎంతో ఆసరాగా ఉంటుందని కళాశాల ప్రిన్సిపల్ డా" జి. రాజ్ కుమార్ తెలిపారు. విద్యార్థి షరీఫ్ కు ముందు ముందు కూడా తమ కళాశాల అండగా నిలుస్తుందని రు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా" కె. అమిత్ బింధాజ్, అకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా" ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా" జె. రవీంద్రబాబు, డా" యస్. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ స్పందించిన తీరు హర్షణీయం

**టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు.**
**వాగులో చిక్కుకున్న వారు సురక్షితం ...**
**6 గంటలకు పైగా అక్కడే ఉండి పరిస్థితి సమీక్షించిన సీతారాములు ...**





**భద్రాద్రి కొత్తగూడెం / పాల్వంచ / సెప్టెంబర్ 4 / అక్షరం టౌన్ న్యూస్: -**

ప్రకృతి ప్రకోపానికి పంటలు దెబ్బతిని రైతన్నలు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో పంట నష్టపోయిన వారిని దంతెలబోర ప్రాంతంలో టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు పర్యటించారు.

ఈ క్రమంలో కిన్నెరసాని గేట్లు ఎత్తి వేత వల్ల వరద ఉదృతిలో పాల్వంచ మండలం దంతెలబోర రైతులు చిక్కుకున్నారన్న సమాచారం అందుకున్న ఆయన హుటాహుటిన అక్కడికి చెరుకుని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ , తహసీల్దార్ లకు విషయాన్ని ఫోన్ ద్వారా వివరించారు. స్పందించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆఘమేఘాల మీద యంత్రాంగాన్ని అలెర్ట్ చేశారు. వాగు వద్దకు చేరుకుని పరిస్థితిని సమీక్షించి రైతులకు సంబందించిన వివరాలను నాగా సీతారాములు ద్వారా తెలుసుకున్నారు. సుమారు 6 గంటలకు పైగా అక్కడే ఉండి పరిస్థితి సమీక్షించిన సీతారాములు మాట్లాడుతు తనకు సమాచారం తెల్సిన వెంటనే కలెక్టర్, తహసీల్దార్ లకు విషయం చెప్పానని కలెక్టర్ స్పందించిన తీరు అద్భుతమని, అందరిని క్షేమంగా తీసుకు వచ్చే వరకు కలెక్టర్ జితేశ్ వి పాటిల్ అక్కడే ఉండటం చూస్తే ప్రజల పట్ల ఆయనకున్న భాద్యత స్పష్టం అవుతుందన్నారు.

# వింత వ్యాధితో ఆవు మృతి

**ప్రభుత్వం ఆదుకోవాలని రైతు ఆవేదన**



**ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 04(అక్షరం న్యూస్)**

ఓదెల మండల కేంద్రానికి చెందిన పొన్నం శంకరయ్య గౌడ్ ఆవు తెల్లారేసరికి ఇంత వ్యాధితో మృతి ఒది ఉదయాన్నే ఆవుల కాడికి వచ్చిన రైతుకు ఆవు మృతి చెంది కనిపించడంతో ఆవేదన గురయ్యాడు దాదాపు 60 నుంచి 70 వేల విలువచేసే పాలిచ్చే ఆవు మృతి చెందడంతో వారి కుటుంబంలో విషాదం నెలకొంది రైతు పొన్నం శంకరయ్య గౌడ్ మాట్లాడుతూ హుషారుగా ఉన్నావు తెల్లారేసరికి మృతి చెందడంతో ఒక్కసారిగా ఆవేదనకు లోన ఇవ్వడం జరిగిందని ఆవు చనిపోవడం వల్ల దాదాపు 60 నుంచి 70 వేల రూపాయలు నష్టం జరిగిందని ప్రభుత్వం తమకు ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని ప్రభుత్వాలు కోరారు

# రామగుండం కార్పొరేషన్ మహిళా విభాగం ప్రధాన కార్యదర్శిగా దాసరి స్వప్న నియామకం...

**-2వ డివిజన్ దాసరి స్వప్న కుపదవి భాద్యతలు...**



**జ్యోతి నగర్ సెప్టెంబర్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

అఖిలభారత అసంఘటిత కార్మికులు మరియు ఉద్యోగులు కాంగ్రెస్ కేకేసి చైర్మన్ కౌశల్ సమీర్ అధ్యక్షతన పెద్దపల్లి మహిళా విభాగం అధ్యక్షురాలు సరిత ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా విభాగం మహిళా విభాగం కమిటీ స్థానిక ఇందిరమ్మ కాలనీ ప్రేమ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకురాలు ఇందిరమ్మ ఆదర్శ మహిళా పొదుపు సంఘం మొదటి లీడర్ దాసరి స్వప్నను ఏకగ్రీవంగా రామగుండం కార్పొరేషన్ మహిళా విభాగం ప్రధాన కార్యదర్శిగా నియమించుకున్నారు. ఆమె చేస్తున్న సామాజిక సేవలను గుర్తించి నియమించుకున్నట్లు ఆమె ఒక ప్రకటనలో తెలిపారు. దాసరి స్వప్న కాంగ్రెస్ మహిళా విభాగంలో జాయిన్ అయి ప్రధాన కార్యదర్శి నియామకం పట్ల ట్రస్ట్ సభ్యులు , ఆత్మీయులు స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆమె కేకేసి ముఖ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# చిన్నారిపై వీధి కుక్కల దాడి



**కరీంనగర్/ చిగురుమామిడి/సెప్టెంబర్ 4 (అక్షరం న్యూస్)**

కుక్కల దాడిలో చిన్నారికి తీవ్ర గాయలైన ఘటన చిగురుమామిడి మండలంలోని నవాబుపేట గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. నవాబుపేట గ్రామానికి చెందిన కక్కెర్ల మేఘన, శ్రీనివాస్ దంపతుల(4) సంవత్సరాల కూతురు శ్రీహన్సీ బుధవారం సాయంత్రం నాలుగ గంటల సమయంలో అంగన్వాడి స్కూల్ నుండి ఇంటికి వెలుతున్న క్రమంలో చిన్నారిపై ఒక్కసారిగా పిచ్చి కుక్కలు దాడి చేసే తీవ్ర గాయపరిచాయి. చిన్నారిని చికిత్స నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గ్రామంలో పిచ్చికుక్కల బెడద తీవ్రంగా ఉందని వాటిని కట్టడి చేయాలని అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అధికారులు తక్షణమే స్పందించి గ్రామంలోని కుక్కల బెడద నివారించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## మూలవాగు పరివాహక ప్రాంతాలను పరిశీలించిన చల్మెడ...!

**రద్దయిన జీవో ను వెంటనే అమలు చేసి రోడ్లను వేయాలని డిమాండ్**





**రాజన్న సిరిసిల్ల/ వేములవాడ – సెప్టెంబర్ – 04 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిమ్మపల్లి, వట్టిమల్ల, కొండాపూర్ తదితర మూల వాగు పరివాహక ప్రాంతాలను బుధవారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు బుధవారం రోజున పరిశీలించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మూలవాగు పరివాహక ప్రాంతాలైన నిమ్మపల్లి, వట్టిమల్ల, కొండాపూర్ పెట్టి వాగులు పొంగిపొర్లడంతో పలు చోట్ల కట్టలు తెగి గ్రామస్తులకు రాకపోకలకు ఇబ్బంది నెలకొంది. ఈ విషయం తెలుసుకున్న చల్మడ వెంటనే జలమయమైన ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో మూలవాగు అనుసంధానమై ఉన్న పలు గ్రామాలకు రోడ్లు వేయించాలని జీవో తీసుకువస్తే ఆ జీవోను అమలు చేస్తే ఎక్కడ బిఆర్ఎస్ ప్రభుత్వానికి పేరు వస్తుందని ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జీవోను రద్దు చేయించడంతో ఇలాంటి సమస్యలు తలెత్తుతున్నాయని, వెంటనే మూలవాగుకు అనుసంధానమైన రోడ్లను వేయాలని ఆయన డిమాండ్ చేశారు. వారి వెంట సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి మండలాధ్యక్షుడు దేవయ్య సీనియర్ నాయకులు రాఘవరెడ్డి ,కదిరి శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్, మిర్యాల ప్రభాకర్, చంద్రయ్య గౌడ్ ,ప్రతాపరెడ్డి, మ్యకాల ఎల్లయ్య, వంగ శ్రీనివాస్, రాములు, ప్రవీణ్, మోహన్, శివతేజ, తదితరులు ఉన్నారు.

## మత్తు కు చిత్తవుతున్న యువతపై దృష్టి సారించండి

**విద్యార్థి, యువతే లక్ష్యం గా పెట్రేగిపోతున్న మత్తు మాపియాకు అడ్డుకట్టావేయాలి.-విద్యా సంస్థల వద్ద నిఘా పెంచండి. మత్తు పదార్థం నిర్మూలిద్దాం సమాజం కాపాడుకుందాం. -ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు.**




**నాగర్ కర్నూల్ /తెల్కపల్లి/సెప్టెంబర్ 4(అక్షరం న్యూస్)** గంజాయ్...ఎంజాయ్.. అంటూ మత్తు పదార్థాలకు బానిసవుతున్న విద్యార్థి, యువత ను కాపాడి రేపటి భారతావనిని నిర్మించాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి బలుముల ప్రేమ్ కుమార్ అన్నారు . బుధవారం ఏఐఎస్ఎఫ్ నాగర్ కర్నూల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో తెల్కపల్లి మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో మత్తు పదార్థాలను నిర్మూలిద్దాం సమాజాన్ని కాపాడుద్దాం అనే అఃశపై ఏర్పాటు చేసిన సెమినార్ మాట్లాడుతూ విద్యాలయాలను అడ్డాగా చేసుకొని మత్తుపదార్దల విక్రయదారులు విద్యార్థులు, యువకుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొందరికి మత్తు పదార్థాలు అలవాటు చేస్తుంటే మరికొందరిని మత్తు పదార్థాల రవాణాకు ఉపయోగిస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా విద్యా సంస్థల్లోని విద్యార్థులపై ఈ ప్రభావం ఉండే అవకాశం ఉంటుందన్నారు. ఇప్పటికే గంజాయి విక్రయిదారులు విద్యాలయాలు, హాస్టల్స్ ను అడ్డాలుగా మలుచుకుంటున్నారన్నారని తెలిపారు. విక్రయిదారులు కొన్ని అడ్డాలను ఎంచుకొని అడ్డాలకు గంజాయిని అందజేస్తున్నారని పరిస్థితి దారుణంగా ఉందన్నారు. హాస్టల్ విద్యార్థులు, విద్యను అభ్యసిస్తున్న బాలురు, ఉపాధి లేక ఖాళీగా ఉంటున్న యువతను ఎంచుకొని గంజాయి రవాణాకు ఉపయోగిస్తున్నారని ఇది అత్యంత దాయనీయమని పేర్కొన్నారు. కొద్ది సమయం కేటాయిస్తే ఎక్కువ డబ్బు వస్తుండడంతో విద్యార్థులు, యువకులు రవాణాకు సుముఖత వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. హైదరాబాద్ తర్వాత ఎడ్యుకేషన్ హబ్ గా నాగర్ కర్నూల్ జిల్లా తెలకపల్లి మండల ప్రాంతం అవతరిస్తున్న తరుణంలో నాగర్ కర్నూల్ జిల్లాలో గ్రామీణ ప్రాంతాల నుంచి వస్తున్న విద్యార్థులను ఆసరాగా చేసుకొని విద్యార్థులను యువకులను మత్తులో దించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే జిల్లా పోలీస్ యంత్రాంగం స్పందించి విద్యాలయాల్లో నిఘ పెంచి విద్యాలయాల్లో స్పెషల్ డ్రైవ్స్ నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎక్సైజ్ ఎస్సై జనార్ధన్, డాక్టర్ సంధ్య రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, ఏఐవైఫ్ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు దేశమని ఆంజనేయులు, రైతు సంఘం జిల్లా నాయకులు శంకర్ గౌడ్, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రకాశ్ రెడ్డి, కేకే రెడ్డి స్కూల్ ప్రిన్సిపాల్ బాలు, శాంతినికేతన్ తిరుపతయ్య, సిద్ధార్థ స్కూల్ రాము, ఉపాధ్యాయులు పరశురాం, 600 మంది విద్యార్థులు సదస్సులో పాల్గొన్న ఈ సదస్సులో,ఎక్సైజ్ ఎస్సై జనార్దన్ మాట్లాడుతూ. తెలకపల్లి ప్రాంతంలో గంజాయి విపరీతంగా పెరిగిపోవడం జరిగింది, డ్రగ్స్ ని నిర్మూలించడానికి పోలీస్ శాఖ చాలావరకు కృషి చేస్తూ నిర్మూలించడం జరుగుతుందని డ్రగ్స్ గంజాయి కేసులో దొరికిన వాళ్ళని కౌన్సిలింగ్ ఇచ్చి మారే విధంగా సమాజంలో ఒక ఉన్నత హోదా కల్పించే ప్రయత్నం పోలీస్ శాఖ కృషి చేస్తుందని తెలిపారు.డాక్టర్ సంధ్య మాట్లాడుతూ విద్యార్థులు యువత విపరీతంగా డ్రగ్స్ కు బానిసై తమ ఆరోగ్యాన్ని అస్తవ్యస్తం చేసుకుంటున్నారని గంజాయి కేసులో వచ్చిన వాళ్ళని మేము పరిశీలించడం జరిగింది ఆరోగ్యము చాలావరకు బాడీలో ఒక పార్ట్స్ డ్యామేజ్ కావడం జరిగింది కాబట్టి ఇలాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండి మీ యొక్క ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ మంచి ఆహారం తీసుకుంటూ మీ యొక్క జీవితాన్ని కాపాడుకోవాలని తెలియజేయడం జరిగిందిఅదేవిధంగా ఏమన్నా డ్రగ్స్ సంబంధించిన పేషెంట్లు వస్తే తక్షణమే మా హాస్పిటల్ లో చికిత్స అందిస్తామని తెలియజేయడం జరిగింది. యువతకు విద్యార్థులకు అండగా ఉంటామని తెలపడం జరిగిందిసెమినార్ అనంతరం వచ్చిన ముఖ్య అతిథులకు సన్మానం చేయడం జరిగిందిఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శివ కల్పన స్వరూప నితిన్ తరుణ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

**రూ.1.73 కోట్లు కళ్యాణ లక్ష్మీ, షాది ముభారక్ చెక్కులు పంపిణీ.**

**17 నుండి 2వ విడత ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ.**

**పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు.**



**పెద్దపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 4 అక్షరం న్యూస్**

ప్రజా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తెలిపారు. పెద్దపల్లి పట్టణం ఆర్యవైశ్య భవనంలో బుధవారం 173 మంది కళ్యాణ లక్ష్మీ, షాది ముభారక్ లబ్ధిదారులకు రూ. 1,73,45,097 చెక్కులను స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో నియోజకవర్గంలో పలు దఫాలుగా కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశామని తెలిపారు. ఈనెల 17న రెండో విడత ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రభుత్వం పెద్ద ఎత్తున చేపడుతుందని, గతంలో దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులకు ప్రభుత్వం అందించే పథకాలలో కొన్ని అందకపోవడంతో తిరిగి రెండో విడత కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని పేర్కొన్నారు. 17 న అర్హులైన ప్రతి ఒక్కరి నుండి అధికారులే లబ్ధిదారుల ఇండ్ల వద్దకు వచ్చి దరఖాస్తులు తీసుకుంటారని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏళ్లలో ఒక్కరికి కూడా రేషన్ కార్డు అందించిన పాపాన పోలేదని మండిపడ్డారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి అర్హులైన నిరు పేదలందరికీ రేషన్ కార్డు అందించే విధంగా కృషి చేస్తుందని అభయమిచ్చారు. సబ్బండ వర్గాల ప్రజలకు మేలు చేసేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ చేసే మంచి పనులను ఓర్వలేక ప్రతిపక్షాలు అసత్య ప్రచారాలకు తెరలేపాయని, వారికి ప్రజల చేతిలో గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ప్రజల కోసమే తాము పని చేస్తామని, ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవ చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాజ్ కుమార్, నాయకులు నూగిల్ల మల్లయ్య, ఎడెల్లి శంకర్, బూతగడ్డ సంపత్, మస్రత్, ఈర్ల స్వరూప, నెత్తెట్ల కుమార్, కొమ్ము శ్రీనివాస్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి తహసీల్దార్ రాజ్ కుమార్ గారు, పట్టణ కౌన్సిలర్లు, మండల మాజీ సర్పంచ్లు, ప్రజా ప్రతినిదులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లబ్దిదారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## క్రాప్ లోన్ రెన్యువల్ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలి

**.. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**




లిరైతుల ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్ బుక్ నందు వ్యక్తి పేరు, చిరునామా మార్పులపై బ్యాంకు అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలిలిజిల్లావ్యాప్తంగా ఆయిల్ ఫామ్ సాగు అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలిపెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్-04 అక్షరం న్యూస్బీరుణమాఫీ పొందిన రైతుల క్రాప్ లోన్ రెన్యువల్ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని, జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని, రేషన్ కార్డు లేని వారి కుటుంబ సభ్యుల వివరాలకు సర్వే నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ సముదాయంలో జిల్లాలోని రుణమాఫీ పొందిన రైతుల క్రాప్ లోన్ రెన్యువల్, ఆయిల్ ఫామ్ సాగు అభివృద్ధి, రేషన్ కార్డులేని వారి వివరాల సెకరణ పై సంబంధిత వ్యవసాయ, బ్యాంక్, ఉద్యానవన శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు.లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూలి జిల్లావ్యాప్తంగా రుణమాఫీ పొందిన రైతుల క్రాప్ లోన్‌రెన్యువల్ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని, రుణమాఫీ కానీ రైతుల ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్ బుక్ లలో వ్యక్తి పేరు, చిరునామాల మార్పులపై వెంటనే ప్రత్యేక దృష్టి పెట్టాలని సంబంధిత వ్యవసాయ, బ్యాంక్ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.అదేవిధంగా జిల్లావ్యాప్తంగా ఆయిల్ ఫామ్ సాగుకు సంబంధించి 2024-25 సంవత్సరానికి నిర్ణయించిన లక్ష్యాలను వేగవంతంగా పూర్తి చేయాలని, అధికారులు రైతులు సమన్వయంతో పనిచేయాలని, ప్రస్తుతం ఉన్న ఆయిల్ ఫామ్ పంటసాగు వద్ద రైతులతో సమీక్ష నిర్వహించి, వారికి ప్రత్యక్షంగా సాగు విత్తనాలు, పంటకాలం, సాగు విధానం వివరించాలని కలెక్టర్ వ్యవసాయ అధికారులతో అన్నారు.అనంతరం జిల్లాలోని మండల స్థాయి అధికారులతో రేషన్ కార్డులు లేని వారి కుటుంబ సభ్యుల వివరాలకు సర్వే నిర్వహించి, పూర్తి జాబితాను సమర్పించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జగన్ మోహన్ రెడ్డి,ఎల్.డి.ఎం వెంకటేష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా బాధ్యతలు ఇవ్వాలి

**- ఖానాపూర్ మాజీ సర్పంచ్ మన్నే గండయ్య**

**కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న వారికి న్యాయం చేయండి-కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులను కొంతమంది నాయకులు మర్చిపోతున్నారు**



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / సెప్టెంబర్ 04 / అక్షరం న్యూస్ :** గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా తనకు బాధ్యతలు అప్పగిస్తే ప్రజా సేవకు అంకితమై పని చేస్తానని ఖానాపూర్ మాజీ సర్పంచ్ మన్నే గండయ్య అన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన మాట్లాడుతూ.. రంగారెడ్డి జిల్లా ఓబీసీ సెల్ కన్వీనర్ గా, ఖానాపూర్ మాజీ సర్పంచ్‌గా, నార్సింగి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా తాను తన వంతుగా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించినట్లు గుర్తు చేశారు. తనపై నమ్మకం ఉంచి గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా బాధ్యతలను ఇవ్వాలని, సక్రమంగా బాధ్యతలను నెరవేరుస్తానని వివరించారు. ఈ మేరకు మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ సలహాదారు వేము నరేందర్ రెడ్డి, దీపా దాస్ మున్షిలను కలిసి వినతి పత్రాలను అందించానిని వివరించారు. నిరంతరం కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రజల్లో ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి పనిచేస్తున్నానని, ఇదే స్ఫూర్తితో మరింత ఉత్సాహంతో పని చేస్తానని స్పష్టంచేశారు.

## మా తండాకు రోడ్డు వేయండి..

**ముత్తారం తండాకు రోడ్డు నిర్మాణం చేపట్టాలి-రోడ్డులేక అవస్థలు పడుతున్న తండావాసులు**



**హనుమకొండ/భీమదేవరపల్లి/సెప్టెంబర్ 04(అక్షరం న్యూస్):**

తండాకు వెళ్లే మట్టిరోడ్డు కోతకు గురికావడంతో తండావాసులు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముత్తారం గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాలకు తండాకు వెళ్లే రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది. తండాకు చేరుకోవాలంటే మధ్యలో ఉన్న చెరువు కట్ట మత్తడిని దాటుకొని వెళ్లాల్సిందే. వర్షకాలం వస్తే చాలు అడ్డంగా నీటి ప్రవాహంతో అవస్థలు పడుతున్న పరిస్థితి నెలకొంది. రోడ్డు ధ్వంసం కావడంతో పాల సేకరణ కోసం తండాకు వ్యాన్ రావడం లేదు. పాడి పశువులే ఆధారంగా బ్రతుకుతున్న వారు తప్పని పరిస్థితుల్లో పాలు విక్రయించేందుకు ముత్తారం గ్రామంలోని పాల కేంద్రాలకు అతి కష్టం మీద చేరుకుంటున్నారు. తండాకు తారు రోడ్డు, మధ్యలో ఉన్న చెరువు మత్తడి వద్ద కల్వర్టు నిర్మాణం చేపట్టాలని తండావాసులు కోరుతున్నారు. గిరిజన తండాల అభివృద్ధికి కేటాయించిన నిధుల నుండి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. రోడ్డు నిర్మాణం కోసం రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఇందులో తండావాసులు ప్రొ.జి.వీరన్న నాయక్, కొర్ర లక్ష్మణ్ నాయక్, కొర్ర సంపత్, కొర్ర తిరుపతి నాయక్, కొర్ర శ్రీనివాస్, గుగులోత్ బాలు నాయక్, కొర్ర పాపయ్య నాయక్ తదితరులు ఉన్నారు.

## సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పది...!



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, సెప్టెంబర్ - 04 (అక్షరం న్యూస్):** సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పదని జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ అన్నారు. వేములవాడ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు జానపాల వెంకటయ్య పదవి విరమణ పొందడంతో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎంతో మంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దదానికి వెంకటయ్య కృషి చేశారని కొనియాడారు. అనంతరం వెంకటయ్య మాట్లాడుతూ ఉద్యోగ విరమణ వ్యక్తికే కానీ ఉపాధ్యాయ వృత్తికి కాదని అన్నారు విద్యార్థుల సిలబస్ పూర్తయే వరకు విద్యార్థులకు తన సహకారం అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో ప్రదానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## భారీవర్షానికి కూలిన ఇల్లు తప్పిన ప్రమాదం



**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ సెప్టెంబర్ 4 (అక్షరం న్యూస్)** గంగారం మండలం లోని బాధిత కుటుంబాన్ని అదుకోని ప్రభుత్వం నుండి ఇల్లు మంజూరు చేయాలని వేడుకొలు వారం రోజులనుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మహబూబాబాద్ జిల్లా గంగారం మండలంలోని కోమట్లగూడెం గ్రామానికి చెందిన కాసుల సారయ్య బాధితుడుచెందిన పెంకుటిల్లు బుధవారం ఉదయం కూలిపోయింది. ఈ ఘటనలో ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగాలేదని పెను ప్రమాదం నుండి బయట పడ్డారని బాధితుడు తెలిపారు. ప్రభుత్వ అధికారులు గుర్తించి తనకు పరిహారం ఇప్పించి ఆదుకోవాలని బాధిత కుటుంబానికి ప్రభుత్వం నుండి ఇల్లు మంజూరు చేయాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

## మొక్కలు నాటిన సీఐ స్వామి..



**కరీంనగర్, తిమ్మాపూర్ సెప్టెంబర్ 04 (అక్షరం న్యూస్)** తిమ్మాపూర్ మండలం ఇందిరానగర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో తిమ్మాపూర్ సీఐ స్వామి బుధవారం ఉదయం మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉత్తమ పౌరులుగా ఎదిగి గ్రామానికి, జిల్లాకి మంచి పేరు తేవాలని సూచించారు.మాజీ సర్పంచ్ కాటిక వినోద మాట్లాడుతూ..ప్రభుత్వ ఆస్తులైన పాఠశాల గ్రామ పంచాయితీలను గ్రామీణ యువత కాపాడుకోవాలని కోరారు..ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాకములు, గ్రామ పెద్దలు రోడ్ల రమేష్, గంగిపెల్లి బాబు, దొంత శంకర్, అందె సంపత్, గ్రామ మహిళా సంఘ అధ్యక్షురాలు ఏలుక కళావతి, అలువాల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# సాయం చేయడానికి వెళ్లిన వారిపై దాడి అప్రజాస్వామికమైన చర్య

### కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /సెప్టెంబర్ -04(అక్షరం న్యూస్ )**

వరదలతో ఇబ్బంది పడుతున్న ఖమ్మం ప్రజలను బీఆర్ఎస్ పార్టీ పక్షాన కలిసి నిత్యవసర సరుకులు, ఆర్థిక సహాయం అందించడానికి వెళ్లిన మాజీ మంత్రి హరీష్ రావు సబితాఇంద్రారెడ్డి , జగదీశ్వర్ రెడ్డి , అజయ్ కుమార్ లు ఉన్న వాహనాన్ని అడ్డుకొని, రాళ్లతో దాడి చేసిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల తీరు అప్రజాస్వామికమైన చర్య అని దాడిని ఖండిస్తున్నామనికేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్ ముస్తాబాద్ , బీఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులు శీలం స్వామి లు అన్నారు. బుధవారం ముస్తాబాద్ మండల కేంద్రంలోని పాత్రికేయుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల కష్టాలను తెలుసుకునేందుకు వెళ్లిన బీఆర్ఎస్ నాయకులపై దాడులకు తెగబడటం సిగ్గుచేటని ఘాటుగా విమర్శించారు. ఈ దాడికి ముఖ్యమంత్రి సహా కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. బీఆర్ఎస్ కు ఇలాంటి దాడులు కొత్త కాదని%ౌ%గతంలో తెలంగాణ కోసం ఇలాంటి ఎన్నో దాడులను ఎదుర్కొన్నరాని . కాంగ్రెస్ ఎన్ని దాడులు చేసిన సరే ప్రజలకు అండగా ఉండే విషయంలో వెనక్కి తగ్గేదే లేదని స్పష్టం చేశారు. భారీ వర్షాలు, వరదలతో ప్రజలు సమమతమవుతుంటే ప్రజలను గాలికి వదిలేసి ప్రతిపక్షాల మీద దాడులు చేస్తుండటం కాంగ్రెస్ చేతగాని తనమన్నారు. ప్రజలు అన్ని విషయాలు గమనిస్తున్నారని సరైన సమయంలో ఈ కాంగ్రెస్ పార్టీకి కచ్చితంగా బుద్ధి చెబుతారని అన్నారు

ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కంచం నర్సింలు, ఎండి జహంగీర్, కోడె శ్రీనివాస్, కేటీఆర్ సేన ముస్తాబాద్ మండల అధ్యక్షుడు వంగూరి దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# మిర్చి పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 30 వేల రూపాయలు పరిహారం ఇవ్వాలి...

### జడ సత్యనారాయణ ఏఐకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు...




**మహబూబాబాద్ /గార్ల /సెప్టెంబర్ 4/అక్షరం న్యూస్...**

గత మూడు రోజులుగా రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల వలన రైతాంగం కుదేలై పోయిందని,లక్షలాది ఎకరాలు తీవ్రంగా నష్టపోవడం జరిగిందని దీనికి ప్రభుత్వం నిర్వహించిన నష్టపరిహారం సరిపోదని ఎకరం నష్టపోయిన మిర్చికి 30 వేల రూపాయలు,పత్తి, వరికి 25000 ఇవ్వాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జడ సత్యనారాయణ అన్నారు. చనిపోయిన పాడిపశువులకు 75 వేలు,మేకలు గొర్రెలకు పదివేల చొప్పున ఇవ్వాలని అన్నారు. రాష్ట్రంలో 31 మంది చనిపోయారని వీరికి ఎక్స్గ్రేషియా 25 లక్షలు ఇవ్వాలని అన్నారు. గార్ల మండలంలో భారీ వర్షం వలన నష్టపోయిన పంటలను ఏఐకేఎంఎస్ బృందం పరిశీలన చేసింది. అనంతరం ముత్తి తండలో ఇస్లావత్ రాందాస్ ఎకరం మిర్చి పంట వర్షం కారణంగా నష్టపోయిందని,మొక్క కు 90 పైసలు చొప్పున 16 వేల మొక్కలు వేశారని,పేపర్ ఖర్చు 12,000 కూలీలకు 30 వేలు,డిఏపి కట్టలకు 5600 ఖర్చు చేయడం జరిగిందని అన్నారు. మండలంలో అనేక గ్రామాల్లో వరి, పత్తి,మిర్చి పంటలు నష్టం జరిగిందని వ్యవసాయ అధికారులు వెంటనే స్పందించి గ్రామాల కు వెళ్లి నష్టపోయినటువంటి పంటను అంచనా వేసి పరిహారం ఇవ్వాలని జడ సత్యనారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో కమల, బావుసింగ్,భద్రు,శంకర్,బిచ్చ, తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడలో అన్నదాన సత్రం నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలి....!

### -ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్. -స్థలాన్ని పరిశీలించిన విప్, కలెక్టర్.



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, సెప్టెంబర్ - 04 (అక్షరం న్యూస్):**

ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి సన్నిధిలో అన్నదానం సత్రం నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశించారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలోని శివార్చన మండపం వద్ద సత్రం నిర్మాణానికి స్థలాన్ని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఆలయ ఈఓ వినోద్ రెడ్డితో కలిసి బుధవారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడారు. బీసీ అండ్ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, తాను ఇటీవల స్వామి వారి దర్శనం సందర్భంగా చేసిన ప్రకటనలో భాగంగా బుధవారం రోజు స్థల పరిశీలన చేశామని తెలిపారు. రాజన్న భక్తులకు సులభంగా వేగంగా దర్శనం, వసతి ఇతర సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. బ్రేక్ దర్శనం అమలు చేస్తునామని తెలిపారు. అలాగే భక్తులకు నిత్యం అన్న దానం అందేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. రోజు 15,000 మంది భోజనం చేసేలా భవనాన్ని నిర్మించేలా ప్రతిపాదనలు రూపొందించాలని, ఈ శనివారం లోగా అందజేయాలని అధికారులను ఆదేశించారు. ఇక్కడ ఈఈ రాజేష్, డీఈ రఘునందన్,ఆలయ ఈవో వినోద్ రెడ్డి ఈ ఈ రాజేష్ డి ఈ రఘునందన్ ప్రోటోకాల్ పర్యవేక్షకులు అశోక్, ఎడ్ల శివ సాయి తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబం కు ఆర్థిక సాయం అందజేసిన కనమేని చక్రధర్ రెడ్డి



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /సెప్టెంబర్ -04(అక్షరం న్యూస్ )**

ముస్తాబాద్ మండలం ఆవునూరు గ్రామానికి చెందిన రైతు బత్తుల మల్లేశంకు చెందిన గొర్రెలు మంగళవారం రోజున కురిసిన వర్షానికి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో షాక్ తగిలి మృతి చెందడం తో వారి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కనమేని చక్రధర్ రెడ్డి పరామర్శించారు. వారి కుటుంబం కు ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. వారి కుటుంబం కు ఆర్థిక సహాయం అందచేసారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి గుండం నర్సయ్య , ఏనుగు వేణు గ్రామానికి చెందిన నాయకులు పాల్గొన్నారు

# రాష్ట్రంలో విద్యారంగ పరిస్థితి దయనీయంగా మారింది

### ఏబీవీపీ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్



**పెద్దపల్లి టౌన్ సెప్టెంబర్ 04 అక్షరం న్యూస్**

పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ లను వెంటనే విడుదల విడుదల చేయాలని గురుకుల మరియు సంక్షేమ హాస్టల్లో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు ఏబీవీపీ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ పెద్దపల్లి శాఖ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఏబీవీపీ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు గడుస్తున్న కనీసం విద్యారంగానిపై చిత్తశుద్ధి లేదని తెలంగాణలో మద్యానికి మంత్రి ఉన్నాడు గాని విద్యారంగానికి మంత్రిని కేటాయించుకోలేని దుస్థితికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దిగజారిపోయిందని గత పాలనలో పదేళ్ల విద్యార్థులు నిరుద్యోగులు అనేక ఇబ్బందులకు గురవుతే ఇప్పుడు వచ్చినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం విద్యార్థులను పట్టించుకోవడం లేదన్నారు విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించిందని ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 8500 కోట్లు ఫీజు రీయంబర్స్మెంట్ స్కాలర్షిప్లు పెండింగ్లో ఉన్నాయని వీటిని వెంటనే విడుదల చేయాలని స్కాలర్షిప్ రాని కారణంగా విద్యార్థులు ఉన్నత చదువులకు వెళ్లాలంటే సర్టిఫికెట్ విషయంలో ప్రైవేట్ ప్రభుత్వం కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు అనేక రకాల ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు ఫీజులు చెల్లిస్తేనే సర్టిఫికెట్ ఇస్తామని కళాశాల యాజమాన్యాలు విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం మొద్దునిద్ర వీడి పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లను ఫీజు రేంబర్స్మెంట్లను విడుదల చేయాలి డిమాండ్ చేశారు అదేవిధంగా జిల్లాలో సంక్షేమ హాస్టల్లో కనీసం మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని అలాగే మెస్ చార్జీల విషయంలో మూడు నుంచి ఏడోవ తరగతి వరకు 950 రూపాయలు ఏడవతరగతి నుంచి ఇంటర్ వరకు 1100 రూపాయలు అంటే రోజుకు 42నుండి50 రూపాయలతో ఏ విధంగా మూడు పూటలు నాణ్యమైన ఆహారం అందిస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు

రేషన్ మొదలు అన్ని వస్తువుల్లో కల్తీ నాణ్యత లేని ఆహారం నీళ్లు చారు పురుగులు అన్నంతో గడిచిన ఏడు నెలలలో పదుల సంఖ్యలో విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని ఆరోపించారు 500 మందికి పైగా విద్యార్థులు అస్వస్థతకు గురై ఆసుపత్రి పాలైన ప్రభుత్వం కనీసం విచారణ చేపట్టకపోవడం శోచనీయం అన్నారు ఇప్పటికైనా మాయమాటలు ఆపి సంక్షేమ హాస్టల్లో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శిథిలావస్థలో ఉన్నాయని కనీసం మౌలిక వసతులు లేని పరిస్థితి నెలకొందని మరోవైపు ఇంజనీరింగ్ కళాశాలలో ఇష్టానుసారంగా "%దీ%"కేటగిరి పేరుతో లక్షలు వసూళ్లు చేస్తూ వ్యాపారం చేస్తున్న ఈ ప్రభుత్వం నిద్రమత్తు వదలడం లేదని అన్నారు ప్రభుత్వం ఇప్పటికైనా మొద్దు నిద్ర వదిలి విద్యరంగ సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో అనేక రకాల ఉద్యమాలకు శ్రీకారం చుడతామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జోనల్ ఇంచార్జ్ దినేష్ నాయకులు శశాంత్ సాయి చరణ్ శివనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# అధిక వర్షాలకు ఉద్యాన పంటల్లో జాగ్రత్తలు తీసుకోవాలి

### బి కొండ లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో అవగాహన

**పెద్దపల్లి రూరల్ సెప్టెంబర్ 4 అక్షరం న్యూస్**



ప్రస్తుతం కురుస్తున్న అధిక వర్షాల వల్ల పంటల సంరక్షణకు చేపట్టాల్సిన యాజమాన్యం పద్ధతుల గురించి కృషి కి విజ్ఞన కేంద్రం రామగిరిఖిల్లా శాస్త్రవేత్తలు వివరించారు. భారీ వర్షాలు కురిసిన ప్రాంతాలలో పొలం నుండి మురుగు నీటిని తీసివేయాలి. రాబోవు రెండు రోజులలో తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున కూరగాయ తోటల్లో పంట పొలాల్లో మందులను పిచికారి చేయడం తాత్కాలికంగా వాయిదా వేయాలి. లేత తోటల్లో చనిపోయిన మొక్కలను తిరిగి నాటుకోవాలి. నేలను వెంటనే సాగు చేసినట్లయితే అధికంగా ఉన్న తేమ త్వరగా ఆరుతుంది. కూరగాయ పంటల్లో తీసుకోవలసిన జాగ్రత్తలుపడిపోయిన మొక్కలను జాగ్రత్తగా నిలబెట్టి మొదలు దగ్గర మట్టిని ఎగదోయాలి. మొక్కలకు సరిపోయినంత ఆకులు, కొమ్మలతో ఉన్నట్లయితే 0.3 శాతము 13-0-45 (నీటిలో కరిగే ఎరువు మల్టీ-కే) లేదా 2 శాతం ద్రావణాన్ని రెండు మూడుసార్లు మొక్క తడిచేట్లుగా వారం రోజుల వ్యవధిలో పిచికారి చేసుకోవాలి. కూరగాయ పంటలు కొత్తగా విత్తిన లేదా నాటినట్లయితే వాటిని తీసి వేసి మరల నాటుకోవాలి.మిరప, వంగ, టమాటమిరప, వంగ, టమాట పంట నాటిన మొదలు నిరవధిక వర్షాల వల్ల పంట పెరుగుదల సరిగా లేకపోవడం మొక్కలు వాడి చనిపోవడం (ఎండు తెగులు), అధిక వర్షాల వలన కూరగాయ పంటలలో అంత్రక్నోస్ ఆకుమచ్చ తెగులు సూక్ష్మ పోషక లోపాలు కాయ కుళ్ళు వంటి లక్షణాలతో పంట నష్టం గమనించడం జరిగింది. టమాట, వంగ, ఎండుమిర్చి నారు దశలో కూడా అధిక వర్షాలకు గురై నారుకుళ్ళు, కాలర్ రాట్ ఆకుమచ్చ తెగులుకు గురైనది. ఈ నారును మొక్కలు శుద్ధి చేయకుండా ప్రధాన పొలంలో నాటినప్పుడు తెగుళ్ళ సమస్య వర్షాల వల్ల ఎక్కువై ఇంకా నష్టం జరిగింది.పంట శాఖీయ దశలో ఉంది. ఎండు తెగులు సోకిన మొక్కలు గమనించిన వెంటనే కాపర్ ఆక్సి క్లోరైడ్ 600 గ్రాములు ం ప్లాంటా మైసిన్/ స్ట్రెప్టోమైసిన్ 20-50 గ్రా. లను 200 లీటర్ల నీటిలో కలిపిన ద్రావణాన్ని మొక్కల వేరు బాగా తడిచేలా మొదళ్ళలో పోసుకోవాలి. 5-6 రోజులకు రెండవసారి కర్బెండజిమ్ం మంకోజాబ్ 400గ్రా. ం ప్లాంటా మైసిన్ / స్ట్రెప్టోమైసిన్ 20-50 గ్రా. లను 200 లీటర్ల నీటి మోతాదు చొప్పున కలిపి మొక్క వేర్లు తడిచేలా మొదళ్ళలో పోయాలి. పైన సిఫారసు చేసిన శిలీంద్ర నాశినులను మొక్క ఆకులు బాగా తడిచేలా కూడా పిచికారి చేయాలి.పొలంలో ఏమాత్రం నీరు నిల్వ ఉండకుండా కాలువలు చేసి త్వరగా బయటకు తీసివేయాలి.పడిపోయిన మొక్కలను జాగ్రత్తగా నిలబెట్టి మొదలు దగ్గర మట్టిని ఎగదోయాలి.మిరప మొక్కలు భూమిలో ఎక్కువ తేమ ఉన్నప్పుడు వేర్ల ద్వారా పోషకాలను తీసుకోలేవు భూమిలోని పోషకాలు వర్షపు నీటిలో కొట్టుకుపోవడం వల్ల పోషక లోపాలు ఏర్పడతాయి. దీనిని భర్తీ చేయడానికి పాలీఫీడ్ (19:19:19) 5 గ్రా. మరియు మైక్రో న్యూట్రియంట్స్ మిశ్రమం (%ఖీ%-6) 5 గ్రా. లను లీటర్ నీటికి కలిపి 2 సార్లు పిచికారి చేయాలి.నారు కుళ్ళు తెగులు నివారణకు 3 గ్రాముల కాపర్ ఆక్సి క్లోరైడ్ మందును నీటిలో కలిపి నారుమడి మొత్తం తడిచేలా చేయాలి. ఈ సమయంలో వేరు కుళ్ళు తెగులు వచ్చే అవకాశం ఉంది కావున కాపర్ ఆక్సి క్లోరైడ్ 3 గ్రాములు లేదా కార్బన్డిజం 2 గ్రాములు లీటర్ నీటి కలుపుకొని మొక్కల మొదలలో వేరు భాగం తడిచేట్టు పోయాలి.ఆకులపై మచ్చలు మరియు కాయకుళ్లు గమనించిన వెంటనే ప్రొపినెబ్ 3 గ్రా. /లీటర్ (లేదా) ప్రొపికొనజోల్ 1 మి.లీ/లీ. లేదా అజాక్సిస్ట్రోబిన్ 1 గ్రా./లీ. లేదా నెటివో 0.5గ్రా. /లీ. కలిపి పైన పిచికారి చేయాలి.తేమ వాతావరణం వలన మిర్చిలో పొగాకులద్దె పురుగు ఆశించే అవకాశం ఉంది. దీనిని గమనించిన వెంటనే ప్రొఫెనోపాస్ 2 మి.లీ./లీ. లేదా ఇమామెక్టిన్ బెంజోయేట్ 0.4గ్రా./లీ. లేదా కొరాజిన్ 0.3 మి. లీ./లీ. కలిపి పిచికారి చేయాలి.సాళ్ళ మధ్య అంతర కృషి చేసి, మొక్క మొదళ్లలో మట్టిని ఎగదోయాలి. దీనివల్ల మొక్కలు పడిపోకుండా ఉంటాయి. మరియు భూమిలో తేమ త్వరగా ఆరి, వేర్లకు గాలి ప్రసరణ జరుగుతుంది.ముంపుకు గురైన పొలాల్లో నత్రజని, ఇనుప దాతు లోపం వస్తాయి కాబట్టి ఎకరాకు 30 కిలోల యూరియా 15 కిలోల మూరేట్ ఆఫ్ పొటాష్ అదనంగా వేయాలి ఇనుపదాతు లోప నివారణకు 5 గ్రాముల అన్నబేది ం1 గ్రాము నిమ్మ ఉప్పు లీటర్ నీటికి చొప్పున కలిపిన ద్రావణాన్ని పిచికారి చేయాలి.ఆకు మచ్చ తెగుళ్లు ఆశిస్తాయి కాబట్టి లీటర్ నీటికి 1మిల్లీలీటరు ప్రాఫికోనజోల్ మందును 15 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి.పూల తోటలుమొక్కలపై 2 శాతం యూరియా లేదా 1 శాతం 13-0-15 (నీటిలో కరిగే ఎరువు మల్టీ-కే)ను రెండు మూడు సార్లు పిచికారి చేయాలి.ఆకుమచ్చ తెగులు నివారణకు ప్రోపికోనజోల్ 1 మిల్లీలీటరు లీటర్ నీటి కలిపి వారం రోజులు వ్యవధిలో 1-2 పర్యాయాలు పిచికరి చేయాలి.కోతకు సిద్ధంగా ఉన్న పువ్వులను వీలైనంత త్వరగా కోసుకోవాలి. పువ్వులను కోసిన తర్వాత మార్కెట్కు పంపేలోపు వాటిని తాత్కాలికంగా బాగా గాలి, వెలుతురు వచ్చే ప్రదేశంలో నిలువ చేయాలి.లివలైనంత త్వరగా పువ్వులను మార్కెట్కు పంపాలి.మామిడి తోటల్లో తీసుకోవలసిన జాగ్రత్తలులేత తోటలలో వాలిపోయిన మొక్కలను సరిచేసి, మట్టిని ఎగదోసి, కర్రతో ఊతమివ్వాలి తరువాత 19:19:19 (నీటిలో కరిగే పాలిఫీడ్) ఎరువును 5 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. అలాగే మొక్క చుట్టు 3 గ్రాములు లీటర్ నీటికి కాపర్ ఆక్సి క్లోరైడ్ కలిపిన మందు ద్రావణాన్ని వేళ్లలో ఇంకెలా పొయ్యాలి.గాలులకు విరిగిపోయిన చెట్ల కొమ్మలను కత్తిరించిన చివర్లకు కాపర్ ఆక్సి క్లోరైడ్ పేస్టులా చేసి పూయాలి లేదా కాపర్ ఆక్సి క్లోరైడ్ 3 గ్రాములు లీటర్ నీటికి చొప్పున కలిపి పిచికారి చేయాలి.వేళ్ళతో సహా చెట్లు పడిపోయినట్లయితే పూర్తిగా తీసివేయాలి. ఐదు సంవత్సరాల లోపల ఉన్న చెట్లను తోటల యొక్క పరిస్థితిని బట్టి తిరిగి నాటుకోవాలి లేదా మొదలు చుట్టూ మట్టిని ఎగదోసి మొక్క కదలకుండా ఊతం ఇవ్వలీ. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎ శ్రీనివాస్, పిసి హెడ్, డాక్టర్ కిరణ్ పిల్లి మృత్తిక శాస్త్రవేత్త, భీమిశెట్టి భాస్కరరావు, ఉద్యాన శాస్త్రవేత్త, డాక్టర్ వెంకన్న సశ్య రక్షణ శాస్త్రవేత్త, డాక్టర్ వినోద్ కుమార్, విస్తరణ శాస్త్రవేత్త పాల్గొన్నారు.

# బయ్యారం పెద్దచెరువు లోతట్టు గ్రామాల రైతులను ఆదుకోవాలి...

### గౌని ఐలయ్య సిపిఐ (ఎం -ఎల్ )న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి...



**మహబూబాబాద్ /బయ్యారం/సెప్టెంబర్ 4/అక్షరం న్యూస్...**

జలదిగ్బంధంలో ఉన్న బయ్యారం చెరువు లోతట్టు గ్రామాలైన కాచనపల్లి, కిష్టాపురం, మొట్లగూడెం, మూల పోచారం, రామన్నగూడెం కొత్తగూడెం, లింగగిరి, చుంచు బంధం, కోయగూడెం, సుద్దరేవు, కంబాలపల్లి తదితల గ్రామాల రైతుల పంట పొలాలన్నీ గత ఆరు రోజులుగా నీట మునిగి ఉన్నాయని, పంట నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య కోరారు.మహబూబాబాద్ జిల్లా, బయ్యారం మండలాల పరిధిలోని మూలపోచారం, కాచనపల్లి, మొట్లగూడెం, కిష్టాపురం గ్రామాలలో నీట మునిగిన పంట పొలాలను పార్టీ కార్యకర్తలతో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా గౌని ఐలయ్య మాట్లాడుతూ, బయ్యారం మండలంలో వేలాది ఎకరాల పంట భూములు నీట మునిగి ధ్వంసం అయ్యాయని, పందిపంపుల వాగు, ఉమ్మలేరు, అలిగేరు, పాకాల ఏరు పరిసర పంటచేలు కోతకు గురై వందల ఎకరాల్లో ఇసుక మేటలు వేశాయని అన్నారు.ముఖ్యమంత్రి ఎకరానికి పదివేలు పంటనష్టం ప్రకటించారని, ఇప్పటికే ఎకరానికి 20వేలకు పైగా పెట్టుబడి పెట్టిన వరి రైతులకు ఇది ఏమాత్రం సరిపోదని, ఎకరానికి 25 వేల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాల్లో తిరిగి సమగ్ర పంట నష్ట వివరాలను నమోదు చేయాలని,పంట నష్టం జరిగిన వారందరికీ పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. గత వారం రోజులుగా వర్షాలు వరదలతో ప్రజలు సతమతమవుతున్నా ఇంతవరకు అధికారులు ఎవరు గ్రామాలకు రాలేదని, పంట నష్టం వివరాలను సేకరించలేదని ఆయన అన్నారు. పంట నష్టం అంచనాను పారదర్శకంగా నమోదు చేయాలని నష్టపోయిన రైతులందరికీ పరిహారం అందకపోతే ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు. పంట నష్టాన్ని పరిశీలించిన బృందంలో ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి మాదం శెట్టి నాగేశ్వరరావు, పార్టీ మండల నాయకులు కొదుమూరి నాగేశ్వరరావు, బొమ్మల చిట్టిబాబు లతోపాటు స్థానిక కార్యకర్తలు అలెం వెంకటేశ్వర్లు, చాట్ల రాజు, బొమ్మెల నారాయణ, బచ్చల ఎర్రయ్య, తాటి రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## బఫర్ జోన్ ఎఫ్టీఎల్ లో నిర్మించిన ప్రహరీగోడ కూల్చివేత



**పెద్దపల్లి టౌన్ సెప్టెంబర్ 04 అక్షరం న్యూస్**

పెద్దపల్లి జిల్లా కలెక్టర్ శ్రీ కోయశ్రీ హర్ష ఆదేశాల మేరకు పెద్దపల్లి ఆర్డీఓ ల్యాండ్ సర్వేర్ జిల్లా ఇరిగేషన్ అధికారులు మరియు మున్సిపల్ శాఖ వారు సంయుక్తంగా బంధంపల్లిలోని చెరువును బఫర్ జోన్ ఎఫ్టీఎల్ గా గుర్తించి బఫర్ జోన్ లో రెండు రేకుల షెడ్లు మరియు అక్రమ వెంచర్ గుర్తించడాం జరిగింది అట్టి అక్రమ వెంచర్ యొక్క ప్రహరీ గోడను జేసీబీతో తొలిగించడం జరిగింది ఎవరు కూడ బఫర్ జోన్ మరియు ఎఫ్టీఎల్ లో అక్రమ నిర్మాణాలు చేపట్టకూడదని అధికారులు హెచ్చరించారు

## జాతీయస్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించిన... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష




**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్-4 అక్షరం న్యూస్**

గత నెల ఆగస్టు-25న కరీంనగర్ లోని రెవెన్యూ గార్డెన్ లో బ్రూస్ లీ మార్షల్ ఆర్ట్స్ కుంగ్ ఫు అకాడమీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలలో పెద్దపెల్లి జిల్లాకు చెందిన తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాల చెందిన (13) మంది విద్యార్థినిలు మరియు క్రీ సెంట్ హై స్కూల్ కు చెందిన 3గురు బాలురను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అభినందించారు. ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరచడానికి దోహదపడ్డ మంకీ ఫిస్ట్ కుంగ్ ఫు అకాడమీ మాస్టర్ జి సతీష్, ను ప్రత్యేకంగా అభినందించారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి, ఫిజికల్ డైరెక్టర్ శిరీష, క్రీసెట్ స్కూల్ ప్రిన్సిపాల్ కే మధు పి ఈ టి మోహన్, పాల్గొన్నారు.

## నూతన ఎస్సైగా వివేక్ బాధ్యతలు స్వీకరణ



**కరీంనగర్, తిమ్మాపూర్ సెప్టెంబర్ 04 (అక్షరం న్యూస్)**

తిమ్మాపూర్ మండలం ఎల్ఎండి సబ్ ఇన్స్పెక్టర్ గా టి.వివేక్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు, జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. రాబోయే గణేష్ ఉత్సవాలు శాంతియుతంగా నిర్వహించుకోవాలని మండల ప్రజలకు తెలియజేశారు. పోలీస్ సిబ్బంది నూతన ఎస్సైకి శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ ఇదివరకు పని చేసిన ఎస్సై బి.చేరాలు కరీంనగర్ మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ కు బదిలీపై వెళ్లారు.

## వర్షపు నీరు నిలువకుండ మరమ్మతు పనులు చేపట్టాలి



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్), సెప్టెంబరు 4:**

మండల కేంద్రంలో అంగడి నిర్వహించే రోడ్డుపై వర్షపు నీరు నిలువకుండ మరమ్మతు పనులుచేపట్టాలని డిమాండ్ చేస్తు సీపీఎం నాయకులు బుధవారం రోడ్డుపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు రాపర్తి రాజు మాట్లాడుతూ రోడ్లపై వర్షపు నీరు నిలువకుండ చూడాలని, దోమలతో విష జ్వరాలబారిన పడకుండ ప్రజలను కాపాడాలని, అధికారులు వెంటనే స్పందించి పనులు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కార్యక్రమంలో కుమ్మరికుంట్ల దాసు, పొదలనాగరాజు, గంగాపురం మహేందర్, కడారి ఐలయ్య, అంజనేయులు, సాంబరాజు, బిక్షపతి, యాదగిరి, వెంకన్న తదితరులుపాల్గొన్నారు.

## ముంపు ప్రాంతాలలో స్వయంగా పర్యటించి, పరిస్థితులను పర్యవేక్షించిన ..

### పోలీస్ కమిషనర్ సునీల్ దత్



**ఖమ్మం/తల్లాడ సెప్టెంబర్ 4 (అక్షరంన్యూస్)**

మున్నేరు వరద ప్రభావిత ముంపు ప్రాంతాల్లో రెండవ రోజు ముమ్మరంగా కొనసాగుతున్న 525 మంది ట్రైనీ కానిస్టేబుళ్ల సహాయక చర్యలు వర్షాల వరద ఉద్ధృతి తగ్గడంతో చురుగ్గా సాగుతున్న పారిశుద్ధ్య పనులు.. ఇళ్లలోకి భారీగా చేరిన బురదను వాటర్ ట్యాంకర్ల ద్వారా తొలగింపు. రోడ్లపై విరిగి పడిన విద్యుత్ స్తంభాలు తొలగించి పునరుద్ధరణ పనులు వేగవంతం చేస్తున్న పోలీసులు. వరద బాధితులకు అండగా ధంసాలపూరం, శ్రీనివాస్ నగర్, ప్రకాశ్ నగర్, రాజీవ్ గృహకల్ప, జలగం నగర్, కవిరాజ్ నగర్, బొక్కలగడ్డ ముంపు ప్రాంతాలలో స్వయంగా పర్యటించి పరిస్థితులను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పర్యవేక్షించారు.

# జిల్లాలో ప్రమాదకర స్థాయిలో పొంగి పొర్లుతున్న చెరువులు, వాగులు...

### వాగులు, చెరువులు చూసేందుకు ప్రజలేవరు వెళ్లవద్దు...పోలీస్ కమిషనర్

**ఖమ్మం/ తల్లాడ సెప్టెంబర్ 4 (అక్షరంన్యూస్)**

జిల్లా వ్యాప్తంగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు వాగులు, వంకలు, చెరువులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయని, వాటిని చూసేందుకుప్రజలేవరు బయటకు రావద్దని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ విజ్ఞప్తి చేశారు. గత ఐదు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు పట్టణాలతో పాటు గ్రామ పంచాయతీల పరిధిలో చిన్న, పెద్ద చెరువులు,వాగులు ప్రమాదకర స్థాయిలో నిండి పొంగి పొర్లుతున్నాయని చెరువులు, వాగులు, వంకలు చూసేందుకు ప్రజలు అధిక సంఖ్యలో వెళ్తున్నారని, సెల్ఫీ ఫోటోల మోజులో నీటి ప్రవాహంలో పడే ప్రమాదాలు వున్నాయని అన్నారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా భారీ వర్షం కురిసే ఆవకాశం వున్న నేపథ్యంలో చెరువులు, వాగులు, మున్నేరు ప్రాంతాలకు ప్రజలు వెళ్లవద్దని సూచించారు. అదేవిధంగా లోతట్టు ప్రాంతాలు ప్రజలు మరింత అప్రమత్తంగా వుండాలని అన్నారు. వర్షాలకు వాగులు ఉగ్రరూపం దాల్చడంతో పలు గ్రామాలలో చెరువులు నిండి ప్రమాదకర స్దాయిలో వున్నాయనే విషయాన్ని గ్రామీణ,పట్టణ ప్రజలు గ్రహించి అటువైపు వెళ్లకుండా వుండాలని సూచించారు.




# మండల మహిళా సమాఖ్య నూతన కమిటి ఎన్నిక



**నాగర్ కర్నూల్ /తెల్కపల్లి /సెప్టెంబర్ 4( అక్షరం న్యూస్ )**

తెలకపల్లి మండల మహిళా సమాఖ్య సర్వసభ్య సమావేశం బుధవారం శ్రీ శక్తి భవనం లో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం లోమండల పరిధిలోని 32 గ్రామ సంఘాలకు అధ్యక్ష కార్యదర్శులకు గాను 22 గ్రామ సంఘాలు హాజరు కావడం జరిగింది. ఈ సమావేశంలో నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది.మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలుగా అర్చన జమిస్తాపూర్ . కార్యదర్శిగా రేణుక దాసుపల్లి కోశాధికారిగా .అమృత ఆలేరు ఉపాధ్యక్షురాలుగా బాలచ్చమ్మ గోలగుండం సహాయ కార్యదర్శిగా గాయిత్రి గట్టునెల్లికుదురు ను ఎన్నుకోవడం జరిగింది రాబోవు భవిష్యత్తులో మండల సమాఖ్య ఏ గ్రేడ్ లో కొనసాగేటట్లు చేస్తామని అర్చన తెలిపారు మహిళా శక్తి పథకంలో వివిధ రంగాలకు సంబంధించిన పలు పథకాలను ఏపీఎం నిరంజన్ వివరించారు మహిళా శక్తిలో భాగంగా .1). డైరీ .2).బ్యాక్ అండ్ పౌల్ట్రీ. రాజశ్రీ కోళ్ల పెంపకం 3). మదర్ యూనిట్. చిన్న కోడి పిల్లలను తయారు చేయుట 4). మీసేవ.5)). క్యాంటీన్. 6).స్టిచ్చింగ్ సెంటర్ 7)న్యూ ఎంటర్ప్రైజెస్ 8)సోలార్ యూనిట్ 9).ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ 10) కస్టమర్ హై రింగ్స్ సెంటర్ (ట్రాక్టరు) 11).ఈవెంట్ మేనేజ్మెంట్ .12). మిల్క్ పార్లర్ .13) ప్లాస్టిక్ వేస్టేజీకి సంబంధించిన. యూనిట్. .14) మొబైల్ ఫిష్ రిటైల్ షాప్ వంటివి ఈ మహిళా శక్తి పథకంలో 14 ఉన్నవి ఈ 14న గ్రౌండ్ చేయాలి ఇందులో మదర్ యూనిట్ వట్టిపెల్లి గ్రామ సంఘంలో లలిత ఎంపిక చేయడం జరిగింది. తర్వాత బ్యాక్ అండ్ పౌల్ట్రీ కోళ్ల పెంపకం రాజశ్రీ జాతికి సంబంధించిన వి తీసుకుని 80 మంది మహిళా సభ్యులు గుర్తించడం జరిగింది. న్యూ ఎంటర్ప్రైజెస్లో 234 మందిని వివిధ జీవనోపాదుల కొరకు తీసుకొని బ్యాంకులు కేజీ శ్రీనిధి సిఐఎఫ్ వంటి స్కీమ్ లో రుణాలు తీసుకొని గ్రౌండింగ్ చేయుటకు ముందుకు వస్తున్నారు ట్రాక్టర్ సహాయంతో పేద మహిళలకు అతి తక్కువ ధరకు వ్యవసాయ పనులు చేసుకొనుటకు అనుకూలంగా అందరూ ఉపయోగించుకోగలరు ట్యాంక్ లింకేజీ మన మండల టార్గెట్ 603 సంఘాలకు 2223 కోట్ల రూపాయలు ఇవ్వడం జరిగింది. నేటికి 56 స్వయం సహాయక సంఘాలకు నాలుగు కోట్ల 97 లక్షల రూపాయలు ఇప్పించడం జరిగింది. ఏపీజీవీబీ తెలకపల్లి యందు 8 గ్రూపులకు 98 లక్షల రూపాయలు ఈరోజు గ్రౌండ్ చేయడం జరిగింది. వివో వి తెలకపల్లి మరియు పెద్దూరు బ్రాంచ్ ఐదు గ్రూపులకు 35 లక్షలు రుణాలు ఇప్పించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ నిరంజన్ సీసీలు సుజాత నిరంజన్ గ్రామ సంఘం అధ్యక్షురాలు కార్యదర్శులు సుగుణమ్మ రామచంద్రమ్మ రమాదేవి అలివేల శశికళ. సఖి. రాములమ్మ రేణమ్మ ఈశ్వరమ్మ మల్లమ్మ అకౌంటెంట్ శ్వేత పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిపై బురద జల్లడం మానుకోవాలి..

### కాంగ్రెస్ నేత పరికపల్లి శ్రీనివాస్



**ఖమ్మం/వైరా సెప్టెంబర్ 4 (అక్షరంన్యూస్)**

వరద బాధితులకు నేరుగా సాయం అందిస్తున్న సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ నాయకులు బురద జల్లడం మానుకోవాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు పరికపల్లి శ్రీనివాస్ మండిపడ్డారు. ఈ సందర్భంగా వరద బాధితులకు ప్రభుత్వం సహాయం అందించలేదంటూ బీఆర్ఎస్ నేతల విమర్శలపై ఆయన మాట్లాడుతూ... గత రెండు రోజులుగా సీఎం ప్రజల మధ్య ఉన్నారని అధికారులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ బాధితులకు భరోసా అందిస్తూ యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపడుతున్నారని తెలిపారు. విదేశాల్లో ఉండి బురద రాజకీయాలు చేయడం కేటీఆర్ మానుకోవాలని పరికపల్లి శ్రీనివాస్ హితువు పలికారు.

## శతాధిక వృద్ధురాలు పాపగంటి లక్ష్మి ను పరామర్శించిన..

### జిల్లా కాంగ్రెస్ నాయకులు పరికపల్లి శ్రీను

**ఖమ్మం/వైరా సెప్టెంబర్ 4 (అక్షరంన్యూస్)**



చిన్న మునగాల గ్రామానికి చెందిన శతాధిక వృద్ధురాలు పాపగంటి లక్ష్మి అకాల వర్షం తో పూరి గుడిసె కూలి పోవడం తో ఆమెను

జిల్లా కాంగ్రెస్ నాయకులు పరికపల్లి శ్రీను పరామర్శించారు. పునాటి బాబు పాపగంటి చిన్న బాబు ఈ సందర్భంగా పరిక పల్లి శ్రీను మాట్లాడుతూ వృద్ధాప్యం లో వున్న గుడిసె కూలిపోయిన లక్ష్మి నీ ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే రాందాస్ నాయక్

దృష్టికి తీసుకపోయి ఇందిరమ్మ ఇల్లు వచ్చేలా చేస్తామని త్వరలోనే ఎమ్మెల్యే పరామర్శిస్తారు కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని తెలిసి కొంత ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మురళి పాప కంటే అశోక్ ముత్తిలింగం ఏబేలు శ్రీకాంత్ కాంపల్లి చుక్కయ్యా అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు వాసవి బజన బృందం చేయుత ..



**ఖమ్మం/ వైరా సెప్టెంబర్ 4 (అక్షరంన్యూస్)**

ఖమ్మం వరద బాధితుల సహాయార్థం వైరా వాసవి నటరాజ భజన బృందం సభ్యులు 25 కేజీల బియ్యం, పాత బట్టలను వితరణ చేశారు. ఖమ్మం బివికె ట్రస్ట్ ద్వారా వరద బాధితులకు పంపిణీ చేయడానికి బుధవారం స్థానిక రామాలయంలో ఐద్వా వైరా పట్టణ కార్యదర్శి గుడిమెట్ల రజితకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏకధాటిగా కురిసిన భారీ వర్షాల వలన ఖమ్మం నగరంలోని మున్నేరు పొంగి వరద నీరు ఇళ్ళలోకి రావడం వలన సర్వం కోల్పోయి తీవ్రంగా నష్టపోయిన ప్రజలకు సహాయం చేయడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మదినేని సునీత, భజన బృందం అధ్యక్షురాలు నూకల అన్నపూర్ణ, మిట్టపల్లి మహాలక్ష్మి, వాసవి బజన బృందం సభ్యులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ భద్రాద్రి న్యాయ సేవాధికార సంస్థ




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ అక్షరం న్యూస్ /4 సెప్టెంబర్:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గత కొన్ని రోజుల నుండి కురుస్తున్న వర్షాల కారణంగా ముంపునకు గురైన పాల్వంచ మండలం ఉల్వనూరు గ్రామ వరద బాధిత కుటుంబాలకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ మరియు జిల్లా బార్ అసోసియేషన్, కొత్తగూడెం ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలకు వారం రోజులకు సరిపడ బియ్యం, కందిపప్పు, వంట నూనె, పసుపు, కారం, ఉల్లిగడ్డ, ఉప్పు తదితర నిత్యావసర సరుకులను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పాటిల్ వసంత్ బుధవారం 50 బాధిత కుటుంబాలకు అందజేశారు. వరద బీభత్సానికి సర్వం కోల్పోయిన బాధితులకు భరోసా కల్పించారు. ప్రభుత్వం నుంచి వరద బాధితులకు అందుతున్న సహాయ సహకారాలు, భోజనం మరియు ఇతర సహాయక చర్యల గురించి రెవిన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ మాట్లాడుతూ వరద బాధితులకు సకాలంలో నిత్యవసర సరుకులను అందజేయడం మానవధర్మమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ బి. రామారావు, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎ. సుచరిత, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి సాయిశ్రీ, మూడో అదనపు జూనియర్ సివిల్ జడ్జి శివ నాయక్, కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, ఎస్.డి. సాదిక్ పాషా, చీఫ్ లిగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వి.పురుషోత్తం రావు, డిప్యూటీ కౌన్సిల్ నిరంజన్ రావు, ఏపిపి ఎన్. లావణ్య న్యాయవాదులు పోసాని రాధాకృష్ణమూర్తి, అనుబ్రోలు రాంప్రసాదరావు, ఎస్.వి.రామారావు, జనపరెడ్డి గోపికృష్ణ, యాస యుగేందర్, వి.హరిప్రసాద్, పాల్వంచ తాసిల్దార్ జి.వివేక్, ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి, పాల్వంచ రూరల్ ఎస్సై జి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వర్ష ప్రభావిత ప్రాంతాల పరిశీలన..

### నష్టపోయిన ఇండ్లు, ఇతర వివరాల సేకరణ





**హనుమకొండ/భీమదేవరపల్లి/సెప్టెంబర్ 04(అక్షరం న్యూస్):**

ఇటీవల కురిసిన వర్షాలు భీమదేవరపల్లి మండలంలో తీవ్ర నష్టాన్ని కలిగించాయి. వాగులు, వంకలు, చెరువులు పొంగి పొర్లుతున్నాయి. మండలంలోని వర్ష ప్రభావిత ప్రాంతాలలో చెరువులు, వాగులు, కల్వర్టులు, పంటలను తహసీల్దార్ ప్రవీణ్ కుమార్ పరిశీలించారు. బుధవారం మండలంలోని ములుకనూరు, కొత్తకొండ, మల్లారం, ఒంటి మామిడి తండా తదితర గ్రామాల్లో పర్యటించారు. ఆయా గ్రామాల్లో ఇండ్లు కూలిపోయిన వారి వివరాలు సేకరించి, నష్టపరిహారం కోసం ప్రభుత్వానికి నివేదికలు పంపించినట్లు తెలిపారు. గత వారం రోజులుగా మండలంలో కురిసిన భారీ వర్షాలకు వివిధ పంటలకు నష్టం వాటిల్లింది. కాగా వ్యవసాయ అధికారులు పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించలేదని చెప్పారు. రైతు రుణమాఫీ దరఖాస్తులు స్వీకరణలో బిజిగా ఉన్నామని, రెండు రోజుల్లో వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటలను పరిశీలిస్తామన్నారు.

# కొల్లి నాగభూషణం ఇక లేరు..

## మృతదేహానికి ఘనంగా నివాళులర్పించిన పలువురు నేతలు




ఖమ్మం/ వైరా సెప్టెంబర్ 4 (అక్షరంన్యూస్)
కొనిజర్ల మండలం పెద్దగోపతి గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకులు కొల్లి నాగభూషణం గుండెపోటుతో మృతి చెందారు. వారి పార్థివదేహానికి నివాళులు అర్పించిన సిపిఐ జిల్లా నాయకులు బాగం హేమంత రావు, కాంగ్రెస్ జిల్లా నాయకులు పరికపల్లి శ్రీనివాస్, ఈ కార్యక్రమంలో మండల నాయకులు వేములకొంద రమేష్, ఏర్రబాబు, కాంగ్రెస్ యువత ఊటుకురి రంజిత్, పాపగంటి చిన్న బాబు, దొడ్డా బాబు, గుండ్ల జోగేశ్వరావు, బొడ్డు నరసింహరావు, తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి.

## కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం

### అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చేస్తాం.ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి




కొడకండ్ల,సెప్టెంబర్ 04(అక్షరం న్యూస్):
కొడకండ్ల మండల కేంద్రంలోని రైతు వేదిక ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణి కార్యక్రమానికి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కొడకండ్ల మండలానికి 81 మంది కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు మంజూరు అయిన 81లక్ష 9 వేల 396 రూపాయల విలువగల చెక్కులను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులను చేపడతామని,అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ నినాదమని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని ప్రజల అభీష్టం మేరకు అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తామని పేర్కొన్నారు.వ్యవసాయం దండగ కాదు,పండుగ అని రాష్ట్ర ప్రభుత్వం నిరూపిస్తున్నదని వెల్లడించారు. రైతును రాజు చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజాపాలన కొనసాగు తున్నదని అన్నారు.రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోందని తెలిపారు.రైతులకు ఇచ్చిన హామీ మేరకు దేశంలో ఎక్కడ లేని విధంగా 2లక్షల రూపాయలలోపు రైతు రుణ మాఫి జరుగిందనీ తెలిపారు. తెలంగాణలో 31 వేల కోట్ల రైతు రుణమాఫీ దేశచరిత్రలోనే రికార్డు అని స్పష్టం చేశారు.దేశవ్యాప్తంగా ఏ రాష్ట్రం కూడా ఇంతవరకు ఇన్ని వేల కోట్ల రూపాయలకు రైతుల కోసం కేటాయించలేదన్నారు.ఇది ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వం వల్లే సాధ్యం అయిందన్నారు.బారీవర్షాలకు పంటనష్టం వాటిల్లిన రైతులకు త్వరలోనే వ్యవసాయ,అధికారుల తో విచారణ జరిపించి,పంట నష్ట పరిహారం చెల్లిస్తామని,రైతులకు భరోసా ఇచ్చారు.వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,నియోజక వర్గ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ అభివృద్ధి పనులను చేపడుతూ అర్హులందరికీ పథకాలు అందిస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు,అధికారులు, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న వారికి సాయం చేయాలి

## -ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు...



భద్రాద్రి కొత్త గూడెంజిల్లా/కొత్తగూడెం/సెప్టెంబర్4/అక్షరం న్యూస్
ఆపదలో ఉన్న వారికి సాయం చేసే గుణం ప్రతి ఒక్కరు కలిగి ఉండాలని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. సీజనల్ వ్యాధులు, జ్వరాలతో కొత్తగూడెం ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సుమారు 150 మంది రోగులకు పాల్వంచ బాపూజీ నగర్ కు చెందిన యేసు కరుణ సువార్త మందిరం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో బ్రెడ్, పండ్లు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సేవా గుణాన్ని అలవర్చుకోవాలని అన్నారు. స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రోగులు సహకారం అందించడం పట్ల అభినందించారు. రానున్న రోజుల్లో మరిన్ని మంచి కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. సేవా తత్పరత ప్రేమ కరుణ తోటివారిపట్ల సహాయ గుణం కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి షేక్ సాబీర్ పాషా, వార్డు కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య ధర్మరాజు యూసఫ్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు ప్రభుదాస్, అడవికట్ల సురేష్, కొండ్లె రవి, పాస్టర్ సురేష్, కిరణ్, ఆర్.సంజీవ్ కుమార్, విజయ్, కాటయ్య మధు, శ్రీను , బబ్లు, దశరథ్ తదితరులు పాల్గొన్నారు

# వరద బాధితులకు ఆహార పొట్లాలు, నీళ్ల బాటిళ్లు, బిస్కెట్ పాకెట్స్ పంపిణీ చేసిన పల్లా కిరణ్..




ఖమ్మం/తల్లాడ సెప్టెంబర్ 4 (అక్షరంన్యూస్)
బుధవారం వరద బాధితులకు రెండో రోజు ఆహార పొట్లాలను నీళ్ల బాటిల్లను బిస్కెట్స్ ప్యాకెట్లనుఖమ్మం కార్పొరేషన్ పరిధిలో ఉన్న పంపింగ్ వెల్ రోడ్, రామన్న పేట, జలగం నగర్ , ధంసలాపురం , అగ్రహారం కాలనీ పద్మావతి నగర్ , మోతి నగర్ , బొక్కల గడ్డ , వెంకటేశ్వర నగర్ ప్రాంతాలలో నివసించే ప్రజలు వరదల్లో చిక్కుకొని పలు కష్టాలతో ఇబ్బంది పడుతున్న వారికి తమ వంతు సహాయంగా పల్లా కిరణ్ కుమార్ అధ్వర్యంలో ఆహార పొట్లాలు, నీళ్ల బాటిళ్లు, బిస్కెట్ ప్యాకెట్స్ పంపిణి చేశారు . ధైర్యం కోల్పోయిన వారికి మనోధైర్యాన్ని నింపి ఆసరాగా ఉంటానన్నారు. ప్రతి ఒక్కరూ తోటి వారిని ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మానవసేవే మాధవసేవ అన్నారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు ఉన్నారు.

# ప్రకృతి వైపరీత్యాలకు పరిహారం మార్పులు చేయాలి..

## ఎకరాకు 50 వేల రూపాయలు అందించాలి...తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు



ఖమ్మం/వైరా సెప్టెంబర్ 4 (అక్షరంన్యూస్)
నేలకొండపల్లి :- తెలంగాణ రాష్ట్రం లో గత నాలుగు రోజులుగా కురుస్తున్న అతి భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలకు పరిహారం ఆహార పంటలకు 25 వేల రూపాయలు వాణిజ్య పంటలకు ఎకరాకు ఏబై వేల రూపాయలు,ఇసుక మేటలు భూమి కోతకు గురియై న అదనంగా మరో ఏబై వేల రూపాయలు పరిహారం అందించాలి అందుకు అనుగుణంగా ప్రకృతి వైపరీత్యాలకు సంబంధించిన జీవో మార్పులు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్, కార్యదర్శి బొంతు రాంబాబు, రాష్ట్ర కమిటీ సభ్యులు బండి రమేష్,గొడవర్తి నాగేశ్వరరావు, ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బుగ్గ వీటి సరళ తెలంగాణ రైతు సంఘం బృందం మండలంలో ఇటీవల కురిసిన భారీ అతి భారీ వర్షాలు వరదలతో దెబ్బ తిన్న పంటలను పరిశీలించారు.

ద ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఖమ్మం పర్యటన లో ఎకరాకు 10 వేల రూపాయలు పరిహారం ప్రకటించారని గత ప్రభుత్వం ప్రకృతి వైపరీత్యాలకు సంబంధించిన 2015 జీవో సవరించి 2023 మార్చి లో అప్పటి వరకు ఉన్న మొక్కజొన్న ఎకరాకు 3300,వరి5400 మామిడి 7200 నష్ట పరిహారం 10000 రూపాయలు కు పెంచడం జరిగింది అప్పుడు ప్రతిపక్ష కాంగ్రెస్ అధ్యక్షుడు హోదాలో రేవంత్ రెడ్డి ఎకరాకు 30 వేల రూపాయలు పరిహారం అందించాలి అని డిమాండ్ చేశారు నేడు అధికారం లో ఉండి గత ప్రభుత్వం లాగా అరకొర సహాయం రైతులకు భరోసా ఇవ్వలేదని ప్రకృతి వైపరీత్యాలకు సంబంధించిన జీవో మార్పులు చేర్పులు చేసి పెరిగిన వ్యవసాయ పెట్టుబడులు పరిగణలోకి తీసుకొని పరిహారం అందించాలి అని వ్యవసాయ శాఖ దెబ్బ తిన్న పంటలను పరిశీలించి నష్టం పై సమగ్ర నివేదిక సత్వరమే పూర్తి చేయాలి అని కోరారు ఈ



కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం నేలకొండపల్లి మండల అధ్యక్షులు ఇటూరి అశోక్, కార్యదర్శి రచ్చా నరసింహ రావు,సినీయర్ నాయకులు ఏటూకూరి రామారావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కెవి రెడ్డి ,ఎడ్ల తిరుపతిరావు, నెల్లూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# హైడ్రా పేరుతో డబ్బుల వసూళ్ల కు పాల్పడితే జైలుకే...

ఖమ్మం/తల్లాడ సెప్టెంబర్ 4 (అక్షరంన్యూస్)



హైడ్రా కమిషనర్ ఏ. వి. రంగనాథ్ హైడ్రాకు ఫిర్యాదు చేస్తామంటూ బెదిరించి వసూళ్ల పాల్పడితే జైలు జీవితం తప్పదని హైడ్రా కమిషనర్ హెచ్చరించారు.గత కొద్ది రోజులు ట్రై సిటీ పరిధిలో హైడ్రా విభాగం విస్తృతం అక్రమ నిర్మాణాల తొలగింపులు చేపడుతున్న నేపథ్యంలో కొద్ది మంది సామాజిక కార్యకర్తల ముసుగులో బఫర్ జోన్, ఎఫ్.టి.ఎల్ పరిధిలో లేదా వాటి పరిసరాల్లో నిర్మాణం చేపడుతున్న బిల్డర్ల ను ఇది అక్రమ నిర్మాణమని, బఫర్ జోన్, ఎఫ్.టి.ఎల్ పరిధిలో నిర్మిస్తున్నారని హైడ్రా కు ఫిర్యాదు చేస్తామని, అలాగే అధికారులతో వున్న ఫోటోలు చూపించి హైడ్రా విభాగంలోని ఉన్నతాధికారులతో తమకు పరిచయాలు వున్నాయని, మీకు ఎలాంటి సమస్య రాకుండా చేస్తామని ఇందుకోసం కొంత డబ్బు ముట్టజెప్పాల్సిందిగా లేదంటే హైడ్రా కు ఫిర్యాదు చేస్తామని కొద్ది మంది వ్యక్తులు, సంస్థలు బిల్డర్లను బెదిరింపులు పాల్పడటంతో పాటు గత కొద్దికాలంగా బహుళ అంతస్తుల్లో, వ్యక్తిగత గృహాల్లో నివాసం వుంటున్న వారి వద్ద ఇలాంటి బెదిరింపులకు పాల్పడం జరుగుతోంది. ఎవరైనా మిమ్మల్ని ఇలాంటి బెదిరింపులకు పాల్పడుటున్న అలాగే ఇతర ప్రభుత్వ విభాగలైన రెవిన్యూ, మున్సిపల్, నీటి పారుదల విభాగాలతో పాటు హైడ్రా విభాగానికి చెందిన అధికారులు, సిబ్బంది సైతం ఎవరైనా కూడా హైడ్రా పేరుతొ బెదిరింపులకు పాల్పడుతూ డబ్బు కావాలని ఒత్తిడి చేస్తే ప్రజలు, బిల్డర్లు తక్షణమే స్థానిక పోలీస్ స్టేషన్,లో గాని ఎస్పీ, సిపికి గాని లేదా హైడ్రా కమిషనర్, ఏసిబికి కూడా ఫిర్యాదు చేయాలని.రాష్ట్రప్రభుత్వం, ముఖ్యమంత్రి మంచి ఉద్యేశాలతో ఈ హైడ్రా విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని. ఎవరైనా ఈ విభాగాన్ని నీరుగార్చే ప్రయత్నాలు గాని, తప్పు దోవ పట్టించే విధంగా యత్నించే వారిపై కూడా కఠినంగా వ్యవహరిస్తామని, ఈ విభాగంపేరుతో ఎవరైనా వ్యక్తులు స్వార్థ ప్రయోజనాల కోసం డబ్బు వసూళ్ల చర్యలకు పాల్పడితే వారిపై చట్టపరమైన తీసుకోబడుతాని హైడ్రా కమిషనర్ హెచ్చరించారు.హైడ్రా పేరుతొ డబ్బు వసూళ్ళకు పాల్పడిన వ్యక్తి అరెస్ట్.. ఈ బెదిరింపు వసూళ్లకు సంబంధించి సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ ప్రాంతానికి చెందిన డా. విప్లవ్ సామాజిక కార్యకర్త ముసుగులో స్థానిక బిల్డర్ ను డబ్బుల కోసం బెదిరింపులకు పాల్పడుతున్నట్లుగా సదరు బాధిత బిల్డర్ గత సోమవారం రోజున హైడ్రా కమిషనర్ కలుసుకొని ఫిర్యాదు చేసాడు. ఈ ఫిర్యాదును పరిశీలించిన వాస్తవాలు గ్రహించి అనంతరం హైడ్రా కమిషనర్ సూచన మేరకు ఎస్పీ సంగారెడ్డి బాధిత బిల్డర్ నుండి ఫిర్యాదు స్వీకరించారు. ఈ ఫిర్యాదుతో ఎస్పీ ఆదేశాల మేరకు స్థానిక పోలీసులు హైడ్రా పేరుతొ బెదిరింపులకు పాల్పడుతున్న డా. విప్లవ్ అనే వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేసారు. నిందితుడిని పోలీసులు ఈ రోజు ఉదయం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు.

# వైరా మండల ఆర్యవైశ్య అధ్యక్షుడుగా కిరణ్ కుమార్ ...

## 142 ఓట్లతో ఘన విజయం ..హర్షం ప్రకటించిన ఆర్యవైశ్య సంఘం నాయకులు




ఖమ్మం/వైరా సెప్టెంబర్ 4 (అక్షరంన్యూస్)
వైరా మండలఆర్యవైశ్య అధ్యక్ష ఎన్నికల్లో అధ్యక్షులుగా మిట్టపల్లి కిరణ్ కుమార్ ఘనవిజయం సాధించారు.మొత్తం 630ఓట్లకు గాను 388 ఓట్లు పోలయ్యాయి అందులో మిట్టపల్లి కిరణ్ కుమార్ కు 265 ఓట్లు మిట్టపల్లి రాఘవరావు123 ఓట్లు లభించాయి దీంతో 142 ఓట్లతో కిరణ్ కుమార్ గెలిచినట్లు ఎన్నికల అధికారులు చారు గండ్ల వెంకట లక్ష్మి నరసింహారావు వంగవీటి రాజశేఖర్ మహంకాళి వెంకట శ్రీనివాసరావు ప్రకటించి ధ్రువీకరణ పత్రం అందజేసారు. వైరా మండల ఆర్యవైశ్య అధ్యక్ష పదవికి గట్టి పోటీ ఉండటంతో పోలీస్ బందోబస్తు తో ఎన్నికల అధికారులు ఎన్నికలు నిర్వహించారు. ఓటు హక్కు ను ఆర్యవైశ్య సంఘం నాయకులు ఆర్యవైశ్య కులస్తులు మహిళ లు వినియోగించుకున్నారు. వైరా మండల ఆర్యవైశ్య సంఘం ఎన్నికలు గత 20 సంవత్సరాలుగా ఏకగ్రీవంగా జరుగుతున్నాయి దీంతో ఆర్యవైశ్యులు ఎన్నికల ద్వారానే అధ్యక్షున్ని కమిటీని ఎన్నుకోవాలని ప్రతిపాదించడంతో జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు ఎన్నికలను నిర్వహించారు. ప్రశాంతమైన వాతావరణంలో స్నేహపూర్వక పోటీకి సహకరించిన ఆర్యవైశ్య సంఘ సభ్యులు మరియు పోటీ చేసిన అభ్యర్థులు ఇద్దరికీ ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అభినందనలు తెలియజెసి అధ్యక్షునిగా ఎన్నికైన మిట్టపల్లి కిరణ్ కుమార్ ను అభినందించారు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా మిట్టపల్లి కిరణ్ కుమార్ మిట్టపల్లి రాఘవరావులు పోటీ చేశారు.గత వారం రోజులుగా ఇరువురు అభ్యర్థులు ఎన్నికల ప్రచారం చేపట్టి తమకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు ఆర్యవైశ్య అధ్యక్షునిగా మిట్టపల్లి కిరణ్ కుమార్ గెలుపు పట్లఆర్యవైశ్య ప్రముఖుల హర్ష%శీ% ప్రకటించారు. హర్షం ప్రకటించిన వారిలో ఆర్యవైశ్య సంఘం మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి వనమా విశ్వేశ్వరరావు వజినేపల్లి చక్రవర్తి డాక్టర్ పెరుమాళ్ల కృష్ణమూర్తి కొప్పురావూరి వెంకటకృష్ణ రాయల ప్రసాదరావు నూకల ప్రసాద్ రావు చేడే కృష్ణ మిట్టపల్లి జగన్నాథరావు వజినేపల్లి చక్రవర్తి నూకల వాసు పెనుగొండ ఉపేందర్ రావు కొప్పురావూరి వెంకటకృష్ణ రాయపూడి వెంకటేష్ నంబూరి రామారావు నంబూరి శ్రీనివాసరావు నూకల ప్రసాదరావు వనమా చిన్ని కొప్పురావూరి శబరి కొల్లా రాంబాబు మిట్టపల్లి వెంకటరమణ శివ నాగభూషణం మిట్టపల్లి శ్రీనివాస రావు రంగాసత్య నారాయణ రంగా రమేష్ కొమిరిశెట్టి శ్రీధర్ కాటేపల్లి రామకృష్ణ నాళ్ళ నాగేశ్వరరావు మిట్టపల్లి నాగి మిట్టపల్లి నాగేశ్వరరావు రంగా సింహాద్రి నూకల అన్నపూర్ణ రంగా వాసవి మిట్టపల్లి మంజుల వనమా మణి కుమారి నంబూరి శ్రీదేవి కొప్పురావూరి ఝాన్సీ రాయపూడి రజిని నాళ్ళ నాగమల్లేశ్వరి తదితరులు ఉన్నారు అనంతరం విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.

# 88 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎంపీ రఘురాం రెడ్డి

## పేదలకు రూ.23 లక్షల లబ్ధి ..

ఖమ్మం/తల్లాడ సెప్టెంబర్ 4 (అక్షరంన్యూస్)



ఖమ్మం: ప్రయివేటు, కార్పొరేట్ హాస్పిటళ్లలో చికిత్స పొందిన పేదలను ఆర్ధికంగా ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం బుధవారం పంపిణీ చేశారు. ఖమ్మం నియోజకవర్గానికి సంబంధించి మొత్తం 88 మందికి రూ.23లక్షల మేరకు లబ్ధి చేకూరింది. ఈ స%శీ%దర్భంగా ఎంపీ రఘురా%శీ% రెడ్డి మాట్లాడుతూ.. పేదల ఆరోగ్యానికి తమ ప్రభుత్వం భరోసాగా నిలుస్తోందని తెలిపారు. అర్హులందరికీ జాప్యం లేకుండా.. సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, కాంగ్రెస్ జిల్లా నాయకులు తుళ్లూరి బ్రహ్మయ్య, కొప్పుల చంద్రశేఖర్, మైనారిటీ నాయకులు ఇమామ్ భాయ్, తదితరులు పాల్గొన్నారు.

## వరదల కారణంగా
# భారీగా నష్టపోయిన రైతులు

**ఖమ్మం (అక్షరంన్యూస్)**



ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్, నేలకొండపల్లి మండలాల్లోని వరద ప్రాంతాల్లో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ..అతి భారీ వర్షాల కారణంగా తెలంగాణ రాష్ట్రంలో చాలా జిల్లాలు అతలాకుతలం అవుతున్నాయ న్నారు. ఉమ్మడి ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాతో పాటు మహబూబాద్, ములుగు, నలగొండ జిల్లాల్లో భారీ నష్టం జరిగిందన్నారు. వాగులు, వంకలు పొరడం వల్ల రైతులకు అధిక నష్టం వాటిల్లిందని పొంగులేటి అన్నారు. అకస్మాత్తుగా వరదలు పెరిగిపోవడంతో ఇల్లు వదిలేసి కట్టుబట్టలతో ప్రజలు రోడ్లెక్కారన్నారు. ఇన్ని సంవత్సరాల్లో ఎప్పుడూ లేని విధంగా ఇంత ఉధృతంగా వర్షం వరదలు రాలేదన్నారు.ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా, విజయవాడ వరద ఖమ్మం జిల్లా నుంచి వెళుతుందని పొంగులేటి అన్నారు. వరదంతా పంట పొలాల్లో చేరి రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందన్నారు. రైతుల బాధ, ఆవేదన వర్ణాతీతమన్నారు. ప్రత్యక్షంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల ఇళ్లకు వెళ్లి మరీ నష్టం ఎంత మేర జరిగిందో ప్రత్యక్షంగా చూసి చలించిపోయారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నష్టపోయిన రైతులకు అండగా నిలవాలని ఆ దిశగా ప్రయత్నం చేస్తోందన్నారు. ప్రతి గ్రామంలో జరిగిన నష్టాన్ని ప్రత్యక్షంగా పరిశీలిస్తున్నానన్నారు. దీనిని జాతీయ విపత్తుగా కేంద్రం స్వీకరించి నష్టాన్ని అందజేయాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణకు రూ. 5438 కోట్లు అన్ని విధాలా నష్టం జరిగినట్లు కేంద్రానికి లేఖ ద్వారా తెలియజేశారని పొంగులేటి తెలిపారు.కేంద్ర ప్రభుత్వం కూడా సహకరించి నష్టాన్ని అందజేస్తుందని కోరుతున్నామని పొంగులేటి వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన నష్టానికి ఎలా చేయాలనుకుంటుందో కేంద్ర ప్రభుత్వం తెలంగాణలో జరిగిన విపత్తు కూడా అలానే సహాయం అందించాలన్నారు. ఈ రాష్ట్రంలో నష్టం జరిగిన రైతులు, ప్రజలకి ఈ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. అత్యవసరంగా కొంత సహాయంతో పాటు జరిగిన నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వం ఆదుకుంటుందని పొంగులేటి తెలిపారు. ఈ వర్షానికి తడిసిన ధాన్యాన్ని సివిల్ సప్లై అధికారులు తీసుకొని ధాన్యానికి మద్దతు ధర ఇవ్వడం జరుగుతుందని భరోసా ఇచ్చారు. రైతులతో పాటు సామాన్య ప్రజానీకానికి ఈ ప్రభుత్వం అండగా ఉంటుందని.. అవసరమైన సహాయాన్ని అందజేస్తుందని.. కాబట్టి ప్రజలు ఎవరు ఆందోళన చెందవద్దని పొంగులేటి తెలిపారు.



## వరద ఎఫెక్ట్
# నీటమునిగిన కొత్త కార్లు

**హైదరాబాద్ (అక్షరంన్యూస్)**

ఎడతెరపి లేకుండా కురిసిన వర్షాలకు విజయవాడ(ఏపీ) అతలాకుతలమైన విషయం తెలిసిందే. బుడమేరు వాగుకు వరద నీరు పోటెత్తడంతో పట్టణంలోని పలు కాలనీలు నీట మునిగాయి.ఆహారం, నీళ్ల లేక ప్రజలు అల్లాడిపోయారు. ఇక పసిపిల్లలున్న వారి సంగతి ఆ దేవునికే తెలియాలి. ప్రస్తుతానికి అక్కడ పరిస్థితి అలానే ఉంది. వర్షం తగ్గుముఖం పట్టినప్పటికీ.. వరద ఉద్ధృతి మాత్రం అలానే ఉంది. మంగళవారం వెయ్యి క్యూసెక్కులే ఉన్న వరద ప్రవాహం బుధవారం 8 వేల క్యూసెక్కులు దాటేసింది. దాంతో, వరద నీరు మరో అడుగు పెరగవచ్చని అధికారులు భావిస్తున్నారు.నీటమునిగిన కొత్త కార్లు.. ఇదిలావుంటే బెజవాడ చుట్టూ స్టాక్ యార్డ్స్‌లో నిల్వ ఉంచిన పలు కంపెనీల కొత్త కార్లు నీట మునిగాయి. టాటా మోటార్స్‌కు చెందిన పంచ్, నెక్సాన్ కార్లు నీట మునిగిన దృశ్యాలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. టాటా స్టాక్‌యార్డులో దాదాపు 300 కొత్త కార్లు పార్కు చేసి ఉన్నట్లు సిబ్బంది తెలిపారు. నీట మునిగిన వాటిలో కస్టమర్లు సర్వీసింగ్ కోసమని ఇచ్చినవి కొన్ని ఉన్నాయని వెల్లడించారు. రూ.కోట్లల్లో నష్టం జరిగిందని షోరూమ్ సిబ్బంది పేర్కొన్నారు.ఈ ఒక్క కంపెనీ అనే కాదు.. హుందాయ్ కంపెనీల కార్ల గోదాంలు.. నిత్యావసర సరుకులు, ఎలక్ట్రానిక్ వస్తువులు నిల్వ ఉంచే ఫ్లిప్ కార్ట్ గోదాంలు వంటివి నీట మునిగాయి. దాదాపు నాలుగు రోజులు కావొస్తున్నా.. అక్కడి పరిస్థితులు మాత్రం అలానే ఉన్నాయి.

## హైడ్రా పేరు చెప్పి
# డబ్బులు అడిగితే..




**హైదరాబాద్ -(అక్షరంన్యూస్)**

హైడ్రా పేరు చెప్పి వసూళ్లు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఏసీబీ హెచ్చరించింది. ఫిర్యాదులను సాకుగా చూపి ప్రజల నుంచి డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపింది.హైడ్రా పేరు చెప్పి డబ్బులు డిమాండ్ చేస్తే ఏసీబీకి ఫిర్యాదు చేయాలని సూచించింది. డబ్బులు వసూలు చేసిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడానికి వెంటనే %ూజదీ% టోల్ ఫ్రీ నంబర్ 1064ను సంప్రదించాలని సూచించింది. ఇన్ ఫార్మర్ల పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపింది ఏసీబీ.

హైడ్రా పేరుతో మీ బిల్డింగులు కూల్చివేస్తారని.. మీ ఇల్లు, ఎఫ్ టీఎల్, బఫర్ జోన్ లో పోతందని భయపెట్టి డబ్బాలు వసూలు చేస్తే నేరుగా హైడ్రాకు ఫిర్యాదు చేయాలని తెలంగాణ పోలీసులు సూచించారు.సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ లో బండ్ల విప్లవ సిన్హా అనే వ్యక్తి హైడ్రా కమిషనర్ తనకు బాగా తెలుసని.. 20 లక్షలు ఇవ్వాలని ఓ బిల్డింగ్ కన్ స్ట్రక్షన్ కంపెనీని బెదిరించిన సంగతి తెలిసిందే..బిల్డర్ ఫిర్యాదు మేరకు బండ్ల విప్లవ సిన్హాను పోలీసులు అరెస్ట్ చేశారు.

## జవహర్ నగర్‌లో ఆక్రమణలను పరిశీలించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్



**హైదరాబాద్ (అక్షరంన్యూస్)**

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాలోని జవహర్ నగర్ లో హైడ్రా కమిషనర్ రంగనాథ్ పర్యటించారు. జవహర్ నగర్ పరిధిలోని చెరువులను పరిశీలించారు. అంబేద్కర్ నగర్లోని ఇంద్రా చెరువు, డంపింగ్ యార్డ్ సమీపంలోని నాలా కబ్జాలకు గురైనట్లు గుర్తించారు.మాజీ మేయర్ మేకల కావ్యకు చెందిన ఫామ్ హౌస్ అనుమతులు లేకుండా నిర్మించారని గుర్తించిన హైడ్రా అధికారులు అనుమతులు ఎవరు ఇచ్చారు అనే విషయంపై ఆరా తీశారు.దఫామ్ హౌస్ లకు అనుమతులు ఇవ్వడం, చెరువులను కబ్జా చేయడం వంటి అంశాలు తన దృష్టికి వచ్చాయన్నారు రంగనాథ్. అనుమతులు లేకుండా నిర్మించిన బడా బాబుల ఫామ్ హౌస్ లతో పాటు అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తామని స్పష్టం చేశారు. పేదలను మినహాయించి బడా బాబులు నిర్మించిన అక్రమ నిర్మాణాలను కూల్చి వేయడం ఖాయమన్నారు. పేదల ఇళ్ల సాకుతో అక్రమార్కులు తప్పించుకునే ప్రయత్నం చేయడం సరికాదని ..వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు రంగనాథ్.



# ప్రాజెక్టుల వద్ద ఇదీ పరిస్థితి..

**అమరావతి (అక్షరంన్యూస్)**

బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా రెండు తెలుగు రాష్ట్రాలను వరదలు ముంచెత్తాయి. దీంతో ప్రజలు తీవ్రఇబ్బందులు ఎదుర్కొన్నారు. వాగులు, వంకలు, నదులు పొంగిపొర్లి పదుల సంఖ్యలో ప్రాణాలు తీశాయి.ఇళ్లల్లోకి భారీగా వరదనీరు చేరి ఆహారం, మంచినీళ్లు లేక వరద బాధితులు ఆర్తనాదాలు చేశారు. మరోవైపు భారీ వర్షాలు, వరదలకు రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రాజెక్టులకు పెద్దఎత్తున వరదనీరు పోటెత్తింది. వర్షాలు కాస్త తగ్గుముఖం పట్టడంతో కొంత మేర నదులు శాంతించాయి. ప్రస్తుతం ప్రాజెక్టుల వద్ద తాజా పరిస్థితి ఎలా ఉందో ఇప్పుడు చూద్దాం..

ప్రకాశం బ్యారేజ్..విజయవాడ ప్రకాశం బ్యారేజ్‌కి నిన్న(మంగళవారం) ఉదయం నుంచీ క్రమంగా వరదనీటి ప్రవాహం తగ్గుతోంది. ప్రస్తుతం బ్యారేజ్‌కు 4.56లక్షల క్యూసెక్కుల ఇన్ ఫ్లో ఉంది. బ్యారేజ్ దిగువ భాగాన కృష్ణానది ముంపు గ్రామాల ప్రజలు ఇప్పుడిప్పుడే వరద ప్రభావం నుంచి బయటపడుతున్నారు. మరోపక్క గుంటూరు, బాపట్ల, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లోని పలు గ్రామాల్లో వరద ప్రభావం క్రమంగా తగ్గుతోంది. అయితే ఇటీవల ప్రకాశం బ్యారేజ్‌కు రికార్డుస్థాయిలో 11లక్షల క్యూసెక్కులకు పైగా వరదనీరు చేరిన విషయం తెలిసిందే.

తుంగభద్ర జలాశయం..కర్నూలు జిల్లా తుంగభద్ర జలాశయానికి వరదనీరు కొనసాగుతోంది. పూర్తిస్థాయి నీటి మట్టం 1,633అడుగులు కాగా.. ప్రస్తుతం 1,631.92 అడుగులకు చేరుకుంది. ఇన్ ఫ్లో 39,945 క్యూసెక్కులు కాగా.. ఔట్ ఫ్లో 15,235 క్యూసెక్కులుగా ఉంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం 105.788 టీఎంసీలు, ప్రస్తుతం నీటి నిల్వ సామర్థ్యం 101.461 టీఎంసీలుగా ఉంది.

నాగార్జున సాగర్ ప్రాజెక్టు..నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతోంది. ఉదయం 10గంటల సమయానికి ప్రాజెక్టు 10గేట్లు ఐదు అడుగుల మేర ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు ఇన్ ఫ్లో 1,88,549క్యూసెక్కులు కాగా.. ఔట్ ఫ్లో 1,16,535 క్యూసెక్కులుగా ఉంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా.. ప్రస్తుతం 586.20అడుగులకు చేరుకుంది. పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312.045 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 301.35 టీఎంసీలకు చేరుకుంది.

శ్రీశైలం జలాశయం..నంద్యాల శ్రీశైలం జలాశయానికి వరదనీటి ప్రవాహం తగ్గుముఖం పట్టింది. ఇన్ ఫ్లో 1,43,199క్యూసెక్కులు ఉండగా.. ప్రాజెక్టు గేట్లు ఎత్తి 67,897క్యూసెక్కులు దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుతం 883.50 అడుగులకు చేరింది. మరోవైపు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215.8070 టీఎంసీలు ఉండగా.. ప్రస్తుతం 208.7 టీఎంసీలకు చేరుకుంది. కుడి, ఎడమ జల విద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతోంది.

లోయర్ మానేరు..కరీంనగర్ జిల్లా లోయర్ మానేరు డ్యామ్‌కు భారీగా వరద ప్రవాహం వచ్చి చేరుతోంది. ఇవాళ(బుధవారం) మధ్యాహ్నం లోపు లోయర్ మానేరు డ్యామ్ గేట్లు ఎత్తి అధికారులు నీటిని దిగువకు విడుదల చేసే అవకాశం ఉంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 24టీఎంసీలు ఉండగా.. ప్రస్తుతం 17టీఎంసీలకు నీరు చేరింది. 35వేల క్యూసెక్కుల ఇన్ ఫ్లో వస్తుండటంతో మధ్యాహ్నానికి గేట్లు ఎత్తే అవకాశం ఉంది. దీంతో మానేరు నదీ తీర ప్రాంత ప్రజలు, రైతులను అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు.

జూరాల ప్రాజెక్టు..మహబూబ్ నగర్ జిల్లాలోని జూరాల ప్రాజెక్టు వరద తగ్గుముఖం పట్టింది. పూర్తిస్థాయి నీటిమట్టం 318.516మీటర్లు కాగా.. ప్రస్తుతం 317.810మీటర్లకు వరదనీరు చేరింది. ప్రాజెక్టు ఇన్ ఫ్లో 1,35,000 క్యూసెక్కులు ఉండగా.. పూర్తి అవుట్ ఫ్లో 94,893క్యూసెక్కులుగా ఉంది. ప్రాజెక్టు 9గేట్లు ఎత్తి స్పిల్ వే ద్వారా 61,830 క్యూసెక్కులు దిగువకు విడుదల చేస్తున్నారు. విద్యుత్ ఉత్పత్తి ద్వారా మరో 32,339 క్యూసెక్కులు వదులుతున్నారు.

భారీ వర్షాలకు తెలుగు రాష్ట్రాల ప్రాజెక్టుల వద్ద ఇదీ పరిస్థితి..

పాజెక్టు పూర్తి నీటి సామర్థ్యం 9.657టీఎంసీలు ఉండగా.. ప్రస్తుతం 8.241టీఎంసీలకు చేరుకుంది.

కోయల్ సాగర్ ప్రాజెక్టు..మహబూబ్ నగర్ జిల్లాలోని కోయిల్ సాగర్ ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతోంది. ఇన్ ఫ్లో 2,800క్యూసెక్కులుగా ఉండగా.. ప్రాజెక్టు నాలుగు గేట్లు ఎత్తి 2,800క్యూసెక్కులు దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 2.270టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 1.008టీఎంసీలుగా ఉంది.

భద్రాచలం..భద్రాద్రి కొత్తగూడెం భద్రాచలం వద్ద గోదావరి 42.40అడుగుల వద్ద కొనసాగుతోంది. ప్రస్తుతం ఇన్ ఫ్లో 9,07,569క్యూసెక్కులుగా ఉంది. అయితే గోదావరి 43 అడుగులు దాటగానే అధికారులు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేయనున్నారు.

కడెం ప్రాజెక్టు..ర్మల్ జిల్లా కడెం ప్రాజెక్టుకు 22వేల క్యూసెక్కుల వరదనీరు వచ్చి చేరుతోంది. ప్రాజెక్టు ఐదు గేట్లు ఎత్తి 31వేల క్యూసెక్కుల నీటిని అధికారులు దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 700అడుగులు కాగా.. ప్రస్తుతం నీటిమట్టం 695.475అడుగులకు చేరుకుంది.

శీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుమంచిర్యాల జిల్లా శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి వరదనీటి ప్రవాహం కొనసాగుతూనే ఉంది. ప్రాజెక్టు ఇన్ ఫ్లో 4.52లక్షల క్యూసెక్కులు ఉండగా.. 32గేట్లు ఎత్తి 4.82లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. పూర్తి సామర్థ్యం 20.175టీఎంసీలు ఉండగా.. ప్రస్తుతం 14.4043టీఎంసీలకు వరదనీరు చేరింది.

మేడిగడ్డ బ్యారేజ్..జయశంకర్ భూపాలపల్లి జిల్లా మేడిగడ్డ బ్యారేజీకి 8,85,620 క్యూసెక్కుల వరదనీరు వచ్చి చేరుతోంది.

# జూబ్లీహిల్స్ కొండరాళ్ల బ్లాస్టింగ్‌పై హైకోర్టులో విచారణ

**హైదరాబాద్ -(అక్షరంన్యూస్)**

హైదరాబాద్ సిటీలో జూబ్లీహిల్స్ కొండరాళ్ల బ్లాస్టింగ్?పై హైకోర్టులో విచారణ జరిగింది. నివాస ప్రాంతాల్లో రాత్రి పగలనకుండా బ్లాస్టింగ్స్ జరుగుతున్నాయని..చీఫ్ జస్టిస్ కు లెటర్ రాశారు హైకోర్టు జడ్జి నగేష్.లెటర్?ను పిల్?గా స్వీకరించిన హైకోర్టు బుధవారం (సెప్టెంబర్4) విచారణ చేపట్టింది. బ్లాస్టింగ్స్?తో చుట్టుపక్కల నివసిస్తు న్నవారు ఇబ్బందులకు గురవుతున్నారని జడ్జి నగేష్ లెటర్?లో పేర్కొన్నారు.జూబ్లీహిల్స్?లో కొండరాళ్ల బ్లాస్టింగ్ పై వివరణ ఇవ్వాలని జీహెచ్?ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి, భూగర్భగనులు, పర్యావరణశాఖ సెక్రటరీలకు నోటీసులు ఇచ్చింది. బ్లాస్టింగ్?పై వివరణ ఇవ్వాలని జీహెచ్?ఎంసీ అధికారులను ఆదేశించింది.



# మోటో నుంచి రెండు కొత్త ఇయర్‌బడ్స్‌.. ధర, ఫీచర్లు ఇవే..



ప్రముఖ ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల సంస్థ మోటో కొత్త ట్రూ వైర్‌లెస్ ఇయర్ బడ్స్‌ను భారత్‌లో లాంచ్ చేసింది.మోటో బడ్స్ , మోటో బడ్స్‌ం పేరిట రెండు మోడల్స్‌ను ఆవిష్కరించింది. 50%ఎదీ, 46ఎదీ% యాక్టివ్ నాయిస్ క్యాన్సిలేషన్‌కు సపోర్ట్‌తో ఆకర్షణీయమైన రంగుల్లో వీటిని తీసుకొచ్చారు. వీటి ధర, ఫీచర్లపై ఓ లుక్కేయండి.మోటో బడ్స్ ధర రూ.4,999గా కంపెనీ నిర్ణయించింది. కోరల్ పీచ్, గ్లేసియర్ బ్లూ, స్టార్‌లైట్ బ్లూ రంగుల్లో లభిస్తుంది. త్వరలో మరిన్ని రంగుల్లో అందుబాటులోకి రానుంది. ఐసీఐసీఐ బ్యాంక్ క్రెడిట్ కార్డు ద్వారా కొనుగోలు చేసే వారికి రూ.1,000 ఇన్‌స్టంట్ డిస్కౌంట్ లభిస్తుంది. ఈ ఇయర్‌బడ్స్‌లో 12.4 డ్రైవర్స్ అమర్చారు. 50%ఎదీ% వరకు యాక్టివ్ నాయిస్ క్యాన్సిలేషన్ సదుపాయం ఉంది. ఇందులో కేస్‌ను ఒకసారి ఫుల్ ఛార్జి చేస్తే 42 గంటల బ్యాటరీ లైఫ్ ఉంటుంది. కేవలం 10 నిమిషాల ఛార్జింగ్‌తో రెండు గంటలకు పైగా వాడుకోవచ్చని కంపెనీ చెబుతోందిమోటో బడ్స్‌ం ధర రూ.9,999గా కంపెనీ ప్రకటించింది. ఐసీఐసీఐ క్రెడిట్ కార్డు ద్వారా కొనుగోలు చేస్తే రూ.2వేలు ఇన్‌స్టంట్ డిస్కౌంట్ పొందొచ్చు. బీచ్ సాండ్, ఫారెస్ట్ గ్రే రంగుల్లో ఈ ఇయర్‌బడ్స్ లభించనున్నాయి. ఈ బడ్స్‌లో ట్వీటర్‌తో డ్యూయల్ డైనమిక్స్ డ్రైవర్లతో వస్తుంది. 46 వరకు యాక్టివ్ నాయిస్ క్యాన్సిలేషన్‌కు సపోర్ట్ చేస్తుంది. తల కదలికల ఆధారంగా ఆడియోను అడ్జస్ట్ చేసేందుకు సాయపడే డాల్బీ హెడ్ ట్రాకింగ్ ఫీచర్ ఇందులో ఉంది. ఇందులో కేస్‌ను ఒకసారి ఫుల్ ఛార్జి చేస్తే 38 గంటల బ్యాటరీ లైఫ్ ఉంటుంది. కేవలం 10 నిమిషాల ఛార్జింగ్‌తో మూడు గంటలు వాడుకోవచ్చని కంపెనీ చెబుతోంది. మోటో బడ్స్‌ం కేసు వైర్‌లెస్ ఛార్జింగ్‌కు కూడా సపోర్ట్ చేస్తుంది.ట్రాన్స్‌పరెన్సీ, అడాప్టివ్, నాయిస్ క్యాన్సిలేషన్ మోడ్స్ ఈ రెండింటిలో ఉన్నాయి. రెండూ ఆడియో సర్టిఫికేషన్లను కలిగిఉన్నాయి. ఎన్విరాన్‌మెంటల్ నాయిస్ క్యాన్సిలేషన్ తో కూడిన ట్రిపుల్ మైక్ సిస్టమ్‌తో వచ్చాయి. ఇయర్‌బడ్స్ యూఎస్‌బీ టైప్-సీ ఛార్జింగ్‌కు సపోర్ట్ చేస్తాయి. ఈ ఉత్పత్తులు ఫ్లిప్‌కార్ట్‌లో కొనుగోలుకు అందుబాటులో ఉన్నాయని కంపెనీ వెల్లడించింది.

# మారుతీ సుజుకీ స్విఫ్ట్ మరింత కొత్తగా..

## ధర రూ.6.50 లక్షలు



దిల్లీ: భారత్‌లో అత్యధిక ఆదరణ పొందిన హ్యాచ్‌బ్యాక్ మోడల్ కార్లలో మారుతీ సుజుకీ స్విఫ్ట్ ఒకటి. దీని 2024 అప్‌డేటెడ్ వెర్షన్ గురువారం విడుదలైంది.ఫీచర్ల విషయంలో కొన్ని మార్పులు చేశారు. డిజైన్‌ను మాత్రం పెద్దగా మార్చలేదు.స్విఫ్ట్‌లో కొత్తగా 1.2 లీటర్ 3 సిలిండర్ జెడ్ సిరీస్ పెట్రోల్ ఇంజిన్‌ను మారుతీ తీసుకొచ్చింది. 5-స్పీడ్ మాన్యువల్ లేదా 5-స్పీడ్ ఏఎంటీ గేర్‌బాక్స్‌ను ఇంజిన్‌కు అనుసంధానించింది. 80 బీహెచ్‌పీ గరిష్ఠ శక్తితో పాటు 112 ఎన్ఎం టార్క్‌ను విడుదల చేస్తుంది. లీటర్‌కు 25.72 కిలోమీటర్ల మైలేజ్ ఇస్తుందని కంపెనీ తెలిపింది.లోపలిభాగంలో ఫ్రాంక్స్, బ్రెజా, బాలెనో తరహాలో ప్రీమియం లుక్ వచ్చేలా క్యాబిన్‌ను తీర్చిదిద్దారు. యాపిల్ కార్‌ప్లే, ఆండ్రాయిడ్ ఆటో కనెక్టివిటీతో 7 అంగుళాల టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్‌ను అందిస్తోంది. టాప్ ఎండ్ మోడల్‌లో 9 అంగుళాల ఇన్ఫోటైన్‌మెంట్, 360 డిగ్రీ కెమెరా, హెడ్-అప్ డిస్‌ప్లే, వైర్‌లెస్ ఛార్జింగ్, వెనక భాగంలో ఏసీ వెంట్స్ వంటి అత్యాధునిక ఫీచర్లు ఉన్నాయి.కొత్త స్విఫ్ట్ అన్ని వేరియంట్లలో ఆరు ఎయిర్‌బ్యాగ్‌లను మారుతీ ప్రామాణికం చేసింది. ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ కంట్రోల్, హిల్ స్టార్ట్ అసిస్ట్, రివర్స్ పార్కింగ్ వంటి భద్రతా ఫీచర్లు ఉన్నాయి. ధరల శ్రేణి రూ.6.50 లక్షల నుంచి రూ.9.65 లక్షల వరకు ఉంది. మొత్తం ఐదు వేరియంట్లలో లభ్యమవుతోంది. డిజైన్ పరంగా చూస్తే బంపర్‌ను మార్చారు. కొత్త గ్రిల్‌ను అమర్చారు. ఎల్‌ఈడీ డీఆర్‌ఎల్‌తో హెడ్‌ల్యాంప్‌లను ఇచ్చారు. వెనకభాగంలోనూ స్కిడ్ ప్లేట్‌తో కూడిన కొత్త బంపర్‌ను ఇచ్చారు. సి-ఆకారపు డీఆర్‌ఎల్‌లతో ప్రత్యేకమైన లైట్లను పొందుపర్చారు.

# ఎస్‌బీఐ లాభం ?21,384 కోట్లు.. పీఎన్‌బీ లాభం మూడింతలు




ముంబయి: ప్రభుత్వరంగ బ్యాంకులైన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంక్ మెరుగైన త్రైమాసిక ఫలితాలను ప్రకటించాయి. మార్చితో ముగిసిన చివరి త్రైమాసికంలో ఎస్‌బీఐ రూ.21,384 కోట్లు ఆర్జించగా..పంజాబ్ నేషనల్ బ్యాంక్ లాభం మూడింతలు పెరిగింది.2023-24 ఆర్థిక సంవత్సరం మార్చి త్రైమాసికంలో ఎస్‌బీఐ రూ.21,384.15 కోట్ల ఏకీకృత నికర లాభాన్ని నమోదు చేసింది. గతేడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.18,093.84 కోట్లతో పోలిస్తే 18.18 శాతం వృద్ధి నమోదైంది. స్టాండలోన్ పద్ధతిలో నికర లాభం 16,694.51 కోట్ల నుంచి రూ.20,698.35 కోట్లకు పెరిగింది. పూర్తి ఆదాయం రూ.1.06 లక్షల కోట్ల నుంచి రూ.1.28 లక్షల కోట్లకు పెరిగింది. ఇక పూర్తి ఆర్థిక సంవత్సరానికి ఏకీకృత ప్రాతిపదికన నికర లాభం రూ.55,648.17 కోట్ల నుంచి రూ.67,084.67 కోట్లకు పెరిగింది. స్థూల నిరర్థక ఆస్తులు 2.78 శాతం నుంచి 2.24 శాతానికి తగ్గినట్లు బ్యాంక్ తెలిపింది.పంజాబ్ నేషనల్ బ్యాంక్ మూడింతల లాభాన్ని నమోదు చేసింది. అంతకుముందు త్రైమాసికంలో రూ.1159 కోట్ల నికర లాభాన్ని ఆర్జించగా.. తాజాగా ఆ మొత్తం 3,010 కోట్లకు పెరిగింది. బ్యాంక్ కోర్ ఆదాయం పెరగడం, బ్యాడ్ లోన్స్ తగ్గడం లాభం పెరుగుదలకు దోహదం చేసింది. సమీక్షా త్రైమాసికంలో బ్యాంక్ మొత్తం ఆదాయం సైతం రూ.27,269 కోట్ల నుంచి రూ.32,361 కోట్లకు పెరిగింది. వడ్డీ ఆదాయం రూ.23,849 కోట్ల నుంచి రూ.28,113 కోట్లకు చేరింది. స్థూల నిరర్థక ఆస్తులు 8.74 శాతం నుంచి 5.73 శాతానికి తగ్గినట్లు బ్యాంక్ తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది.

# ఏటీఎమ్ సాగుతో... ఏడాదంతా సిరులే!



కూలీలకు ఏ రోజు కూలి డబ్బులు ఆ రోజు అందుతుంటాయి. ఉద్యోగులకు నెలకోసారి జీతం వస్తుంది. కానీ, రైతులు మాత్రం ఏడాదిలో ఒకట్రెండు సార్లు పంటను అమ్ముకున్నప్పుడే డబ్బులు కళ్లజూస్తారు.అయితే కొందరు అన్నదాతలు ఎనీ టైమ్ మనీ(ఏటీఎమ్) పొందేలా కొత్త రకం వ్యవసాయానికి శ్రీకారం చుట్టి- ఏడాది పొడవునా ఆదాయం పొందుతున్నారు. మరి రైతును రాజుగా మారుస్తున్న ఆ ఏటీఎమ్ సాగు విధానం ఏంటో చూద్దామా!చాలామంది రైతులు తోటివారు ఏం పండిస్తే అదే తామూ సాగు చేయాలను కుంటారు. లేదంటే తమకి తెలిసిన పంటల్నే వేస్తుంటారు. అయితే మార్కెట్‌లో ఏ పంట డిమాండ్ ఆ పంటదే. ఒక్క పంటే వేస్తే- ఒక్కో సీజన్‌లో దానికి రేటు పడిపోవచ్చు. అదే ఎక్కువ రకాలు సాగు చేస్తే ఒకటి కాకపోయినా ఇంకో దానిలో మంచి లాభాలే వస్తాయి కదా! అందుకే పండ్ల తోటల్లోనూ, కొబ్బరి తోటల్లోనూ ఒకట్రెండు అంతర పంటలు వేయడం చూస్తుంటాం. అర ఎకరంలో పదికి మించి పంటలు పండించడం ఎక్కడైనా చూశారా? ఏటీఎమ్ పద్ధతిలో సాగు చేసే రైతన్నల పొలాలకు వెళితే ఆ పంటల వైవిధ్యం కనిపిస్తుంది.ఈ విధానంలో పూలు-పండ్ల జాతులు, తీగజాతులు, దుంప జాతులు, పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, కలప జాతుల్నీ కలిపి ఒకేసారి సాగు చేస్తుంటారు. ఎందుకంటే కొన్ని పంటలు నెలరోజుల్లోనే కాపుకొస్తే, మరికొన్ని రెండు నెలలకు, మరికొన్ని మూడు నెలలకు వస్తాయి. అలా దశలవారీగా చేతికొచ్చే పంటల్ని ఎంపిక చేసుకుని వరస క్రమంలో సాగు చేయడం ఒక పద్ధతి. వరస క్రమం లేకుండా ఖాళీ ఉన్న చోట ఏదో ఒక మొక్కని వేసి నేలని కప్పేయడం మరో విధానం. ఎలా చేసినా నీడ వల్ల తేమ ఎక్కువగా ఉంటుంది. రాలిన ఆకులు కుళ్లిపోయి భూసారాన్ని పెంచుతాయి. ఏటీఎమ్ విధానంలో సాగు చేసేవారు ముందుగా పొలం చుట్టూ ఎత్తుగా పెరిగే మొక్కజొన్న, కంది, చెరకు, జొన్న, కొర్రల వంటివి బోర్డరు పంటగా వేస్తారు. లోపల పండ్ల జాతుల్నీ లేదంటే చందనం, శ్రీగంధం, మహోగని వంటి కలప ఆధారిత మొక్కల్నీ ప్రధాన పంటగా వేస్తూ మిగతావి సాగు చేస్తారు. ఎలా చేసినా నిత్యం దిగుబడి వచ్చేలా పంటల్ని ఎంపిక చేసుకోవడం ముఖ్యం.తక్కువ నీళ్లు చాలు...బోర్డరు పంటల్ని నాటుకున్న తరవాత ఎత్తుగా పెరిగేవీ- మధ్యస్థంగా ఎదిగేవీ- వంగ, బెండ, గోరు చిక్కుడులా గుబురుగా పెరిగేవీ-సన్నగా పాకే చిక్కుడు తీగ జాతినీ- అవి పాకడానికి వీలుగా మునగ, కరివేపాకు వంటివాటినీ ఎంపిక చేసుకుంటున్నారు రైతులు. ఆ పక్కనే బంతి, చామంతి, కనకాంబరం, మల్లె... ఇలా సీజన్ల వారీగా నిత్యం కోతకొచ్చే పువ్వుల్నీ సాగు చేస్తున్నారు. వీటి మధ్యలోనే భూమిలో పండే ఉల్లి, అల్లం, పసుపు, వేరుసెనగలు కూడా సరైన ఎంపిక. మధ్య మధ్యలో పసుపు వేయడం వల్ల అందులోని యాంటీసెప్టిక్ గుణాలు ఎన్ని రకాల పంటలు వేసినా వాటి వేళ్లకు తెగుళ్లు ఆశించకుండా కాపాడతాయి. రకరకాల పంటలు ఉండటం వల్ల పరాగ సంపర్కం బాగా జరిగి దిగుబడి కూడా పెరుగుతుంది. నీళ్లు చాలా తక్కువగా ఉండే ప్రాంతాల్లోనైతే 'వానకు ముందు విత్తే'(ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్) పద్ధతిని ఎంచుకుంటారు. వేసవిలోనే బంకమట్టి, ఇతర ఎరువులు, బూడిద పూత వేసిన విత్తనాలను నాటి పైన కాయగూరలూ, ఇతర వ్యర్థాలూ, సెనగ పొట్టుతో నేలని కప్పెట్టి ఉంచుతారు. కుళ్లకుండా భూమి పొరలోనే తాజాగా ఉన్న విత్తనాలు వర్షంపడగానే మొలకెత్తుతాయి. వ్యర్థాల వల్ల ఆ భూమి తేమగా ఉంటుంది. ఈ విధానంలో నువ్వులు, ఆముదాలు, చిరుధాన్యాలు, గోరుచిక్కుడు, మొక్కజొన్న, వేరుసెనగ, గుమ్మడి, అల్లం, పసుపు వంటి వాటిని పండిస్తారు.

# కథలతో... పెద్దలకీ లాలీజో!




'అమ్మా! ఓ కథ చెప్పవూ...' అంటూ గారాలుపోయిన జ్ఞాపకాలేవో చుట్టుముడతాయేమో! పేదరాశి పెద్దమ్మ కథల్లోని నీతిసారమేదో గుర్తుకొస్తుందేమో! మాయల ఫకీరు ప్రాణరహస్యం మాటేదో మదిలో మెదులుతుందేమో!- కారణం ఏదైతేనేం 'ఆప్'లో కథలు వింటూ కునుకుతీసేవాళ్ళ సంఖ్య పెరుగుతోందిప్పుడు.సంగీతం, ధ్యానం, ప్రకృతి సవ్వడులతో నిద్ర తెప్పించే ఆప్‌లు ఇదివరకే ఉన్నాయి. వాటికి కథల్నీ జోడిస్తూ కొత్త అనుభూతుల్ని పంచేవి ఇప్పుడొస్తున్నాయి... కొత్త ఊహాలోకాల్లోకి తీసుకెళ్ళి జోకొడుతున్నాయి!రాకేశ్‌ని ఈ మధ్యే ఓ కొత్త ప్రాజెక్టుకోసం టీమ్ లీడ్‌గా ఎన్నుకున్నారు. హోదా పెరిగిందన్న ఆనందం, తానేమిటో నిరూపించుకోవాలన్న ఉత్సాహం, కొత్త సవాళ్ళ సంక్షోభం- వెరసి అతనిలో ఒత్తిడిగా మారాయి. రాత్రి పదకొండుకల్లా నిద్రకి ఉపక్రమించినా- ఆలోచనల రొదతో 12 వరకూ కునుకు పట్టేది కాదు. మధ్యలో ఏ నాలుగ్గంటలకో మెలకువ వచ్చి- ఆపై నిద్రరాక ఇబ్బందిపడేవాడు. మళ్ళీ ఎప్పటికో నిద్రపట్టి, తొమ్మిదిన్నరకి మెలకువ వచ్చి, టిఫిన్ తినడానికి టైమ్‌లేక ఆఫీసుకెళ్ళేవాడు. రోజూ ఇదే వరసగా మారి- అతనికి పేగు అల్సర్ ఏర్పడింది. డాక్టర్లు అల్సర్‌కి చికిత్స ఇస్తున్నారు కానీ- నిద్రలేమికి మందులు వద్దన్నారు. ధ్యానంలాంటివి ప్రయత్నించమన్నారు. అందుకోసం ఆన్‌లైన్‌లో వెతుకుతుండగా అతనికి 'నీంద్' ఆప్ కనిపించింది. చిన్నప్పుడు తాతయ్య చెప్పిన పరమానందయ్య శిష్యుల కథలూ, పదో తరగతిలో చదివిన 'బారిష్టర్ పార్వతీశం' నవలా భాగాలూ- వంటివాటితో నిద్రతెప్పిస్తామన్న వాళ్ళ హామీలు చూసి ఆశ్చర్యపోయాడు. డౌన్‌లోడ్ చేసుకున్నాడు. మొదటిరోజు 15 నిమిషాల 'పరమానందయ్య...' కథ పూర్తవ్వకముందే నిద్రలోకి జారుకున్నాడు. ఉదయం ఏడుకి మెలకువ వస్తే-హాయిగా ఫీలయ్యాడు. అలా మరో వారంలోనే గాఢనిద్రకి దగ్గరకాగలిగాడు.కోట్లలోనే...రాకేశ్ వాడిన 'నీంద్' ఒక్కటే కాదు... ప్రపంచవ్యాప్తంగా కథలతో నిద్రతెప్పించే ఆప్‌లు ఎన్నో పుట్టుకొస్తున్నాయిప్పుడు. వీటి మార్కెట్ విలువ ఈ ఏడాదికి సుమారు తొమ్మిదివేల కోట్ల రూపాయలు. 2031 నాటికల్లా అది సుమారు 22 వేల కోట్ల రూపాయలకి చేరొచ్చని అంచనా వేస్తున్నారు. చదువూ, కెరీర్, మానవ సంబంధాలు, జీవన శైలి, వినోద మాధ్యమాలు- కారణం ఏదైనా సరే నేటి ఆధునిక మానవుని నిద్ర తగ్గింది. కొత్తగా వీటికి కరోనా ప్రభావం కూడా తోడైంది. కొవిడ్ బాధితుల్లో 40 శాతం మందికి ఈ సమస్య ఉందని చెబుతున్నారు. 'నీంద్' ఆప్ సృష్టికర్త సురభి జైన్ కూడా వారిలో ఒకరట. కరోనా నుంచి బయటపడ్డ ఏడాదిదాకా నిద్రలేమితో బాధపడ్డ ఆమెకి 'వైసా స్లీప్' అన్న ఆప్ ఎంతో ఉపయోగపడిందట. ఈ ఆప్‌లో అమెరికాకి చెందిన మిషెల్లీ హాట్‌లింగ్ అనే 'మెడిటేషన్ ఆర్టిస్ట్' పెద్దల కోసం చెప్పే నిద్ర కథలు ఉంటాయి. ఇలాంటి ఆప్‌ని భారతీయ కథలతో ఎందుకు తీసుకురాకూడదన్న ఆలోచనతోనే సురభి నీంద్(హిందీలో నిద్ర అని అర్థం)ని రూపొందించారు. హిందీతోపాటూ తెలుగు, తమిళం, మరాఠి, ఇంగ్లిషు భాషల్లో ఉన్న ఈ నిద్ర కథల ఆప్‌కి ఇప్పుడు ఐదు లక్షలమంది చందాదారులున్నారు. ఆయా భాషల్లోని జానపద కథల్ని- స్థానిక వాయిస్ ఆర్టిస్టులతో చెప్పిస్తూ చక్కటి నాణ్యతతో నీంద్‌ని తీర్చిదిద్దుతోంది సురభి. 'అలోరా స్లీప్' అప్ కూడా ఇలాంటిదే. సుమారు 20 లక్షల డౌన్‌లోడ్‌లున్నాయి దీనికి. ఈ రెండింటికన్నా ముందే మార్కెట్‌లోకి వచ్చిన 'వైసా స్లీప్' గూగుల్ ప్లే స్టోర్‌లో 'ది బెస్ట్ ఆప్'గా గుర్తింపు పొందింది. ఇదంతా చదివి 'అసలు ఎలక్ట్రానిక్ తెరలతో నిద్ర చెడుతోందని నిపుణులు చెబుతుంటే- వీటితో నిద్రెలా పడుతుంది?' అని సందేహం రావొచ్చు. అందుకు జవాబుగా- 'నిద్రని చెడగొట్టే 'బ్లూరేస్'ని వెదజల్లని రీతిలోనే మా ఆప్‌లని రూపొందిస్తున్నాం. అందరూ చెడుచేస్తుందంటున్న సాంకేతికతని మేం మంచి కోసం వాడుతున్నాం..' అంటున్నారు వీటి సృష్టికర్తలు.ఎలా పనిచేస్తాయంటే... నిద్రలేమికి- కునుకు పట్టకపోవడం కన్నా ఆలోచనలు రొదపెట్టడమే ప్రధాన కారణం. కాబట్టి- ఈ ఆప్‌లు కథల ద్వారా మన ఆలోచనల్ని పక్కకు మళ్ళించడానికి ప్రయత్నిస్తాయి. అందుకే- క్షణక్షణం ఉత్కంఠరేపే కథలు కాకుండా ఆహ్లాదకర వర్ణనలూ, హాస్య సంభాషణలున్న ఇతివృత్తాల్ని ఈ ఆప్‌ల కోసం ఎంచుకుంటున్నారు. మంద్రంగా, నాటకీయంగా, మన పక్కన ఆత్మీయులొకరు కూర్చుని చెబుతున్నట్టే వీటిని రికార్డు చేస్తున్నారు. ముందుగా మన శరీర భాగాల్ని- ధ్యానంలోలాగా- మానసికంగా రిలాక్స్ చేయించి ఆ తర్వాత మెల్లగా కథలోకి తీసుకెళుతున్నారు. కథకుల కంఠం వినా- మన చుట్టూ అలముకునే వింత నిశ్శబ్దం(వైట్ నాయిస్), ప్రకృతి సవ్వడులు మనల్ని కొత్త లోకాల్లో విహరించేలా చేస్తాయి. అట్నుంచటు గాఢనిద్రలోకి తీసుకెళతాయి!

## ఔదార్యం చాటుకున్న అఖిల భారత యాదవ మహాసభ జిల్లా నాయకులు



**ఖమ్మం /తల్లాడ సెప్టెంబర్ 4 (అక్షరంన్యూస్):** ఖమ్మం జిల్లా యువ నాయకులు బండారి ప్రభాకర్ యాదవ్ ఆధ్వర్యంలో ఇటీవల అధిక వర్షాల కారణంగా వరదలకు గురైనటువంటి ఖమ్మం నగరంలోని 12 మరియు 13 వార్డులు నందు మరియు రాజీవ్ గృహకల్పన కాలనీ మొదలగు ప్రాంతాలలో తన స్నేహితులతో కలిసి వరద ముంపు బాధితులకు కనీసం 500 మందికి ఆహార పొట్లాలను వాటర్ బాటిల్లు ను పంపిణీ చేశారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలకు వారు ధన్యవాదాలు తెలియజేశారు.

## పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి




**జనగామ జిల్లా/ రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్ ) సెప్టెంబరు 4:** ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు హస్టల్ విద్యార్థులకు మెస్, కాస్మొటిక్ చార్జీలు పెంచాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పొదల లవకుమార్, బాలికల కన్వీనర్ దాసగాని సుమ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలలతో పాటు ఖిలాషాపూర్ కేజీబీవీ, ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలను ఎస్ఎఫ్ఐ నాయకులు బుధవారం సందర్శించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించడంపై జిల్లా అధికారులు దృ ష్టి సారించాలని, క్రీడా ప్రాంగణాలలో గడ్డి మందు పిచికారి చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకుంటే ఎంఈవో కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు వంశీతేజ, ఆర్య తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్‌ను అందించిన తల్లాడ ఎస్సై




**ఖమ్మం/ తల్లాడ సెప్టెంబర్ 4 (అక్షరంన్యూస్):** ఓ వ్యక్తి పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను పట్టుకొని ఆ బాధితుడికి తల్లాడ ఎస్సై కొండలరావు బుధవారం అందించారు. తల్లాడకు చెందిన ఫిర్యాదుదారుడు మనీ మణికంఠ కృష్ణ రియల్ మీ 20వేలు విలువ చేసే మొబైల్ ఫోను ను తల్లాడ రింగ్ సెంటర్ లో ఆగస్టు నెల 25వ తేదీన పోగొట్టుకున్నాడు. మొబైల్ మిస్సింగ్ కేసుని తల్లాడ పిఎస్ లో ఫిర్యాదు చేశాడు. వి నేపథ్యంలో తల్లాడ ఎస్సై కొండలరావు సీఈఐఆర్ ద్వారా బ్లాక్ చేయగా ఈనెల మూడో తేదీన తల్లాడ ఎస్సై ఆ మొబైల్ ని రికవరీ చేసి బాధితుడికి అందించారు. ఈ సందర్భంగా ఆ యువకులు ఎస్సై కు,
పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## జూబ్లీ క్లబ్‌ను పరిశీలించిన ఖమ్మం ఎంపీ..

**- మరమ్మతులకు పూర్తి సహకారం అందిస్తామని అభయం**



**ఖమ్మం/తల్లాడ సెప్టెంబర్ 4 ( అక్షరంన్యూస్) ఖమ్మం:** ఇటీవల మున్నేరు ఉప్పొంగి నగరంలోని జూబ్లీక్లబ్ లోకి వరద చేరి.. లోపలంతా దెబ్బతినడంతో జిల్లా ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి బుధవారం అక్కడికి వెళ్లి పరిశీలించారు. వరద ఉధృతికి ఇండోర్ షటిల్ కోర్టు పూర్తిగా ధ్వంసమైందని బాధ్యులు వివరించగా అంతా కలియ తిరిగి చూశారు. పలు సమస్యలు తెలుసుకున్నారు. ఈ స%శీ%దర్భంగా ఎంపీ రఘురా%శీ% రెడ్డి మాట్లాడుతూ.. జూబ్లీక్లబ్ మరమ్మతులకు అంచనాలు రూపొందించాలని, తాను సహకరిస్తానని తెలిపారు. విద్యుత్ సమస్య లేకుండా చూస్తామన్నారు. అనంతరం స్థానిక హెల్త్ సెంటర్ కు వెళ్లి.. వరద బాధితులకు మెరుగైన చికిత్స అందించాలని అక్కడి వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, కాంగ్రెస్ జిల్లా నాయకులు తుళ్లూరి బ్రహ్మయ్య, కొప్పుల చంద్రశేఖర్, మైనారిటీ యువజన నేత ఉత్తేజ్ నాయక్, జూబ్లీక్లబ్ బాధ్యులు యలమద్ది ప్రవీణ్, పోట్ల శ్రీకా%శీ%త్, సాధినేని వెంకటేశ్వర్లు, నాగండ్ల నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు కడియం శ్రీహరి శుభాకాంక్షలు



**జనగామ జిల్లా / రఘునాథపల్లి /( అక్షరం న్యూస్ ) సెప్టెంబర్04 :** మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సెప్టెంబర్ ఐదుని పురస్కరించుకొని నిర్వహించుకునే ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులందరికీ మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి శుభాకాంక్షలు తెలిపారు. తల్లిదండ్రులు జన్మనిస్తే.. భవిష్యత్తును ఇచ్చేది గురువేనని పేర్కొన్నారు. మనకు విద్యాబుద్ధులు నేర్పించి.. అజ్ఞానపు చీకట్లను తొలగించిన గురువులను స్మరించుకునే శుభదినం సెప్టెంబర్ 5 అన్నారు. పిల్లలను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దుతూ ఉపాధ్యాయులు గురుతర భాధ్యతను నిర్వహిస్తున్నారని ఎమ్మెల్యే కడియం శ్రీహరి కొనియాడారు. విద్య ద్వారానే మానవ వనరులు అభివృద్ధి చెందుతాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణలో విద్యారంగానికి పెద్ద పీట వేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలోని ఉపాధ్యాయులు, విద్యార్థుల సంక్షేమం, అభివృద్ధి కోసం చేపట్టిన కార్యక్రమాలు ఉత్తమ ఫలితాలను ఇస్తున్నాయని ఎమ్మెల్యే శ్రీహరి పేర్కొన్నారు

# మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున చెక్కుల పంపిణీ





**- అందజేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**ఖమ్మం/తల్లాడ సెప్టెంబర్ 4 (అక్షరంన్యూస్): కూసుమంచి :**భారీ వర్షాలతో పోటెత్తిన వరదల్లో కొట్టుకునిపోయి మృతిచెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం ప్రకటించిన ఐదు లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియాను తెలంగాణ రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి బుధవారం అందజేశారు. కూసుమంచి మండలం నాయకన్ గూడెంలో వరదల్లో మృతిచెందిన షేక్ యాకుబ్, సైదాబీ దంపతుల కుటుంబాన్ని పరామర్శించి ఐదు లక్షల రూపాయల చొప్పున ఎక్స్ గ్రేషియా చెక్కులను వారి కుమారులు ఎస్. కె. యూసుబ్, ఎస్. కె. షరీఫ్ లకు అందజేశారు. మృతుల కుటుంబం కోరిక మేరకు కూసుమంచిలో ఇంటి స్థలం కేటాయిస్తామని మంత్రి తెలిపారు. ప్రభుత్వం మృతుల కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటుందని మంత్రి తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. శ్రీజ, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, కూసుమంచి మండల తహసీల్దార్ సురేష్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కిన్నెరసాని డ్యామ్ వరద ఉధృతి పరిశీలన









జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /అక్షరం న్యూస్ /4 సెప్టెంబర్::** జిల్లాలో కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కిన్నెరసాని డ్యామ్ భారీగా వరదనీరు చేరడంతో లోతట్టు ప్రాంత ప్రజలను నిరంతరం అప్రమత్తం చేసే విధంగా పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ పలు సూచనలు చేశారు.ఇందులో భాగంగా ముందుగా రాజాపురం-యానాంబైలు గ్రామాల మధ్య నూతనంగా నిర్మితమవుతున్న బ్రిడ్జి వద్ద కిన్నెరసాని నది వరద ఉధృతిని పరిశీలించి అధికారులకు మరియు స్థానికులకు ఉండాలని తెలిపారు.అనంతరం కిన్నెరసాని డ్యామ్ వద్ద ప్రస్తుత పరిస్థితిని అక్కడ ఉన్న అధికారులను అడిగి తెలుసుకున్నారు.కిన్నెరసాని రిజర్వాయర్ గేట్లను తెరిచిన సమయంలో పర్యాటకులను ఎవ్వరినీ అనుమతించవద్దని డ్యామ్ అధికారులకు సూచించారు.భారివర్షాల కారణంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ప్రజలను అప్రమత్తం చేస్తూ ఎప్పటికప్పుడు వారికి అందుబాటులో ఉండాలని అక్కడ ఉన్న అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు,పాల్వంచ సీఐ వినయ్ కుమార్,పాల్వంచ రూరల్ ఎస్సై సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధిత జర్నలిస్టు కుటుంబాలకు చేయూత







**- నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన టీయూడబ్ల్యూజే కమిటీ**
**- నిరాశ్రయ జర్నలిస్టు కుటుంబాలకు అండగా ఉంటాం..**
**- జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ**

**ఖమ్మం /తల్లాడ సెప్టెంబర్ 4 (అక్షరంన్యూస్):** మున్నేరు వరద భీభత్సవానికి ఖమ్మం నగరంలోని పలు ప్రాంతాలు జలమయమై ప్రజలు తీవ్ర నష్టానికి గురయ్యారని, అందులో పలువురు జర్నలిస్టు కుటుంబాలు కూడా సర్వం కోల్పోయి నిరాశ్రయులయ్యారని అటువంటి జర్నలిస్టు కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవిలు కోరారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో నిరాశ్రయులైన పలువురు జర్నలిస్టు కుటుంబాలకు అండగా ఉండి ఆదుకోవాలని యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ ఆదేశానుసారం టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ మాట్లాడుతూ.. మున్నేరు ఉధృతకి నిరాశ్రయులైన జర్నలిస్టు కుటుంబాలకు అండగా ఉంటామని అధైర్యపడుద్దని అభయమిచ్చారు. గతంలో అనేక ఘటనలు జరిగినప్పుడు జర్నలిస్టుల కుటుంబాలకు తమ యూనియన్ అండగా నిలిచిందని తెలిపారు. ఆపద సమయంలో ఆదుకోవడమే టీజేఎఫ్ లక్ష్యమన్నారు.

ఈ కార్యక్రమంలో ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, జిల్లా సహాయ కార్యదర్శి షేక్ జానీ పాషా, నగర అధ్యక్షులు యలమందల జగదీష్, జిల్లా నాయకులు ఉదయ్, మందుల ఉపేందర్, నగర అధ్యక్షులు బాలబత్తుల రాఘవ, శ్రీధర్ శర్మ, తిరుపతిరావు, కొరకొప్పుల రాంబాబు, బిక్కి గోపి, ముత్యాల కోటేశ్వరరావు, ఉత్కంఠం శ్రీనివాస్, మోహన్, జీవన్ రెడ్డి, కృష్ణారావు, ఇస్సంపల్లి వెంకటేశ్వర్లు, అప్పారావు, వెంకటేశ్వర్లు, సాయి, రవీందర్, బాబు, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.



# పలుచోట్ల ఎంపీ రఘురాంరెడ్డి పర్యటన..

**ఖమ్మం/ తల్లాడ సెప్టెంబర్ 4 (అక్షరంన్యూస్) ఖమ్మం:** జిల్లా ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి బుధవారం పలుచోట్ల పర్యటించారు. రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ బాబు, ఖమ్మం రూరల్ మండలం కరుణగిరి రాజీవ్ గృహకల్ప ప్రాంతంలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం నగరంలోని 48వ డివిజన్ ఎఫ్ సీఐ గోదాం ప్రాంతంలో పర్యటించి వరద బాధితులను పరామర్శించారు. అన్ని రకాలుగా అండగా ఉంటామని అభయమిచ్చారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ జిల్లా నాయకులు తుళ్లూరి బ్రహ్మయ్య, కొప్పుల చంద్రశేఖర్, జిల్లా మైనారిటీ నాయకులు ఎండీ. ముస్తఫా, యువజన నేత ఉత్తేజ్, ఆళ్ళ సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత వక్త శిక్షణా తరగతులు

**- తెలంగాణ సమన్వయకర్త డా.బి.కృష్ణయ్య...**

**భద్రాద్రి కొత్తగూడెంజిల్లా/కొత్తగూడెం/సెప్టెంబర్ 4/అక్షరం న్యూస్ :** డిగ్రీ నుండి పీజీ వరకు చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు ఈ నెల 14, 15 తేదీల్లో ఉచిత వక్త శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు స్టెప్ ప్రిన్సిపాల్, తెలంగాణ సమన్వయకర్త డా.బి.కృష్ణయ్య ఓ ప్రకటనలో తెలిపారు. విద్యార్థినీ, విద్యార్థుల్లో ఆవరించిన ఆత్మన్యూనతా భావాన్ని పోగొట్టి, వారిలో ఆత్మ విశ్వాసాన్ని నింపి, తద్వారా వారు అనుకున్న లక్ష్యాలకు చేర్చడానికి ఈ వక్తా శిక్షణా తరగతులు ఎంతో ఉపయుక్తం కాగలవని ఆయన తెలిపారు. కాగా ఈ శిక్షణా తరగతుల్లో పాల్గొనే విద్యార్థిని,విద్యార్థులకు ఉచిత భోజనం, వసతి లతోపాటు, పార్టిసిపేషన్ సర్టిఫికెట్ అందజేయనున్నట్లు ఆయన వెల్లడించారు. తరగతులు గుంటూరు జిల్లా, తుళ్లూరు మండలం, నెక్కల్లు గ్రామంలో ఉన్న రంగారావు - సావిత్రమ్మ ధ్యాన కేంద్రంలో జరుగుతాయని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో హౌ టు ఓవర్ కమ్ స్టేజి ఫియర్, కంటెంట్ ప్రిపరేషన్, బాడీ లాంగ్వేజ్, వాయిస్ మోడ్యులేషన్, గోల్ సెట్టింగ్, ఫస్ట్ స్పీచ్ ప్రిపరేషన్, నవరసాలు, ఎథిక్స్ ఆఫ్ స్పీకర్ అనే అంశాలను "స్టెప్" (స్టూడెంట్స్ టీచర్స్ ఎడ్యుకేటర్స్ పేరెంట్స్) నిర్వాహకులు, ప్రముఖ సైకాలజిస్ట్, డాక్టర్. ప్రత్యూష సుబ్బారావు, ప్రముఖ ప్రొఫెసర్ అరవింద్ తదితరులు బోధిస్తారని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు 9963188715, 8367073223 నెంబర్లకు ఫోన్ చేసి, పేరు రిజిస్టర్ చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

## మానేరు పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- తాసిల్దార్ బి యాకన్న**



**ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 04(అక్షరం న్యూస్).** టభారీ వర్షాల వల్ల ఎగువ ప్రాంతం లో విపరీతంగా వర్షాలు కురవడంతో అధికంగా మానేరు డ్యాం లో నీరు చేరడంతో లోయర్ మానేరు డ్యాం గేట్లు ఎత్తి నీటిని కిందికి ఏ క్షణమైనా కిందికి వదిలే అవకాశం ఉన్నందున ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని స్థానిక తాసిల్దార్ బియాకరణ అన్నారు ఈ సందర్భంగా ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ మండలంలో మానేరు పరివాహక ప్రాంతమైన గుండ్లపల్లి కనగర్తి మడక పొత్కపల్లి రూప్ నారాయణపేట ఇందుర్తి గుంపుల గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గత మూడు రోజులుగా విపరీతంగా అతని నుండి భారీ వర్షాలు కురవడంతో ప్రాజెక్టులు పూర్తిగా నిండి నీటి ప్రభావం ఎక్కువ కావడంతో నీటిని కిందికి వదిలే ప్రమాదం ఉన్నందున గ్రామాలలో డప్పు దండోరా వేయించి ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని అదేవిధంగా రైతులు మానేరు వాగు ప్రాంతాలకు వెళ్లకూడదని అదేవిధంగా మేకలు గొర్ల కాపరులు కూడా జాగ్రత్తగా ఉండాలని మత్స్యకారులు చేపల వేటకు వెళ్లకూడదని అదేవిధంగా మీడియా మిత్రులు వార్త కవరేజ్ కోసం వెళ్లి జరిగే ప్రమాదాన్ని గుర్తించక ప్రమాదాల బారిన పడకూడదని ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని అదేవిధంగా గ్రామాల్లో ఉన్న ప్రజాప్రతి పంచాయతీ కార్యదర్శులు ప్రజలను ఎప్పటికప్పుడు చైతన్య పరుస్తూ ప్రమాదం జరగకుండా జాగ్రత్త తీసుకోవాలి తాసిల్దార్ బి యాకన్న తెలిపారు

## గణేష్ మండపాల ఏర్పాటుకు పర్మిషన్ తప్పనిసరి

**- డీజె లకు అనుమతి లేదు...**
**- ఎస్సై రమణారెడ్డి...**



**భద్రాద్రి కొత్తగూడెంజిల్లా/లక్ష్మి దేవిపల్లి/సెప్టెంబర్4/అక్షరం న్యూస్ :** లక్ష్మీదేవిపల్లి మండల గణేష్ మండపాల ఏర్పాటుకు నిర్వాహకులు ఆన్ లైన్ లో పర్మిషన్ తీసుకోవాలని లక్ష్మీదేవిపల్లి ఎస్ఐ రమణారెడ్డి సూచించారు. బుధవారం ఆయన లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ లో మాట్లాడుతూ గణేష్ ప్రతిమ ఎత్తు, ఏర్పాటు చేస్తున్న ప్రదేశం, నిమజ్జనం తేదీ, ప్రదేశం మొదలైన సమాచారంతో తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీస్ ప్రోటోకాల్ వెబ్సైట్ పూర్తి వివరాలను నమోదు చేసుకోని రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. అదే విధంగా విద్యుత్ శాఖ అనుమతితో మండపాల నిర్వాహకుల ఫోన్ నెంబర్లతో ఫ్లెక్సీ ఏర్పాటు, ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలన్నారు. మండపాల వద్ద డీజేలకు అనుమతి లేదన్నారు. రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలన్నారు. వినాయక చవితి సందర్భంగా గణేష్ విగ్రహాలు ఏర్పాటు చేసుకొని ఉత్సవాలు చేసుకునేందుకు ప్రభుత్వం సింగిల్ విండో విధానం అమలులోకి తెచ్చిందన్నారు. అనుమతులు పొందిన తరువాత మాత్రమే విగ్రహాలు ఏర్పాటుచేయాలని తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఇంద్రమ్మ కాలనీ వరద బాధిత కుటుంబాలకు పరామర్శ



**ఖమ్మం/వైరా సెప్టెంబర్ 4 (అక్షరంన్యూస్):** గత వారం రోజులుగా కురుస్తున్నటువంటి భారీ వర్షాల కారణంగా వైరా లోతట్టు ప్రాంతమైన 9 వార్డులో ఉన్నటువంటి ఇంద్రమ్మ కాలనీ మరియు ఇతర వరద బాధిత కుటుంబాలను గడపగడపకు వెళ్లి భారతీయ జనతా పార్టీ వైరా అసెంబ్లీ కన్వీనర్ నెల్లూరు కోటేశ్వరరావు, స్థానిక బిజెపి నాయకులు తదితరులు సందర్శించి బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా కోటేశ్వరావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వరద వచ్చినప్పుడల్లా ఈ ప్రాంతం ముంపు కి గురవుతూనే ఉన్నది . కనుక ముందు ఇలాంటి విపత్తులు వచ్చిన వారి ప్రాణాలకు రక్షణగా వారికి కరకట్ట నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రకటించిన తక్షణ వరద బాధితుల సహాయం మరియు వారికి చేరవలసిన ఆహారం త్రాగునీరు అందించి ముంపు కి. గురైనటువంటి వాళ్ల ఇళ్ళను పరిసరాలను తక్షణమే శుభ్రపరచి అంటూ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను కోరారు. వైరా తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లి నిర్వాసితుల బాధలను ఎమ్మార్వో దృష్టికి తీసుకెళ్లి తక్షణమే వారికి అందవలసిన సహాయాన్ని అందించడంలో మీ వంతు కృషి చేయాలని అందుకు మా వంతు తోడ్పాటు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువ మోర్చా అధ్యక్షులు దుద్దుకూరి కార్తీక్, బిజెపి వైరా టౌన్ జనరల్ సెక్రెటరీ మనుబోలు వెంకటకృష్ణ, చింతనిపు రామారావు, కాసుల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌ను కలిసి అదనపు కలెక్టర్ పి. శ్రీజ



**ఖమ్మం/ తల్లాడ సెప్టెంబర్ 4 (అక్షరంన్యూస్):** ఖమ్మం స్థానిక సంస్థ ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ గా పి. శ్రీజ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. తొలుత ఆమె కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కలను అందించారు.

# విశ్రాంత పోలీసు అధికారులకు ఉచిత వైద్య శిబిరం






**ఖమ్మం/ తల్లాడ సెప్టెంబర్ 4 (అక్షరంన్యూస్):** స్తంభాద్రి హాస్పిటల్ ఖమ్మంలో విశ్రాంత పోలీసు అధికారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విశ్రాంత పోలీసు అధికారులకు హృద్రోగ సంబంధిత ఉచిత వైద్య శిబిరము సంఘ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఆర్ రాధాకృష్ణమూర్తి, రుద్ర వెంకటనారాయణల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. వైద్య శిబిరం ప్రారంభోత్సవానికి వైరా మాజీ ఎమ్మెల్యే, విశ్రాంత ఎస్ ఐ ఎల్ రాములు నాయక్ విశ్రాంత ఎస్పీ టి జనార్ధన్ విశ్రాంత ఎడిషనల్ ఎస్పి ఎస్.వి ప్రతాపరెడ్డి విశ్రాంత డిఎస్పి కె నర్సయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వైద్య శిబిరంలో హృద్రోగ వైద్య నిపుణులు డాక్టర్ పేర్ల హర్ష తేజ ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి చికిత్సలు చేశారు.హాస్పిటల్ ప్రముఖ వైద్యనిపుణులు డా. గట్టినేని సురేష్ , డా. మేదరమెట్ల అనిల్ కుమార్, డా. రాఘవేంద్ర గుమ్మడి, డా. కృష్ణ సుమంత్ దోగిపర్తి పి ఆర్ ఓ ఇషాక్ పాషా, అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు కె సోమయ్య , ఆర్ఎన్ఎచ్ జయకర్ బాబు పాల్గొన్నారు.

రిటైర్డ్ పోలీసు అధికారులు సర్వీస్ లో ఉండగా చేసిన శ్రమను కొనియాడి ఇకముందు అన్ని విభాగాల నిపుణులతో ఉచిత ల్యాబ్ పరీక్షలు, కన్సల్టేషన్ మరియు మందులయుక్తంగా ఆరోగ్య శిబిరం నిర్వహించుటకు ముందుకు వచ్చిన హాస్పిటల్ వైద్య బృందానికి అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అభినందించి కృతజ్ఞతలు తెలియజేశారు.

# పండుగలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

**- సీఐ నరేష్**



**మద్నూర్ /సెప్టెంబర్ 04 (అక్షరం న్యూస్ - కామారెడ్డి ):** వినాయక చవితి, బతుకమ్మ, దసరా పండగలు వరుసగా ఉన్న నేపథ్యంలో మద్నూర్ మండల ప్రజలు ప్రశాంత వాతావరణంలో సంతోషంగా జరుపుకోవాలని పోలీస్, రెవెన్యూ శాఖల అధికారులు తెలిపారు. బుదవారం మద్నూర్ మండల కేంద్రంలో గల రైతు వేదికలో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మద్నూర్, డొంగ్లి తహసీల్దార్ లు ఏం డి ముజీబ్, రేణుకా చౌహాన్, బిచ్కుంద సీఐ నరేష్ మాట్లాడుతూ మండల ప్రజలు, యువకులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు సమిష్టిగా పండుగలు ప్రశాంతంగా నిర్వహించుకునే విధంగా దృష్టి పెట్టాలని కోరారు. ఎవరైనా ఎలాంటి అల్లర్లు, ఘర్షణలు, అశాంతి కార్యక్రమాలకు పాల్పడకుండా బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. పండుగలు భక్తి శ్రద్ధ తో నలుగురి ఆదర్శంగా ఏర్పడే విధంగా సామజిక సేవ భాగం తో కార్యక్రమాలు నిర్వహించుకోవాలని కోరారు. ముక్యంగా యువత భక్తి మార్గాన్ని అనుసరించి సంస్కృతిని కాపాడాలని కోరారు. చట్టాలను అందరు గౌరవించాలని కోరారు. ఎవరైనా చట్టాలను ఉల్లంగించిన వారి పై చట్ట బద్ధకంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గణేష్ మండపల వద్ద పోలీస్ సిబ్బంది పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మండల ప్రజలు గతం నుండి మత సమ్మైరస్యత తో కలిసి మెలిసి పండగలు జరుపుకున్నారని ఇక రాబోవు పండగలు కూడా తారతమ్యం లేకుండా సంతోషంగా జరుపుకోవాలని సమావేశానికి హాజరైన మండల ప్రతినిధులను ఉదేశించి మాట్లాడారు. శాంతి కమిటీ సమావేశం లో ఎంపీడీవో రాణి, ఎస్ఐ విజయ్ పాల్గొన్నారు .

# తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ









**- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ సంచాలకులు డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ సైన్స్ డాక్టర్ రవీందర్ నాయక్**

**ఖమ్మం/తల్లాడ సెప్టెంబర్ 4 (అక్షరంన్యూస్):** తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును రాష్ట్ర వైద్య, ఆరోగ్య సంచాలకులు (డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ సైన్స్) డాక్టర్ రవీంద్ర నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రక్త పరీక్ష గది మరియు మందుల గదిని పరిశీలించారు. అదేవిధంగా వైద్యాధికారి తో వివిధ ఆరోగ్య కార్యక్రమాల గురించి సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం తల్లాడ మండలంలో ఎన్ని డెంగ్యూ కేసులు ,క్షయ వ్యాధి కేసులు , లెప్రసి కేసులు మరియు పీహెచ్సీ నందు జరుగుతున్న ప్రసన్న గురించి రికార్డులను పరిశీలించి తగు సూచనలు చేశారు. ప్రస్తుతం వర్షాలు విస్తృతంగా పడటం వల్ల వ్యాధుల వృద్ధి చెందే అవకాశం ఉన్నది కాబట్టి ప్రతి ఒక్క ఆరోగ్య సిబ్బందిని అలర్ట్ చేసి ప్రతి గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించి వారికి వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత గురించి తెలియజేస్తూ జ్వరం కేసులు గురించి సర్వే చేయాలని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వి సుబ్బారావు, జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సీతారాం, తల్లాడ పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ ఐ రత్న మనోహర్, సూపర్వైజర్స్ భాస్కర్, పెద్ద పుల్లయ్య ,భద్రమ్మ స్టాఫ్ నర్సులు కళావతి ఎమ్మెల్యే హెచ్ పి రాజశ్రీ టీబీ సిబ్బంది సురేష్ ,సంజీవ్ ల్యాబ్ టెక్నీషియన్స్ రాజకుమార్ ,ప్రభాకర్ రెడ్డిలు పాల్గొన్నారు.



# ఆర్నకొండ అంగన్వాడీ కేంద్రంలో పోషణ్ అభియాన్



**చొప్పదండి/ కరీంనగర్,సెప్టెంబర్ 04( అక్షరం న్యూస్ ):** ఐసిడిఎస్ ప్రాజెక్ట్ గంగాధర ఆధ్వర్యంలో పోషణ మాసం లో భాగంగా ఆర్నకొండ సబ్ సెంటర్ లో గ్రామ పోషణ ఆరోగ్య దినం నిర్వహించారు ఈ ప్రోగ్రాం లో పిల్లల బరువులు ఎత్తులు తీసి ఎస్ఏఎమ్, ఎమ్ఏఎమ్, ఎస్యుడబ్ల్యూ పిల్లల ను గుర్తించి వారికీ వైద్య పరీక్షలు చేయించి తల్లులకు పోషకహారం పైన కౌన్సలింగ్ ఇచ్చినారు. ఈ కార్యక్రమం లో ఏసీడీపీవో నర్సింగరాణి ఐసిడిఎస్ సూపర్ వైజర్ రమాదేవి,అంగన్వాడీ టీచర్ లక్ష్మి,హెల్త్ సూపర్ వైజర్ శ్రీదేవి, ఏఎన్. ఎమ్ లక్ష్మి,అరుణ ఆశా కార్యకర్తలు, తల్లులు హాజరు అయ్యారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609